సాక్షి 24|7

తూర్పుగోదావరి

శనివారం 6-1-2018

హాయ్ బుజ్జీ...



కాకినాడలో శనివారం జరగనున్న తెలుగు ప్రిన్సెస్ పోటీలకు ముఖ్య అతిథిగా హాజరుకానున్న మిస్ వరల్డ్ ఆస్ట్రేలియా -2017 ఎస్మా వలోడర్ స్థానిక ప్రభుత్వ బధిరుల పాఠశాలను, బాల సదన్లను శుక్రవారం సందర్శించి చిన్నారులతో సందడి చేశారు. ఈ సందర్భంగా ఈమె మాట్లాడుతూ అందంతోపాటు సామాజిక సేవాభావం కూడా కలిగి ఉండాలన్నారు.

బాలసదన్‌లో చిన్నారిని ఎత్తుకొని ముద్దాడుతున్న సుందరి...



ప్రభుత్వ బధిర పాఠశాలలో విద్యార్థులతో ఎస్మా వలోడర్

తెలుగు తమ్ముళ్ల.. ఢీ అంటే ఢీ



-2లో..

ఇరువర్గాల తోపులాట మధ్య మాజీ ఎమ్మెల్సీ బొడ్డు భాస్కర రామారావు

తూర్పుగోదావరి | శనివారం | జనవరి | 6 | 2018 సాక్షి

రుణాలకు లేని నిధులు సాగర సంబరాలకు ఎలా వచ్చాయి?

రాష్ట్ర ప్రభుత్వ తీరుపై ఎమ్మెల్యే జగ్గిరెడ్డి ధ్వజం



ఈతకోటలో గర్భిణులకు సీమంతాలు చేస్తున్న ఎమ్మెల్యే జగ్గిరెడ్డి తదితరులు

రావులపాలెం (కొత్తపేట) : ఇళ్లకు రుణాలు ఇవ్వాలంటే లోటు బడ్జెట్, నిధుల కొరత అనే చంద్రబాబు ప్రభుత్వం బీచ్ ఫెస్టివల్ పేరుతో కోట్లాది రూపాయల ప్రజాధనాన్ని ఖర్చు చేయడం ఏమిటని ఎమ్మెల్యే చిర్ల జగ్గిరెడ్డి ప్రశ్నించారు. శుక్రవారం మండలంలోని ఈతకోట హైస్కూల్ మైదానంలో జరిగిన జన్మభూమి గ్రామసభలో జగ్గిరెడ్డి ముఖ్యఅతిథిగా హాజరై మాట్లాడుతూ నియోజకవర్గంలో ఎంతో మంది నిరుపేదలు గృహ రుణాల కోసం ఎదురుచూస్తున్నారన్నారు. కాకినాడలో బీచ్ ఫెస్టివల్‌కు ఖర్చు చేసిన దానిలో 20 శాతం కేటాయిస్తే వీరంతా సంతోషపడే వారన్నారు. ఈ సమయంలో కొందరు పింఛన్లు, రేషన్‌కార్డులు రాలేదని ఎమ్మెల్యేకు విన్నవించుకున్నారు. అనంతరం మరో ముఖ్యఅతిథిగా హాజరైన శాసనమండలి డిప్యూటీ చైర్మన్ రెడ్డి సుబ్రహ్మణ్యంతో కలసి గర్భిణులకు ఐసీడీఎస్ ఆధ్వర్యంలో సీమంతాలు చేశారు.

వైఎస్సార్ సీపీతోనే సంక్షేమ ఫలాలు



వైఎస్సార్ సీపీలో చేరిన వారికి కండువాలు కప్పి ఆహ్వానిస్తున్న పితాని బాలకృష్ణ

కాట్రేనికోన (ముమ్మిడివరం) : వైఎస్సార్ సీపీ అధికారంలోనికి వస్తే అందరికీ సంక్షేమ ఫలాలు అందుతాయని ముమ్మిడివరం నియోజకవర్గం కోఆర్డినేటర్ పితాని బాలకృష్ణ అన్నారు. పార్టీ మండల కన్వీనర్ నల్లా నరసింహమూర్తి అధ్యక్షతన శుక్రవారం జిల్లేళవారిపేటలో రచ్చబండ కార్యక్రమం నిర్వహించారు. గెద్దాడ వెంకటేశ్వరరావు ఆధ్వర్యంలో చీకురుమిల్లి శివప్రసాద్, కాట్రు నారాయణమూర్తి, గెద్దాడ తాతాజీ, జిల్లేళ చిన్న, గెద్దాడ శ్రీను, గోడి చినశ్రీను, జిల్లేళ శ్రీనుబాబు, జి.రాజేష్, కాశి లోవరాజుతో పాటు 60 మంది పితాని బాలకృష్ణ సమక్షంలో వైఎస్సార్ సీపీలో చేరారు. అనంతరం పితాని గ్రామంలో విస్తృతంగా పర్యటించి ప్రజా సమస్యలు తెలుసుకున్నారు. ఈ సందర్భంగా పలు సమస్యలను గ్రామస్తులు బాలకృష్ణ దృష్టికి తీసుకుని వచ్చారు. అనంతరం ఆయన మాట్లాడుతూ ఆచరణ సాధ్యంకాని హామీలను ఇచ్చి అధికారం చేపట్టిన చంద్రబాబుకు ప్రజలు బుద్ధి చెప్పాలన్నారు. వైఎస్సార్ సీపీ అధినేత వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి రూపొందించిన నవరత్నాలుతో ప్రజలకు ఎంతో మేలు జరుగు తుందన్నారు. కార్యక్రమంలో రాష్ట్ర బీసీ సెల్ కార్యవర్గ సభ్యుడు పాలెపు ధర్మారావు, కొప్పిశెట్టి వామనమూర్తి, కాశి హనుమంతరావు, సాపే సూర్యప్రకాష్, పిల్లి గోపి, మోకా చంద్రనాగరత్నం, నేలపాటి శ్రీరాములు, నేలపాటి సత్యనారాయణ, మట్టపర్తి వెంకటేశ్వరరావు, కాట్రు యేసురత్నం, ముంగండ వెంకటేశ్వరరావు, సతమ్మ, మల్లాడి శ్రీను, కృష్ణ కుమారి, యేసమ్మ, యేసుబాబు, నేలపాటి రాంబాబు, నీలం బాలయోగి, రామకృష్ణ తదితరులు ఉన్నారు.

సంస్థానంలో హుండీల లెక్కింపు

పిఠాపురం: పిఠాపురంలో శ్రీపాద శ్రీవల్లభ మహా సంస్థానంలో శుక్రవారం దేవాదాయ శాఖాధికారులు తహసీల్దారు బి.సుగుణ పర్యవేక్షణలో హుండీలను తెరిచి లెక్కించారు. ఆలయ ఈఓ చందక దారబాబు, టెంపుల్ ఇనస్పెక్టర్ సతీష్ ఆధ్వర్యంలో దేవాదాయ శాఖ సిబ్బంది చిత్రాడకు చెందిన భక్త సమాజం సభ్యులు హుండీలలో నగదును లెక్కించారు. రూ.11,16,739లు నగదు రాగా వీటిలో రూ. 1,78,485 విలువైన 2020 సింగపూర్, 1295 అమెరికా డాలర్లు లభించాయని ఈఓ దారబాబు తెలిపారు. ఇటీవల భక్తుల నుంచి వచ్చిన విరాళాలు కానుకలకు సంబంధించిన రూ.కోటి బ్యాంకులో జమ చేస్తున్నట్లు ఆయన తెలిపారు.

ఎవడిబ్బీ సొమ్మనుకున్నారో..?

- సంస్థానంలో హుండీల ఆదాయం గోల్‌మాల్
- పక్కదారి పట్టిన రూ.7 కోట్లు



సంస్థానానికి హుండీల ద్వారా వచ్చిన నగదు



తాళాలు గల్లంతవడంతో సంస్థానం హుండీలను మెషీన్‌తో కట్ చేస్తున్న దృశ్యం

పిఠాపురం: శ్రీ పాద శ్రీవల్లభుడి జన్మస్థానమైన ఈ నేలపై దాన, ధర్మం చేస్తే తమ జన్మ ధన్యమైనట్లుగా దత్తాత్రేయుని భక్తులు భావించి సమర్పించిన కానుకలకూ కాళ్లు రప్పించారు. ఇలా ఇచ్చిన నగదు రూ. కోటి ఉండాల్సి ఉండగా గత మూడు నెలల హుండీల ఆదాయం కేవలం రూ.11.18 లక్షలు ఉందంటే ట్రస్టు బోర్డు సభ్యులు ఏ స్థాయిలో హస్త లాఘవానికి పాల్పడ్డారో అర్థమవుతోంది. ఇందులో విదేశీ డాలర్లు భారీగా ఉండడం విశేషం. గత కొన్నేళ్లుగా సంస్థానానికి హుండీల ద్వారా కళ్లు చెదిరే ఆదాయం వచ్చినప్పటికీ ఎప్పుడు హుండీలు ఎక్కించారు...? ఎంత ఆదాయం వచ్చింది..? ఆ లెక్కలు ఏవనే ప్రశ్నలకు సమాధానం లేకపోవడంతో పలు అనుమానాలకు తావిస్తోంది. సంవత్సరానికి సుమారు రూ.45 లక్షల ఆదాయం కేవలం హుండీల ద్వారా సమకూరినట్లు ప్రస్తుతం హుండీల లెక్కింపు ఆదాయం ద్వారా స్పష్టమవుతోంది. అంటే గత పదిహేనేళ్లుగా సుమారు రూ. 6.75 కోట్ల ఆదాయం వచ్చి ఉంటుందని అధికారుల అంచనా వేస్తున్నారు. కానీ వీటికి సంబంధించిన ఏ విధమైన లెక్కలు సంస్థానంలో లేకపోవడంతో పక్కదారి పట్టిందన్న ఆరోపణలు నిజమవుతున్నాయి. భక్తుల సమక్షంలో సీసీ కెమెరాల మధ్య లెక్కించాల్సిన హుండీలను గతంలో ఆలయం మూసేసిన తరువాత హుండీలు తెరిచేవారని, ఎంత వచ్చిందనేది ఎవరికీ తెలిసేది కాదని సన్నిహితులు చెబుతున్నారు.

హుండీల తాళాలు గల్లంతు..!

సంస్థానాన్ని స్వాధీనం చేసుకున్న దేవాదాయ శాఖాధికారులు తొలిసారిగా సంస్థానంలో హుండీలను టెంపుల్ ఇన్‌స్పెక్టర్, పిఠాపురం తహసీల్దారు సుగుణ పర్యవేక్షణలో ఈఓ చందక దారబాబు ఆధ్వర్యంలో భక్తులు శుక్రవారం లెక్కించారు. అయితే హుండీలకు వేసిన తాళాలు ఎంత వెదికినా కనిపించకపోవడంతో తహసీల్దారు ఫోన్ ద్వారా ట్రస్టు సభ్యులను తాళాల విషయం అడగ్గా 'అక్కడే ఉన్నాయని, తమ వద్ద లేవని' చెప్పారు. తరువాత ఎంతగా గాలించినా దొరకకపోవడంతో గత్యంతరం లేని పరిస్థితుల్లో అధికారులు మెషీన్లతో హుండీలను కట్ చేసి తీయాల్సి వచ్చింది.

కారు కొట్టేసారంటూ ఫిర్యాదు..!

సంస్థానం ఆదాయంతో కొనుగోలు చేసినట్లు చెబుతున్న కారును ఇటీవల దేవాదాయ శాఖాధికారులు స్వాధీనం చేసుకున్నారు. ఆ కారును ఆలయ అధికారులు అధికారిక కార్యక్రమాలకు వినియోగిస్తున్నారు. అయితే తాము కొనుగోలు చేసుకున్న కారును ఎవరో కొట్టేసారని ... అది ప్రస్తుతం పాదగయ దేవస్థానంలో ఉందని కొందరు స్థానికులు పిఠాపురం పట్టణ పోలీసులకు శుక్రవారం ఫిర్యాదు చేయడం చర్చనీయాంశంగా మారింది. ఆ కారు భక్తుల కానుకల ద్వారా వచ్చిన ఆదాయంతో కొనుగోలు చేసినట్లు గుర్తించి స్వాధీనం చేసుకున్నామని ఈఓ చందక దారబాబు చెబుతుండగా ఆ కారు రిజిస్ట్రేషన్ మాత్రం సంస్థానం పేరున లేకపోవడం పలు అనుమానాలకు తావిస్తోందంటున్నారు.

ఈఓకు బెదిరింపులు

సంస్థానం ఈఓ చందక దారబాబుకు ఫోన్ బెదిరింపులు రావడంతో ఆయన పట్టణ పోలీసులకు ఫిర్యాదు చేశారు. ఈ విషయాన్ని ధ్రువీకరించిన పట్టణ ఎస్సై శోభన్ కుమార్ విచారణ జరుపుతున్నామని తెలిపారు.

అవినీతిపరులు ఎవరైనా వదిలిపెట్టేది లేదు

- పిఠాపురం ఎమ్మెల్యే ఎస్వీఎస్ఎన్ వర్మ

పిఠాపురం: పిఠాపురం శ్రీపాద శ్రీవల్లభ మహా సంస్థానంలో జరిగినట్లు చెబుతున్న అవినీతికి పాల్పడిన వారు ఎవరైనా వదిలిపెట్టేది లేదని ... అవినీతి రుజువైతే వారిపై క్రిమినల్ కేసులు పెట్టి రికవరీ పెట్టిస్తామని పిఠాపురం ఎమ్మెల్యే ఎస్వీఎస్ఎన్ వర్మ తెలిపారు.శుక్రవారం రాత్రి పిఠాపురం శ్రీపాద శ్రీవల్లభ మహా సంస్థానంలో విలేకర్ల సమావేశంలో మాట్లాడుతూ 1998 నుంచి ఇక్కడ నిర్వాహకులు కోట్లలో అవినీతికి పాల్పడుతున్నారని భక్తుల నుంచి వచ్చిన ఫిర్యాదులపై దేవాదాయ శాఖ ఉన్నతాధికారులు పలు దఫాలుగా విచారణలు జరిపి నివేదికలు ఇవ్వగా ఆరోపణలలో వాస్తవం ఉన్నట్లు తేలడంతో సంస్థానాన్ని దేవాదాయ శాఖలో విలీనం చేయడానికి ప్రభుత్వం ఆదేశించిందన్నారు. అలా స్వాధీనం చేసుకోవడం చట్ట విరుద్ధమని ట్రస్టుబోర్డు సభ్యులు రాష్ట్ర హైకోర్టును ఆశ్రయించగా దేవాదాయ శాఖ స్వాధీనం చేసుకోవడం సక్రమమేనని ట్రస్టుబోర్డు సభ్యులు వేసిన పిటీషన్‌ను కొట్టివేసిందన్నారు. సంస్థానం ఆస్తులు సుమారు రూ.150 కోట్లుంటాయని, వాటి వివరాలన్నిటినీ ఆలయంలో భక్తులకు తెలిసేవిధంగా ఏర్పాటు చేయాలని అధికారులను ఆదేశించారు. పిఠాపురంలో అవినీతిని పత్రికలే బయటపెడుతున్నాయని పత్రికలకు కృతజ్ఞతలు తెలియజేస్తున్నారు. ఈ కార్యక్రమంలో ఆలయ ఈఓ చందక దారబాబు, తహసీల్దారు బి. సుగుణ పలువురు దేశం నాయకులు పాల్గొన్నారు.

తెలుగు తమ్ముళ్ల ఢీ అంటే ఢీ

- పెద్దాడ జన్మభూమి సభలో గలాటా
- ఇరువర్గాల మధ్య తోపులాట
- పోలీసుల లాఠీచార్జి
- ఎమ్మెల్యే రామకృష్ణారెడ్డి అవినీతిపరుడు : బొడ్డు భాస్కరరామారావు ధ్వజం



ఎమ్మెల్యేను నిలదీస్తున్న బొడ్డు భాస్కరరామారావు

పెదపూడి (అనపర్తి): పెదపూడి మండలం పెద్దాడ గ్రామంలో శుక్రవారం జరిగిన జన్మభూమి గ్రామ సభలో అనపర్తి ఎమ్మెల్యే నల్లమిల్లి రామకృష్ణారెడ్డి, మాజీ ఎమ్మెల్సీ బొడ్డు భాస్కరరామారావు వర్గాల మధ్య గలాటా చోటు చేసుకుంది. స్థానిక గ్రామ పంచాయతీ కార్యాలయం వద్ద ఉన్న సామాజిక భవనంలో జన్మభూమి మా ఊరు గ్రామ సభ శుక్రవారం నిర్వహించారు. సభకు ఎమ్మెల్యే నల్లమిల్లి రామకృష్ణారెడ్డి, ఇదే గ్రామానికి చెందిన మాజీ ఎమ్మెల్సీ బొడ్డు భాస్కరరామారావు హాజరయ్యారు. సభలో భాస్కరరామారావు మాట్లాడుతూ గతంలో గ్రామంలో మన ఇంటికి మన ఎమ్మెల్యే కార్యక్రమం నిర్వహించినప్పుడు 'ఒక సామాజిక వర్గానికి చెందిన సీనియర్ నాయకుడు.. 40 ఏళ్లు వివిధ పదవులు చేపట్టి ఆ సామాజిక వర్గానికి చెందిన గ్రామాల్లో ఎలాంటి అభివృద్ధి చేయలేదంటూ' ఎందుకు విమర్శించారంటూ ఎమ్మెల్యే రామకృష్ణారెడ్డిని నిలదీశారు. అప్పటికే ఎమ్మెల్యే, మాజీ ఎమ్మెల్సీ వర్గీయులతో పాటు పోలీసు బలగాలు కూడా భారీగా మోహరించి ఉన్నాయి.

భాస్కరరామారావు లేవనెత్తిన అంశాన్ని పట్టించుకోకుండా ఎమ్మెల్యే ప్రభుత్వ పథకాలపై మాట్లాడుతుండగా స్థానికుడు లేచి భాస్కరరామారావు అడిగిన దానికి సమాధానం చెప్పాలని డిమాండ్ చేశారు. దీంతో ఎమ్మెల్యే వర్గీయులు అభివృద్ధి పనులపై మాట్లాడిన అనంతరం సమాధానం చెబుతారని చెప్పడంతో ఇరువర్గాల మధ్య ఘర్షణ వాతావరణం నెలకొని గందరగోళానికి దారి తీసింది. వెంటనే కొంతమంది బొడ్డు భాస్కరరామారావును మీ విషయం ఎమ్మెల్యేకు చెప్పండి సమాధానం చెబుతారని చెప్పారు. దీనిపై భాస్కరరామారావు మాట్లాడుతూ గతంలో ఎమ్మెల్యేలుగా పనిచేసిన అనిశెట్టి బుల్లబ్బాయిరెడ్డి, నల్లమిల్లి శేషారెడ్డి, పిల్లి అనంతలక్ష్మి, నాయకర్ మొదలగు వారు గ్రామానికి వచ్చి వారి పాలనను వారు సాగించుకున్నారన్నారు. గ్రామంలో ఒక అనామకుడ్ని వెంట వేసుకుని పాలన చేస్తున్నారని అనడంతో ఆ అనామకుడు ఎవరంటూ ఎమ్మెల్యే వర్గీయులు బొడ్డు సతీష్, సత్తిరాజు తిరిగి ప్రశ్నించడంతో తోపులాట మొదలైంది. దీంతో పోలీసులు వెంటనే లాఠీచార్జి చేశారు. ఇరువర్గాల వారిని అక్కడ నుంచి తరిమి వేశారు. ఎమ్మెల్యే టీడీపీ నేత బొడ్డు సత్తిరాజు ఇంటికి వెళ్లారు. బొడ్డు భాస్కరరామారావును పోలీసుల పర్యవేక్షణలో ఇంటికి పంపించేశారు. దీంతో ఉద్రిక్తత సద్దుమణిగింది.

అవినీతి పరుడిగా ఎమ్మెల్యే...

పార్టీలో వ్యక్తుల మధ్య గొడవలు జరిగితే వాటిని పరిష్కరించకుండా తప్పుడు కేసులు పెట్టించి నాయకులను పార్టీకి దూరం చేస్తున్న ఎమ్మెల్యే నల్లమిల్లి రామకృష్ణారెడ్డిపై అధిష్టానికి ఫిర్యాదు చేస్తానని బొడ్డు భాస్కరరామారావు విలేకర్లకు తెలిపారు. ఎమ్మెల్యే తీరును ఖండిస్తున్నామన్నారు. ఎమ్మెల్యే పెద్ద అవినీతి పరుడిగా తయారయ్యారంటూ ఆరోపించారు. ఆయన చేపట్టే ప్రతి కార్యక్రమాన్ని వ్యతిరేకిస్తామన్నారు.

కంద్రిగలో అగ్ని ప్రమాదం

రూ.ఐదు లక్షల మేర ఆస్తి నష్టం



కంద్రిగలో దగ్ధమవుతున్న తాటాకిళ్లు

కొత్తపేట: మండల పరిధిలోని కంద్రిగ గ్రామంలో శుక్రవారం తెల్లవారు జామున జరిగిన అగ్నిప్రమాదలో మూడు తాటాకిళ్లు దగ్ధమయ్యాయి. సుమారు రూ.ఐదు లక్షల ఆస్తినష్టం సంభవించింది. కంద్రిగ శివారు పులుసుగంటి వారిపేటలో సంభవించిన ఈ ప్రమాదంలో ఐదు కుటుంబాల వారు పూర్తిగా నిరాశ్రయులై కట్టుబట్టలతో మిగిలారు. బాధితులు, స్థానికులు, రెవెన్యూ సిబ్బంది కథనం ప్రకారం.. తల్లీ, కూతురు నివాసం ఉంటున్న ఓ ఇంటిలో గ్యాస్ పొయ్యి నుంచి మంటలు ఎగసిపడి ప్రమాదం సంభవించినట్టు స్థానికులు తెలిపారు. పులుసుగంటి పళ్లంశెట్టి-వెంకటేశ్వరరావు అనే తండ్రీ, కొడుకులకు చెందిన ఇంట్లో రూ.లక్ష అగ్నికి ఆహుతైంది. వెంకటేశ్వరరావు తన కుమార్తె వివాహం కోసం తెచ్చుకున్న నగదుతో పాటు రెండు కాసుల బంగారం వస్తువులు దగ్ధమయ్యాయి. పులుసుగంటి సత్తిరాజు అనే వ్యక్తి తన ఇంటి నిర్మాణం కోసం తెచ్చి పెట్టుకున్న రూ.లక్ష నగదుతో పాటు ఐదు కాసుల బంగారం వస్తువులు అగ్నికి ఆహుతయ్యాయి. పులుసుగంటి సత్యవతి, దొండపాటి దుర్గ అనే తల్లీకూతుళ్లు నివాసం ఉంటున్న ఇంట్లో సుమారు రూ.50 వేల నగదు, అరకాసు బంగారం వస్తువులు దగ్ధమయ్యాయి. పక్కపక్కనే వరుసగా ఉన్న మూడిళ్లకు మంటలు వ్యాపించడంతో పూర్తిగా దగ్ధమయ్యాయి. ప్రమాద సమాచారం అందిన వెంటనే కొత్తపేట అగ్నిమాపక సిబ్బంది హుటాహుటిన వెళ్లి మంటలను అదుపు చేశారు. రూ.ఐదు లక్షలు ఆస్తినష్టం సంభవించినట్టు వారు తెలిపారు.

ఎమ్మెల్యే జగ్గిరెడ్డి పరామర్శ, రూ.15 వేల ఆర్థిక సాయం



కంద్రిగలో అగ్ని బాధితులకు నగదు, బియ్యం పంపిణీ చేస్తున్న ఎమ్మెల్యే జగ్గిరెడ్డి

అగ్నిప్రమాద సమాచారం తెలిసిన వెంటనే ఎమ్మెల్యే చిర్ల జగ్గిరెడ్డి సంఘటన స్థలానికి చేరుకుని ప్రమాదంపై స్థానికులను ఆరా తీశారు. అగ్ని బాధితులను పరామర్శించి వారి స్థితిగతులను తెలుసుకుని సానుభూతి వ్యక్తం చేస్తూ బాధితులను ఓదార్చారు. జగ్గిరెడ్డి వ్యక్తిగతంగా ఒక్కో కుటుంబానికి రూ.మూడు వేలు చొప్పున ఐదు కుటుంబాలకు రూ.15 వేలు ఆర్థిక సాయం అందించారు. వైఎస్సార్‌సీపీ తరపున 25 కేజీల చొప్పున బియ్యం, వంట పాత్రలు, నిత్యవసర సరుకులు జగ్గిరెడ్డి అందజేశారు. బాదిత కుటుంబాలకు వెంటనే ఎన్‌ఓసీలు అందించేందుకు చర్యలు తీసుకోవాలని తహసీల్దార్ ఎన్ శ్రీధర్‌ను ఆదేశించారు. వాటి ఆదారంగా పక్కా గృహాలు మంజూరుకు కృషి చేస్తామన్నారు. కార్యక్రమంలో సర్పంచ్ సాదే సత్యవాణి,రాష్ట్ర వైఎస్సార్‌సీపీ కార్యదర్శి కర్రి నాగిరెడ్డి, రాష్ట్ర ప్రచార కార్యదర్శి ముసునూరి వెంకటేశ్వరరావు, మండల శాఖ అధ్యక్షుడు ముత్యాల వీరభద్రరావు, నియోజకవర్గ ప్రచార కార్యదర్శి కముజు సత్యనారాయణ, జిల్లా యువజన విభాగం సభ్యుడు బొక్కా లోకేష్, మాజీ సర్పంచ్ పితాని రాంబాబు, గ్రామ పార్టీ అధ్యక్షుడు బొక్కా సత్యనారాయణ తదితరులు పాల్గొన్నారు.

గుప్త నిధుల కోసం తవ్వకాలు

పోలీసుల అదుపులో 11 మంది



గోగుమిల్లిలో తవ్వకాలు జరిపిన ఖాళీ స్థలం

రంపచోడవరం: ఏజెన్సీలో గుప్త నిధుల కోసం జరిపిన తవ్వకాలు కలకలం రేపాయి. రంపచోడవరం మండలం గోగుమిల్లి రామాలయం సమీపంలో గుప్తనిధుల కోసం గురువారం రాత్రి తవ్వకాలు జరుగుపుతున్నట్టు సమాచారం అందుకున్న పోలీసులు 11 మందిని అదుపులోకి తీసుకున్నారు. ఉభయ గోదావరి జిల్లాకు చెందిన వారు ఈ సంఘటనలో పాల్గొన్నారు. రంపచోడవరం మండలం పోక్సుపేటకు చెందిన ఓ యువకుడు గుప్త నిధుల తవ్వకాల కోసం సహకరించినట్టు పోలీసులు భావిస్తున్నారు. గోగుమిల్లి గ్రామంలో కొంత మందితో పరిచయాలు ఉండడంతో తరచూ అక్కడికి వచ్చేవారు. గోగుమిల్లికి చెందిన ఓ కుటుంబం పూర్వీకులు రామాలయం సమీపంలోని ఖాళీ స్థలంలో లంకె బిందెల పాతిపెట్టారని తవ్వకాలు జరిపారు. ఖాళీ స్థలంలో పూజలు నిర్వహించి తవ్వకాలు ప్రారంభించారు. ఇళ్ల మధ్యనే ఉన్న ఖాళీ స్థలంలో తవ్వకాలు జరపడంతో స్థానికులు అక్కడ జరుగుతున్న తంతును గమనించి పోలీసులకు సమాచారం ఇచ్చారు. పోలీసులు తవ్వకాలు జరుపుతున్న ప్రాంతానికి చేరుకుని వారిని అరెస్టు చేశారు. ఏజెన్సీలో గుప్త నిధుల కోసం తవ్వకాలు జరిపిన సంఘటనలు అనేకం ఉన్నాయి. గిరిజనుల అమాయకత్వాన్ని ఆసరాగా చేసుకుని కొంత మంది మైదాన ప్రాంతానికి చెందిన వ్యక్తులు గుప్త నిధులు ఉన్నాయంటూ గిరిజనులను కేసుల్లో బలి చేస్తున్నారు. గోగుమిల్లి సంఘటనపై రంపచోడవరం ఎస్సై విజయబాబు మాట్లాడుతూ లంకె బిందెలు ఉన్నాయని తవ్వకాలు జరుపుతున్న వ్యక్తులను అదుపులోకి తీసుకుని కేసు నమోదు చేసినట్టు తెలిపారు.

రోడ్డు ప్రమాదంలో యువకుడి మృతి



రోడ్డు ప్రమాదంలో రాజా మృతదేహం (అంతర చిత్రం) రాజా(ఫైల్ ఫొటో)

పులిమేరు (పెద్దాపురం): అతివేగం ఆ యువకుడి ప్రాణాన్ని బలిగొంది. మరికాసేపట్లో గమ్యం చేరతాడనగా మృత్యువు వేగం రూపంలో కబలించింది. పెద్దాపురం ఎస్సై కృష్ణ భగవాన్ కథనం ప్రకారం.. రాజుపాలెం గ్రామానికి చెందిన వైఎస్సార్ సీపీ గ్రామ కమిటీ అధ్యక్షుడు గణేశుల రాజా(29) వ్యక్తిగత పనుల నిమిత్తం సామర్లకోట బయలుదేరాడు. పులిమేరు బంకు వద్ద ఆర్టీసీ బస్సును క్రాస్ చేసేందుకు ముందుకు వెళుతుండగా ఆర్టీసీ బస్సు ఢీ కొని ఆ యువకుడు అక్కడికక్కడే మృతి చెందాడు. ఈ మేరకు పెద్దాపురం పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

సంఘటన స్థలానికి చేరుకున్న 'ముద్రగడ'

రోడ్డు ప్రమాదంలో మృతి చెందిన యువకుడు రాజా తండ్రి దొరబాబు మాజా మంత్రి కాపు ఉద్యమనేత ముద్రగడ పద్మనాభానికి ముఖ్య అనుచరుడు కావడంతో సంఘటన స్థలానికి ముద్రగడ వెనువెంటనే వచ్చారు. ప్రమాదానికి గల కారణాన్ని అడిగి తెలుసుకున్నారు. మృతుడు తండ్రి దొరబాబుకు ధైర్యం చెప్పారు. గ్రామ కమిటీ అధ్యక్షుడు మృతి చెందడంతో వైఎస్సార్ సీపీ జగ్గంపేట నియోజకవర్గ కో ఆర్డినేటర్ ముత్యాల శ్రీనివాస్, పార్టీ కార్యకర్తలు, కాపు నాయకులు తుమ్మల రామస్వామి, గోపు నారాయణమూర్తి, రాజా అభిమానులు అక్కడికి చేరుకుని పోస్టుమార్టమ్ పూర్తయ్యేవరకు అక్కడే ఉన్నారు. మృతదేహం రాజుపాలెం తరలించారు.

ప్రజలను మభ్య పెట్టేందుకే 'జన్మభూమి'

వైఎస్సార్ సీపీ కాకినాడ పార్లమెంటరీ అధ్యక్షుడు కురసాల కన్నబాబు



గోపాలకృష్ణ చిత్రపటం వద్ద నివాళులర్పిస్తున్న కురసాల కన్నబాబు, కో ఆర్డినేటర్లు

పెద్దాపురం: ప్రజలను మభ్యపెట్టేందుకు ప్రభుత్వం జన్మభూమి – మాఊరు కార్యక్రమం చేపట్టిందని వైఎస్సార్ సీపీ కాకినాడ పార్లమెంటరీ అధ్యక్షుడు కురసాల కన్నబాబు అన్నారు. పెద్దాపురం మరిడమ్మ అమ్మ వారి కాలక్షేప మండపంలో శుక్రవారం నియోజకవర్గ కో–ఆర్డినేటర్ తోట సుబ్బారావు నాయుడు ఆధ్వర్యంలో నిర్వహించి దివంగత ఎంపీ తోట గోపాలకృష్ణ ఆరో వర్ధంతి సభకు ఆయన ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా నిర్వహించిన రక్తదాన శిబిరాన్ని ఆయన ప్రారంభించి గోపాలకృష్ణ సేవలను కొనియాడారు. ఎంపీగా, ఎమ్మెల్యేగా గోపాలకృష్ణ చేసిన సేవలు అమోఘమని, ఆయన పాటించిన సమయ పాలన ప్రతీ ఒక్కరికి ఆదర్శమన్నారు. ప్రస్తుత ప్రభుత్వంపై ప్రజలు విసుగు చెంది ఉన్నారని, జన్మభూమి పేరుతో అధికార పార్టీ నాయకులు ప్రశ్నించిన వారిపై దాడులకు పాల్పడుతున్నారన్నారు. రానున్న ఎన్నికల్లో ప్రభుత్వానికి ప్రజలు బుద్ధి చెప్పి జగన్‌మోహన్‌రెడ్డిని సీఎం చేయడం తధ్యమని కన్నబాబు అన్నారు. తొలుత గోపాలకృష్ణ చిత్రపటానికి కో ఆర్డినేటర్లు సుబ్బారావు నాయుడు, పర్వత శ్రీపూర్ణ చంద్రప్రసాద్, ముత్యాల శ్రీనివాస్‌లతో కలసి పూలమాలలు వేసి నివాళులుర్పించారు. అనంతరం రక్తదాన శిబిరంలో సుమారు 150 మంది రక్తదానం చేశారు. కార్యక్రమంలో పార్టీ రాష్ట్ర నాయకులు ఆవాల లక్ష్మీనారాయణ, జిగిని వీరభద్రరావు, కంటే వీర్రాఘవరావు, యినకొండ వీరవిష్ణు చక్రం, జిల్లా కార్యదర్శులు రమేష్‌రెడ్డి, నాగిరెడ్డి వాసు, పేర్నేడి ఈశ్వరరావు, పెదిరెడ్ల రామకృష్ణ, తూతిక నూకరాజు, పెద్దాపురం, సామర్లకోట పట్టణ అధ్యక్షులు కాపగంటి కామేశ్వరరావు, మద్దాల శ్రీను, యూత్ అధ్యక్షులు విడదాసరి రాజా, జిగిని రాజుబాబు, సేపేని సురేష్, విజయ్‌కృష్ణ, గంపా శివ, గవరసాని సూరిబాబు, జోకా సీతబాబు అధిక సంఖ్యలో పార్టీ కార్యకర్తలు, అభిమానులు పాల్గొన్నారు.

మతోన్మాదులకు చోటివ్వొద్దు

సీపీఎం రాష్ట్ర కార్యదర్శివర్గ సభ్యుడు 'దడాల'

కోటగుమ్మం(రాజమహేంద్రవరం): ఆదివాసీల్లో మతోన్మాదాన్ని పెంచేందుకు బీజేపీ, ఆర్‌ఎస్‌ఎస్ చేస్తున్న ప్రయత్నాలను ఆదివాసీలు, సీపీఎం పార్టీ శ్రేణులు తిప్పికొట్టాలని సీపీఎం రాష్ట్ర కార్యదర్శివర్గసభ్యుడు దడాల సుబ్బారావు పిలుపునిచ్చారు. రాజమహేంద్రవరంలోని రివర్ బేలో శుక్రవారం జరిగిన సీపీఎం జిల్లా మహాసభల్లో పాల్గొన్న ఆయన మాట్లాడారు. హిందూ సంస్కృతిని ఆదివాసీలపై రుద్దేందుకు బీజేపీ, ఆర్‌ఎస్‌ఎస్ కుట్ర చేస్తున్నాయని ఆరోపించారు. మన్యంలో బీజేపీని అడుగుపెట్ట నివ్వొద్దన్నారు. దేశంలో మతాల మధ్య చిచ్చు పెట్టి భాష, కుల, ప్రాంతీయ తత్వాలను రెచ్చగొట్టి దీర్ఘకాలం పాలన చేయాలని చూస్తున్న బీజేపీ రాజ్యాంగాన్ని మార్చేందుకు కుట్ర పన్నుతోందన్నారు. ఈ విషయంలో ప్రజలు, పార్టీ శ్రేణులు అప్రమత్తంగా ఉండాలన్నారు. పేదలకు భూమి పంచని సీఎం ఎవరైనా ఉన్నారంటే అది చంద్రబాబేనని దుయ్యబట్టారు.

మౌజన్ హత్య కేసును సీబీఐకి అప్పగించాలి

కాకినాడలో ముస్లింల రాస్తారోకో




కాకినాడ పెద్ద మసీదు వద్ద ఆందోళన చేస్తున్న ముస్లిం ప్రతినిధులు

కాకినాడ: రాజమహేంద్రవరంలో జరిగిన మసీదు మౌజన్ హత్యకేసు, అనంతర పరిణామాలపై సీబీఐ లేదా సిటింగ్ జడ్జితో విచారణ జరిపించాలని కోరుతూ జిల్లా కేంద్రం కాకినాడ పెద్దమసీదు వద్ద ముస్లింలు రాస్తారోకో చేశారు. శుక్రవారం నమాజ్ అనంతరం వివిధ ప్రాంతాల నుంచి తరలి వచ్చిన వివిధ మసీదుల అధ్యక్షులు, ముస్లిం పెద్దలు, యువకులు రోడ్డుపై బైఠాయించి ఆందోళన చేశారు. మౌజన్ హత్యను నీరుగార్చేందుకు పోలీసులు ప్రయత్నిస్తున్నారంటూ ఆరోపించారు. పెద్ద మసీదు అధ్యక్షుడు ఇజాజుద్దీన్ మాట్లాడుతూ జిల్లాలో మౌజన్‌హత్య ముస్లిం వర్గాలను తీవ్ర ఆందోళన కలిగిస్తుందన్నారు. పథకం ప్రకారం హత్య చేయడమే కాక ఖురాన్, ఇతర గ్రంథాలను దహనం చేసిన తీరు అనేక అనుమానాలకు తావిస్తోందన్నారు. అనంతపురంలో ఓ వ్యక్తిని అదుపులోకి తీసుకున్నా దీనిపై అనేక సందేహాలున్నాయన్నారు. నిష్పక్షపాత విచారణ జరిపి వాస్తవాలు వెలుగులోకి రావాలంటే ఈ ఘటనపై సమగ్ర విచారణ అవసరమని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. వైఎస్సార్ సీపీ జిల్లా మైనార్టీ సెల్ అధ్యక్షుడు అబ్దుల్‌బషీరుద్దీన్ మాట్లాడుతూ ముస్లింలలో ఆందోళన, అభద్రతాభావం నెలకొన్నందున దీనిపై ప్రభుత్వం తక్షణమే స్పందించాలని డిమాండ్ చేశారు. ముస్లింల రాస్తారోకోతో ఆ ప్రాంతంలో ట్రాఫిక్ స్తంభించింది. కార్యక్రమంలో వైఎస్సార్ సీపీ కాకినాడ నగర మైనార్టీసెల్ అధ్యక్షుడు అక్బర్ అజామ్, వివిధ మసీదుల అధ్యక్షులు, ముస్లిం ప్రముఖులు కుత్బుద్దీన్, ఎస్‌కేబాబుల్, ఎం.షరీఫ్, అజ్జు, షాకీర్, ఖరీముల్లా, వెల్ఫేర్ పార్టీ ఆఫ్ ఇండియా కాకినాడ నగర అధ్యక్షుడు హసన్, పెద్ద సంఖ్యలో ముస్లింలు ఆందోళనకు హాజరయ్యారు.

భవిష్యం

మేషం: ముఖ్య నిర్ణయాలలో మార్పులు వచ్చే అవకాశం ఉంది. అనుకోని ఖర్చులు. ఆకస్మిక ప్రయాణాలు. దైవ దర్శనాలు చేసుకుంటారు. వృత్తి, వ్యాపారాలు మందగిస్తాయి.

వృషభం: పనుల్లో స్వల్ప అవరోధాలు. ప్రయాణాలు చేయాల్సి వస్తుంది. ఆరోగ్య భంగం. రుణాలు చేయాల్సి వస్తుంది. వ్యాపారాలు, ఉద్యోగాలలో నిరాశ.



మిథునం: బాకీలు వసూలు అవుతాయి. ఆలయాలు సందర్శిస్తారు. పరిచయాలు పెరుగుతాయి. ఇంటాబయటా అనుకూలం. వ్యాపారవృద్ధి. ఉద్యోగులకు హోదాలు.

కర్కాటకం: కుటుంబ సమస్యలు. ఆస్తి వివాదాలు. ఆలోచనలు స్థిరంగా ఉండవు. ఆలయాలు సందర్శిస్తారు. వృత్తి, వ్యాపారాలలో ఒడిదుడుకులు.

సింహం: అప్రయత్న కార్యసిద్ధి. పోటీపరీక్షల్లో విజయం. ఆప్తుల నుంచి ఆహ్వానాలు. నూతన కార్యక్రమాలకు శ్రీకారం. వృత్తి, వ్యాపారాలలో అనుకూల పరిస్థితులు.

కన్య: కొత్త రుణాలు చేస్తారు. దూర ప్రయాణాలు చేసే అవకాశం ఉంది. ఆరోగ్య భంగం. బంధువులతో మాటపట్టింపులు. వ్యాపారాలు, ఉద్యోగాలలో ఒత్తిళ్లు.

తుల: ఉద్యోగయత్నాలు కలిసివస్తాయి. సంఘంలో గౌరవం. కుటుంబంలో శుభకార్యాలు. ఆర్థికాభివృద్ధి. వృత్తి, వ్యాపారాలు సజావుగా కొనసాగుతాయి.

వృశ్చికం: నూతన ఉద్యోగ యోగం. ముఖ్య నిర్ణయాలు. మీ ఆశయాలు నెరవేరతాయి. స్థిరాస్తి లాభం. వ్యాపారులకు ఊహించని లాభాలు. ఉద్యోగులకు ప్రమోషన్లు.

ధనుస్సు: శ్రమకు ఫలితం కనిపించదు. ఉద్యోగ యత్నాలు నిరాశ కలిగిస్తాయి. ముఖ్యమైన పనులు ముందుకు సాగవు. వ్యాపార, ఉద్యోగాలు నిరుత్సాహపరుస్తాయి.

మకరం: బంధువుల నుంచి సమస్యలు. ఆర్థిక ఇబ్బందులు. ప్రయాణాలు వాయిదా వేస్తారు. వ్యాపారాలలో గందరగోళం. ఉద్యోగులకు బాధ్యతలు పెరుగుతాయి.

కుంభం: కొత్త మిత్రులు పరిచయం అవుతారు. శుభవార్తలు అందుతాయి. వ్యవహారాలలో అనుకూలత. సంఘంలో గౌరవం పెరుగుతుంది. వ్యాపార, ఉద్యోగాలలో సమస్యలు అధిగమిస్తారు.

మీనం: విద్యార్థులు శుభవార్తలు అందుకునే అవకాశం ఉంది. వ్యవహార విజయం. ఆహ్వానాలు, గ్రీటింగ్‌లు అందుతాయి. దైవ దర్శనాలు. వ్యాపారాలు, ఉద్యోగాలలో ఉత్సాహవంతంగా ఉంటుంది.

– సింహంభట్ల సుబ్బారావు

నేడు వరదా కమలాకరరావుకు ‘మృదంగ ప్రభాచార్య’ బిరుదప్రదానం


ప్రముఖ మృదంగ విద్వాంసుడు వరదా కమలాకరరావు

రాజమహేంద్రవరం కల్చరల్: జాతీయ, అంతర్జాతీయ వేదికలపై జరిగే సంగీత కార్యక్రమాలలో మృదంగ సహకారాలను అందిస్తున్న ప్రముఖ మృదంగ విద్వాంసుడు, నగరానికి చెందిన వరదా కమలాకరరావు ఆదివారం ‘మృదంగప్రభాచార్య’ బిరుదాన్ని అందకోనున్నారు. గ్లోబల్ క్రియేటివ్ ఆర్ట్స్ అకాడమీ, యూఎస్ఏ, అసోసియేషన్ ఆఫ్ అలయెన్స్ క్లబ్స్ ఇంటర్నేషనల్–జిల్లా 106 సంయుక్త ఆధ్వర్యంలో ఆదివారం సాయంత్రం ఆరు గంటలకు ఆనం కళాకేంద్రంలో జరుగనున్న తాన్‌సేన్, త్యాగరాజ సంగీత, నృత్యోత్సవాల సందర్భంగా వరదా కమలాకరరావు ఈ బిరుదాన్ని అందుకుంటారు. ఈయన ప్రముఖ మృదంగ విద్వాంసుడు పాల్ఘాట్ టీఎస్ మణి అయ్యర్ వద్ద గురుకుల సంప్రదాయంలో 13 ఏళ్లు మృదంగం నేర్చుకున్నారు. 1999లో ప్రతిష్ఠాత్మకమైన కేంద్ర ప్రభుత్వ సంగీత నాటక అకాడమీ అవార్డు, 2010లో కంచికామకోటి పీఠ సత్కారాన్ని అందుకున్నారు. మంత్రాలయ రాఘవేంద్రస్వామి మఠానికి, జిల్లాలోని వెదురుపాకలోని శ్రీవిజయదుర్గాపీఠానికి ఆయన ఆస్థాన విద్వాంసులు.

ఇగ్నో ప్రవేశాల గడువు తేదీ పెంపు

బాలాజీచెరువు (కాకినాడసిటీ): ఇందిరాగాంధీ సార్వత్రిక విశ్వవిద్యాలయ డిగ్రీ, పీజీ, డిప్లమో, సర్టిఫికెట్ కోర్సుల ప్రవేశాలకు ఈనెల 31వ తేదీ వరకు గడువు పెంచినట్టు ఇగ్నో స్టడీసెంటర్ కో ఆర్డినేటర్ డాక్టర్ టి.సత్యనారాయణ శుక్రవారం ఒక ప్రకటనలో తెలిపారు. మేనేజ్‌మెంట్ స్పెషలైజేషన్ డిప్లమోలకు డిగ్రీ చదివిన అభ్యర్థులు ప్రవేశ పరీక్ష లేకుండా అడ్మిషన్లు పొందవచ్చని, సర్టిఫికెట్, డిప్లమో, డిగ్రీ కోర్సులలో చేరే ఎస్సీ, ఎస్టీ అభ్యర్థులు, హిజ్రాలకు ఫీజులో మినహాయింపు ఉందన్నారు. సీఏ అభ్యసిస్తున్న విద్యార్థులు డిగ్రీ, పీజీ కోర్సులు అభ్యసించవచ్చన్నారు. వివరాలకు 0884–2358515 సంప్రదించవచ్చన్నారు.

రేపు ఎస్టీయూ జిల్లా కౌన్సిల్ సమావేశం

అనపర్తి: ఎస్టీయూ జిల్లా 71వ కౌన్సిల్ సమావేశం రాజానగరంలోని రాజా కాంద్రేగుల జోగి జగన్నాథం బహదూర్ కల్యాణ మండపంలో ఆదివారం ఉదయం తొమ్మిది గంటల నుంచి నిర్వహిస్తున్నట్టు మండల ఎస్టీయూ అధ్యక్షుడు కొవ్వూరి పోలిరామారెడ్డి తెలిపారు. సమావేశానికి ఉపాధ్యాయ ఎమ్మెల్సీ కత్తి నరసింహారెడ్డి ముఖ్య అతిథిగా హాజరవుతారని చెప్పారు.

5కే రన్‌లో స్వల్ప మార్పులు

సాక్షి, రాజమహేంద్రవరం: జన్మభూమి–మా ఊరు కార్యక్రమంపై అవగాహన కల్పించేందుకు ఈ నెల ఏడో తేదీన రాజమహేంద్రవరంలో ఏర్పాటు చేసిన ఐదు కిలోమీటర్ల (5కే) రన్ వేదికలో స్వల్ప మార్పులు చేశారు. ఆదివారం ఉదయం ఆరు గంటలకు ఆర్ట్స్ కాలేజీ నుంచి పుష్కర ఘాట్ వరకు పరుగు నిర్వహించనున్నట్టు రాజమహేంద్రవరం సబ్‌కలెక్టర్ సాయికాంత్‌వర్మ తెలిపారు. శుక్రవారం ఆయన విలేకర్లతో మాట్లాడుతూ హ్యాపీ సండే కార్యక్రమం ఉన్నందున 5కే రన్ తర్వాత ప్రజలు అక్కడ పాల్గొనేలా మార్పులు చేశామన్నారు. ఆర్ట్స్ కాలేజీ నుంచి పుష్కరఘాట్ మధ్యలో నాలుగు చోట్ల మంచినీటి సదుపాయం, అక్కడే ప్రథమచికిత్స కిట్లు ఏర్పాటు చేశామని చెప్పారు. మొదటి మూడు స్థానాల్లో నిలిచిన వారికి బహుమతులు, పాల్గొన్న వారికి సర్టిఫికెట్లు ఇస్తామని తెలిపారు. విద్యార్థులు, యువత అధిక సంఖ్యలో పాల్గొనాలని కోరారు.

లొల్లలో రేపు జిల్లా స్థాయి ప్రతిభా పోటీలు


రాయవరం (మండపేట): జాతీయ యువజన దినోత్సవాన్ని పురస్కరించుకుని రాయవరం మండలం లొల్ల గ్రామంలో ఈ నెల 12వ తేదీ ఆదివారం జిల్లా స్థాయి ప్రతిభా పోటీలు నిర్వహించనున్నట్టు విశ్వమానవతా సంస్థ వ్యవస్థాపక అధ్యక్షుడు అల్లూరి శ్రీనివాస్ శుక్రవారం తెలిపారు. లొల్లలోని మానవతా ఆశ్రమంలో స్వామి వివేకానంద 155వ జయంతి ఉత్సవాల్లో భాగంగా ఉదయం 10.30 గంటల నుంచి 12.30గంటల వరకు వ్యాసరచన, మధ్యాహ్నం రెండు గంటల నుంచి సాయంత్రం ఐదు గంటల వరకు వక్తృత్వ పోటీలు నిర్వహించనున్నామన్నారు. ప్రభుత్వ, ప్రైవేటు పాఠశాలలకు చెందిన ఆరో తరగతి నుంచి 10వ తరగతి వరకు విద్యార్థులు ఉత్సాహంగా పాల్గొనాలని ఆయన పిలుపునిచ్చారు. ‘వివేకానందస్వామి’పై వ్యాసరచన, ‘మీకు నచ్చిన పుస్తకం’పై వక్తృత్వ పోటీలు నిర్వహిస్తామన్నారు. అన్ని విభాగాల్లో విజేతలకు నగదు బహుమతులు అందజేయనున్నట్టు ఆయన తెలిపారు. మరిన్ని వివరాలకు సెల్:99666 73283, 99666 73111 నంబరుకు సంప్రదించాలని ఆయన సూచించారు.

అంబాజీపేట కొబ్బరి మార్కెట్



కొబ్బరి రకం	ధర (రూ.లలో)
కొత్త కొబ్బరి (క్వింటాల్)	13,500 – 14,000
కొత్త కొబ్బరి (రెండో రకం)	10,000
కురిడీ కొబ్బరి (పాతవి)	
గండేరా (వెయ్యి)	13,000
గటగట (వెయ్యి)	9,000
కురిడీ కొబ్బరి (కొత్తవి)	
గండేరా (వెయ్యి)	12,000
గటగట (వెయ్యి)	8,000
నీటికాయ	
పాత (ముక్కుడు) కాయ (వెయ్యి)	12,500–13,200
కొత్త (పచ్చి) కాయ (వెయ్యి)	12,500–13,200
కొబ్బరి నూనె (15 కిలోలు)	3,100
ఒక కిలో	250

తిరుమల సమాచారం



తిరుమలలో శుక్రవారం భక్తుల రద్దీ మోస్తరుగా ఉంది. దర్శనం కోసం భక్తులు వేచి ఉండే వైకుంఠం క్యూ కాంప్లెక్స్‌లో 15 కంపార్ట్‌మెంట్లు నిండాయి.

సాయంత్రం 6 గంటలకు అందిన సమాచారం :

గదుల వివరాలు:
ఉచిత గదులు, రూ.50 గదులు, రూ.100 గదులు, రూ.500 గదులు – ఖాళీ లేవు

సేవలు
సహస్ర దీపాలంకరణ, వసంతోత్సవం,
ఆర్జిత బ్రహ్మోత్సవం – ఖాళీ లేవు

ఓం నమో వేంకటేశాయ

ఆక్వా మార్కెట్
వెనామీ ప్రాన్ (కిలో ఒక్కింటికి రూ.ల్లో)

20	కౌంట్	660	48–50	"	370
22	"	600-580	52	"	350
25	"	520	53–60	"	330
26–30	"	440	62	"	320
32–35	"	420	63–70	"	300
36–40	"	415	72	"	290
42–45	"	390	73–80	"	280
46–47	"	380	93–100	"	240

రావులపాలెం అరటి మార్కెట్

రకం (గెల రూ.ల్లో)	కనిష్ట	గరిష్ట
కర్పూర	150	400
చక్కెరకేళీ (తెలుపు)	150	400
బుషావళి	80	300
బొంత (కూర అరటి)	200	300
అమృతపాణి	200	400
చక్కెరకేళీ (ఎరుపు)	200	500

అన్నవరం సమాచారం



అన్నవరం: సత్యదేవుని ఆలయానికి శనివారం విచ్చేసే భక్తులకు స్వామివారి ఉచిత దర్శనానికి గంట, ప్రత్యేక దర్శనానికి అరగంట సమయం పడుతుంది. ప్రకాష్‌సదన్ సత్రంలో 30 ఇతర సత్రాల్లో 60 గదులు ఖాళీ ఉన్నాయి. స్వామిని శుక్రవారం నాలుగు వేల మంది భక్తులు దర్శించుకున్నారు. స్వామివారి వ్రతాలు 268 జరిగాయి. ముగ్గురు భక్తులు సత్యదేవుని నిత్యకల్యాణంలో పాల్గొన్నారు. శ్రీసత్యదేవుని నిత్యాన్నదానపథకానికి రూ 30,000 విరాళాలు వచ్చాయి. అన్ని విభాగాల ద్వారా దేవస్థానానికి రూ.నాలుగు లక్షల ఆదాయం సమకూరింది.

మే ఐ హెల్ప్‌యూ ఫోన్ నంబర్: 08868–239999
రిసప్షన్ ఫోన్ నంబర్: 08868–238163

బుల్లితెర


W

SAKSHI TV


ఉ. 07.00 గంటల నుండి ప్రతి గంటకు సాక్షి న్యూస్ బులెటిన్

ఉ.06.30 గుడ్ మార్నింగ్
ఉ.07.30 కేఎస్ఆర్ లైవ్ షో
ఉ.08.00 న్యూస్ ఫీచర్
ఉ.08.30 రీజనల్ న్యూస్
ఉ.09.30 మ్యాగజీన్ స్టోరీ
ఉ.10.30 న్యూస్ ఫీచర్
ఉ.11.30 పొలిటికల్ కారిడార్
మ.12.00 మూవీ మ్యాటర్స్
సా.04.30 మార్గం
సా.05.00 స్పీడ్ న్యూస్
సా.05.30 ఉర్దూ న్యూస్
సా.06.00 రీజనల్ న్యూస్
రా.08.00 సాక్షి న్యూస్
రా.08.30 బతుకు చిత్రం
రా.09.00 న్యూస్ 360
రా.09.30 జ్యూక్ బాక్స్
రా.10.30 మూవీ మ్యాటర్స్

టీవీలో ఈరోజు సినిమాలు




జెమిని మూవీస్
ఉ.07.00 సిరి సిరి మువ్వ
ఉ.09.30 సీతాకోకచిలుక
మ.12.00 రణధీర
సా.06.00 పెళ్లాంతో పనేంటి
రా.09.00 అదృష్టం




మూవీస్ నౌ
ఉ.10.20 శాన్ ఆండ్రియాస్
మ.12.35 క్యాసినో రాయల్
మ.03.30 ద యాక్సిడెంటల్ స్పై
సా.05.15 ఎపిక్ మూవీ
రా.09.00 జర్నీ 2



హెచ్‌బీవో
ఉ.07.28 ఆల్మోస్ట్ హీరోస్
ఉ.10.41 కొల్లాటరల్ బ్యూటీ
మ.12.27 ద డార్క్ నైట్ రైజెస్
సా.05.16 పుస్ ఇన్ బూట్స్
రా.09.00 ద కంజ్యూరింగ్



స్టార్ మూవీస్
ఉ.06.08 హోటల్ ట్రాన్సిల్వేనియా
ఉ.07.55 బేబీస్ డే ఔట్
మ.01.52 డాక్టర్ స్ట్రేంజ్
సా.04.11 చైనీస్ జోడియాక్
రా.09.00 థోర్ 2: ద డార్క్ వరల్డ్



మా మూవీస్
ఉ.09.30 దడ
మ.12.00 సాహసం
మ.03.00 రక్షణ
సా.06.00 మన్మథుడు
రా.09.00 ఊకొడతారా ఉలిక్కిపడతారా



జీ సినిమా
ఉ.04.45 బాంబే టు బ్యాంకాక్
ఉ.08.14 శివలింగ
ఉ.11.08 తారే జమీన్ పర్
మ.02.28 బాఘీ
రా.11.44 ఖేల్ పవర్ కా

తూర్పుగోదావరి వాతావరణం

గరిష్టం : 29.6° / కనిష్టం : 19.0°

నేడు : చిరుగాలులు వీస్తాయి. ఆకాశం మేఘావృతం కావచ్చు. రాత్రి ఆకాశం నిర్మలంగా ఉంటుంది.
గరిష్టం : 29 డి. కనిష్టం : 18 డి.

రేపు : చల్లని గాలులు వీస్తాయి. ఆకాశం పాక్షికంగా మేఘావృతం కావచ్చు. రాత్రి నిర్మలంగా ఉంటుంది.
గరిష్టం : 30 డి. కనిష్టం :18 డి.

సోమవారం : చిరుగాలులు వీస్తాయి. ఆకాశం మేఘావృతం కావచ్చు. పగలు పొడిగా ఉంటుంది. రాత్రి నిర్మలంగా ఉంటుంది.
గరిష్టం : 30 డి. కనిష్టం : 19 డి.

మధురపూడి విమానాశ్రయ సమాచారం



జెట్ ఎయిర్‌వేస్ మొదటి సర్వీసు : హైదరాబాద్ నుంచి ఉదయం 9–20 గంటలకు బయలుదేరి, 10–55కు మధురపూడి వస్తుంది. తిరిగి 11–20 గంటలకు హైదరాబాద్‌కు బయలుదేరుతుంది.

2వ సర్వీసు : హైదరాబాద్ నుంచి మధ్యాహ్నం 1–10 గంటలకు బయలు దేరి, 2–20 గంటలకు మధురపూడి చేరుతుంది. తిరిగి హైదరాబాద్‌కు 2–40గంటలకు బయలుదేరుతుంది.


విచారణ కౌంటర్ 0883, 2487009

స్పైస్ జెట్ : మొదటిసర్వీసు హైదరాబాద్ నుంచి 10–10 గంటలకు బయలుదేరి, 11–05 గంటలకు మధురపూడి వస్తుంది. తిరిగి హైదరాబాద్‌కు 11–35 గంటలకు పయనమవుతోంది.

2వ సర్వీసు : చెన్నై నుంచి మధ్యాహ్నం 1–10 గంటలకు బయలుదేరి, 2–30 గంటలకు మధురపూడి చేరుతుంది. ఇక్కడి నుంచి 3 గంటలకు బయలుదేరి, 4–15 గంటలకు చెన్నై చేరుతుంది.

విచారణ కౌంటర్ : 0883–2004002

రిపోర్టర్ల ఫోన్ నెంబర్లు : సాక్షి రాజమహేంద్రవరం - కోటి రెడ్డి : 9010840011, రాజమహేంద్రవరం సిటీ - శేఖర్ రెడ్డి : 94915 17813, దేవీచౌక్/కల్చరల్ - సుబ్రహ్మణ్యం : 95055 04768, తాడితోట/క్రైం - సోమరాజు : 92908 70253, ఆల్కాట్‌తోట - విశ్వనాథం : 90107 46673, కోటగుమ్మం - వెంకటరావు : 99890 32426, దానవాయిపేట - దానవాయిబాబు : 93912 05745



ఆదేశాలకు పాతర

- కాలగర్భంలో కోర్టు తీర్పు
- రోడ్డున పడిన బడుగుజీవులు
- ఇందిరా సత్యనగర్ వాసుల పరిస్థితి

సాక్షి, రాజమహేంద్రవరం:

రాష్ట్ర ఉన్నత న్యాయస్థానం, లోకాయుక్త ఆదేశాలను రాజమహేంద్రవరం నగరపాలక యంత్రాంగం పట్టించుకోవడం లేదు. కోర్టు ఆదేశాలు అమలు చేయాలంటూ 20 రోజులుగా బాధితులు రిలే నిరాహార దీక్షలు చేస్తున్నా అటు వైపు కన్నెత్తి చూడడం లేదు. నగరంలోని 44, 47 డివి జన్ల పరిధిలోని రెవెన్యూ సర్వే నంబర్ 89లో ఉన్న ఇందిరా సత్యనగర్ పుంత (పీ అండ్‌టీ కాలనీ)లో రోడ్డు వేసే ముందు అక్కడ ఎన్నో ఏళ్లుగా నివాసాలు ఏర్పాటు చేసుకుని ఉంటున్న ఆక్రమణ దారులకు వాంబే ఇళ్లు కట్టించి ఇవ్వాలని 2007లో ఆంధ్రప్రదేశ్ లోకాయుక్త, ఉపలోకాయుక్త ఆదేశాలు జారీ చేశాయి. కానీ ఇప్పటివరకూ అమలు కాలేదు.



ఇందిరా సత్యనగర్ పుంతవాసుల దీక్షకు మద్దతు తెలుపుతున్న వైఎస్సార్ సీపీ సిటీ కోఆర్డినేటర్ రౌతు సూర్యప్రకాశరావు (ఫైల్)

వివరాల్లోకి వెళితే..

1989లో రాజమండ్రి పురపాలక సంఘం చైర్మన్‌గా ఏసీవై రెడ్డి ఉన్న సమయంలో ఇందిరా సత్యనగర్ పుంత రోడ్డు 80 అడుగులు నుంచి తగ్గించాలని, అక్కడే ఆక్రమణదారులకు ఇళ్ల స్థలాలు ఇచ్చే విధంగా గ్రామీణ, పట్టణ ప్రణాళిక విభాగంను కోరుతూ 1989 డిసెంబర్ 11వ తేదీన తీర్మానం నంబర్ 666 చేశారు. అయితే ఈ తీర్మానాన్ని అప్పటి రాష్ట్ర ప్రభుత్వం ఆమోదించలేదు. ఆ తర్వాత 1998 జనవరి 1వ తేదీన ఆ రోడ్డును 80 అడుగుల నుంచి 40 అడుగులకు కుదిస్తూ రాష్ట్ర ప్రభుత్వం జీవో ఎంఎస్ నంబర్ 19 ఎంఏ జారీ చేసింది. అనంతరం పుంతలో నివాసాలు ఏర్పాటు చేసుకున్న పేదలు 1989లో అప్పటి పురపాలక సంఘం చేసిన తీర్మానాన్ని అమలు చేసే విధంగా ఆదేశాలు జారీ చేయాలని కోరుతూ హైకోర్టును (డబ్ల్యూపీ నం.22093/2005) ఆశ్రయించారు. అప్పుడు నగరపాలక సంస్థ అఫిడవిట్ దాఖలు చేసింది. అందులో పుంతలో రోడ్డు వేసేందుకు గాను అక్కడ ఉన్న ఆక్రమణదారులకు రాష్ట్ర ప్రభుత్వం మరోచోట పునరావాసం కల్పించేందుకు చర్యలు తీసుకుంటున్నట్లు పేర్కొంది.

లోకాయుక్తను ఆశ్రయించగా..

అదే సమయంలో పుంత వాసులు సంక్షేమ సంఘం ఏర్పాటు చేసుకుని ఆంధ్రప్రదేశ్ లోకాయుక్తను ఆశ్రయించారు. రాజమండ్రి పురపాలక సంఘం పుంతలోనే ఆక్రమణదారులకు ఇళ్ల పట్టాలు ఇవ్వడంలో ఎలాంటి అభ్యంతరం తెలుపకుండా చేసిన 666 తీర్మానాన్ని అమలు చేసే విధంగా ఆదేశాలు జారీ చేయాలని కోరుతూ 1248/2005 ఫిర్యాదు చేశారు. విచారించిన లోకాయుక్త అప్పటి రాజమండ్రి రెవెన్యూ డివిజనల్ అధికారి ఎం.జితేంద్ర, నగరపాలక సంస్థ కమిషనర్ సి.నాగరాజారావు, సిటీ ప్లానర్ ఆర్‌జే విద్యుల్లత, ఫిర్యాదు దారులను విచారించింది. వారు దాఖలు చేసిన అఫిడవిట్ల ఆధారంగా 2007 అక్టోబర్ 1వ తేదీన తీర్పు వెలువరించింది. తీర్పు ప్రకారం రెవెన్యూ సర్వే నంబర్ 89లోని పోరంబోకు పుంతలో చిరకాలంగా కాపురం ఉంటున్న ఇందిరా సత్యనగర్ వాసులకు రాజమండ్రి నగరపాలక సంస్థ దాఖలు చేసిన ప్లాను ప్రకారం జీ ప్లస్ 1 గ్రూపు ఇళ్లు (6+6) తొమ్మిది బ్లాకులలో 108 మందికి కట్టించి ఇవ్వాలని తీర్పు వెలువరించింది. దీనికి నగరపాలక సంస్థ అంగీకారం తెలిపింది. పుర్వాపరాలు విచారించిన హైకోర్టు ఈ విషయంపై ఆక్రమణదారులు నగరపాలక సంస్థను సంప్రదించాలని తీర్పు వెలువరించింది.



మమ్మల్ని రోడ్డున పడేయకండి

ఎన్నో ఏళ్ల నుంచి ఇక్కడే ఉంటున్నాం. ఇది పోరంబోకు పుంత అయినా బాగు చేసుకుని నివాసం ఏర్పాటు చేసుకున్నాం. ఈ మధ్య కాలంలో జరిగిన పుంత ఆక్రమణలపై విచారణ చేయాలి. కోర్టు, లోకాయుక్త తీర్పులను అమలు చేయాలి. ఆ తర్వాతే రోడ్డు వేయాలి.

– దాసరి జోసఫ్ రాజు, బాధితుడు

ఇళ్లు కట్ట కుండా నే రోడ్డు నిర్మాణా నికి యత్నం

లోకాయుక్త 2007లో ఇళ్లు కట్టించి ఇవ్వాలని తీర్పు ఇచ్చింది. అయితే ఇప్పటికి దాదాపు 10 ఏళ్లు కావస్తున్నా ఇళ్ల నిర్మాణానికి సంబంధించి ఎలాంటి చర్యలు నగరపాలక సంస్థ చేపట్టలేదు. లోకాయుక్త, హైకోర్టు తీర్పులు అమలు చేయకుండానే తాజాగా నగరపాలక సంస్థ యంత్రాంగం అక్కడ 80 అడుగుల రోడ్డు వేసేందుకు పూనుకుంది. దీనిపై పుంత వాసులు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. రాజ్యాంగ సంస్థలైన హైకోర్టు, లోకాయుక్త తీర్పులు అమలు చేయకుండా తమ ఇళ్లను తొలగించే ప్రయత్నం మానుకోవాలని డిమాండ్ చేస్తున్నారు. హైకోర్టు, లోకాయుక్త తీర్పు ప్రకారం తమకు 108 ఇళ్లు కట్టించి ఇచ్చిన తర్వాత 40 అడుగుల మేర రోడ్డు వేయాలని కోరుతున్నారు.

యోగాలో భరత్‌చంద్రకు ద్వితీయస్థానం

రాజమహేంద్రవరం కల్చరల్: మలేషియాలో డిసెంబర్ 23న జరిగిన అంతర్జాతీయ యోగా పోటీల్లో ద్వితీయస్థానం సాధించిన బాలవిజ్ఞాన మందిర్ ఇంగ్లిషు మీడియం పాఠశాల 9వ తరగతి విద్యార్థి నందిపల్లి భరత్ చంద్రను శుక్రవారం పాఠశాల యాజమాన్యం సత్కరించింది. ఈ సందర్భంగా హెచ్‌ఎం డాక్టర్ కాల్నాధభట్ల సత్యనారాయణమూర్తి మాట్లాడుతూ పాఠశాలలో ఉచితంగా యోగాశిక్షణను ఇస్తున్నామన్నారు. గతేడాది జరిగిన జిల్లాస్థాయి యోగా పోటీల్లో భరత్‌చంద్ర ప్రథమస్థానం, జాతీయస్థాయిలో తృతీయస్థానం సాధించాడన్నారు. శిక్షణను ఇస్తున్న యోగా గురువు దేవరపల్లి వీరరాఘవులను అభినందించారు. పాఠశాల అధ్యక్షుడు మార్నేని రామమూర్తి, కార్యదర్శి చింతల ఉదయశంకర్ పాల్గొన్నారు.



భరత్‌చంద్రను అభినందిస్తున్న బాలవిజ్ఞాన మందిర్ యాజమాన్యం

రేపు వైశ్యాహాస్టల్ ఆధ్వర్యంలో స్టార్ నైట్



స్టార్‌నైట్ ఆహ్వానపత్రాలను ఆవిష్కరిస్తున్న వైశ్యాహాస్టల్ నిర్మాణకమిటీ ప్రముఖులు

రాజమహేంద్రవరం కల్చరల్: లాలాచెరువు రోడ్డులోని 1600 గజాల స్థలంలో నూతన వైశ్యా హాస్టల్ నిర్మాణం కోసం ఆదివారం సాయంత్రం 6 గంటలకు ప్రభుత్వ అటానమస్ కళాశాల వెనుక ఉన్న ఆవరణలో స్టార్ నైట్ నిర్వహిస్తున్నామని వైశ్యా హాస్టల్ నిర్మాణ కమిటీ అధ్యక్షుడు కోట్ల కనకేశ్వరరావు తెలిపారు. శుక్రవారం వైఎంవీఏ హాలులో జరిగిన విలేకరుల సమావేశంలో ఆయన, ఇతర వైశ్యప్రముఖులు ఇందుకు సంబంధించిన ఆహ్వానపత్రాలను విడుదల చేశారు. ప్రస్తుతం ఉన్న వైశ్యహాస్టల్ పెరుగుతున్న విద్యార్థులకు సరిపోవడం లేదన్నారు. స్టార్ నైట్‌లో హాస్యనటుడు బ్రహ్మానందం, సునీత హేమచంద్ర, సాయిశిల్ప, కార్తిక్, ధనంజయ తదతరులు ఆటపాటలతో అలరిస్తారని తెలిపారు. సిద్ధా రాఘవరావు, ఏపీఐఐసీ మాజీ చైర్మన్ శిఖాకోళ్లపు శివరామ సుబ్రహ్మణ్యం, ఇతర ప్రముఖులు ముఖ్యఅతిథులుగా పాల్గొంటారన్నారు.

శస్త్ర చికిత్సకు రూ.పదివేలు ఆర్థికసాయం

కోటగుమ్మం: అనారోగ్యంతో బాధపడుతున్న అన్నపూర్ణమ్మపేటకు చెందిన జి.అశ్విన్ ఏసుకుమార్ అనే బాలుడికి శస్త్రచికిత్స నిమిత్తం ఆర్యాపురం కో ఆపరేటివ్ అర్బన్ బ్యాంకు చైర్మన్ చల్లా శంకరరావు రూ.10వేలు ఆర్థికసాయం అందజేశారు. బ్యాంకు చైర్మన్‌గా ఆయనకు లభించే గౌరవ వేతనాన్ని ఆయన ఇలా వెచ్చిస్తున్నారు. బ్యాంకు డైరెక్టర్లు సూరంపూడి శ్రీహరి, పోలాకి పరమేష్, యెనుమల రంగబాబు, బ్యాంకు కార్యదర్శి సుధాకరరావు పాల్గొన్నారు.

పేదలకు పింఛన్ల పంపిణీ

దేవీచౌక్: వాకర్స్ యోగా, లాఫింగ్ క్లబ్ ఆధ్వర్యంలో ఎస్‌కేవీటీ కళాశాల ఆవరణలోని ఆనందాగార్డెన్స్‌లో శుక్రవారం పేదలకు పింఛన్లు పంపిణీ చేశారు. 120మంది పేదలకు ఒకొక్కరికి రూ.350 చొప్పున పంపిణీ చేశారు. ఎమ్మెల్సీ ఆదిరెడ్డి అప్పారావు, క్లబ్ అధ్యక్షుడు సూరపురెడ్డి తాతారావు, కార్యదర్శి దుబ్బిరెడ్డి చినవెంకట్రావు, ఆదిరెడ్డి వాసు, క్లబ్ వ్యవస్థాపకుడు పామర్తి గోపాలరావు, కోశాధికారి మట్టా శేషు పాల్గొన్నారు.

మరిన్ని జోన్ వార్తలు 12లో...

20 వసంతాల సేవలో స్వర్ణాంధ్ర



- నేడు 20 వ వార్షికోత్సవం
- సామాజిక సేవాతత్పరులకు సత్కారం

రాజమహేంద్రవరం సిటీ :

అన్నార్తులకు, ఆసరా లేని వారికి రెండు దశాబ్దాలుగా అంకితభావంతో సేవలందిస్తున్న స్వర్ణాంధ్ర సేవాసంస్థ శనివారం 20వ వార్షికోత్సవం జరుపుకోనుంది. నిస్సహాయ స్థితిలో ఉన్నవారికి సేవలు అందించడం, ఆకలి తీర్చడం, విద్యకు చేయూత, వృద్ధులు, అనాథలకు ఆశ్రయం లక్ష్యంగా 1998లో రాజమహేంద్రవరం లాలాచెరువు సెంటర్‌లో స్వర్ణాంధ్ర కల్చరల్ అసోసియేషన్ పేరుతో ప్రస్థానం ప్రారంభించింది. ఆ అసోసియేషనే వివిధ రకాల సేవాకార్యక్రమాలు అందిస్తూ స్వర్ణాంధ్రగా రూపాంతరం చెందింది. 20వ వార్షికోత్సవంలో సేవాతత్పరులను సత్కరించనుంది.

2007లో క్వారీ ఏరియాలో రాళ్లు కొట్టి జీవనం సాగిస్తున్న వృద్ధులను పరిశీలించిన స్వర్ణాంధ్ర నిర్వాహకుడు డాక్టర్ గుబ్బల రాంబాబు వృద్ధుల కోసం ఏదో ఒక కార్యక్రమం చేపట్టాలని సంకల్పించారు. దిక్కులేని వృద్ధులకు సమయానికి భోజనం అందేలా 2007 ఫిబ్రవరి 3న మధ్యాహ్న భోజనకేంద్రం ఏర్పాటు చేసి ఉచితంగా అందించే కార్యక్రమం చేపట్టారు. బిడ్డల నిరాదరణకు గురవుతున్న వృద్ధులను ఆదుకునేందుకు 2010లో వృద్ధుల సంరక్షణా కేంద్రాన్ని ఏర్పాటు చేశారు. అదే ఒరవడితో పేదమహిళలకు ఆర్థిక పరిపుష్టి కలిగించి వారి కుటుంబాలకు చేదోడుగా ఉచిత కుట్టు శిక్షణ ఇవ్వనారంభించారు. ఇప్పటివరకూ 5000 మందికి శిక్షణ ఇవ్వడంతో పాటు 500 మంది మహిళలకు ఉచితంగా కుట్టు మెషీన్లు ఇచ్చిన ఘనత స్వర్ణాంధ్రకు దక్కుతుంది. 2010లో పేద, అనాథ విద్యార్థులకు ఉచితంగా ట్యూషన్ సెంటర్ ఏర్పాటు చేసి ఇప్పటివరకూ 3,600 మంది విద్యార్థులకు సహాయకారిగా నిలిచింది. సమాజానికి మంచిపౌరులను అందించే లక్ష్యంతో వలంటీర్ ఇంటర్న్‌షిప్ ప్రోగ్రామ్ ద్వారా యువతకు శిక్షణ, స్వర్ణాంధ్ర స్వచ్ఛంద రక్తదాన ప్రోత్సాహక కేంద్రం ద్వారా వేలాదిమందికి రక్తదానం చేయడమే కాక రక్తదానంపై అవగాహన పెంచేందుకు చేసిన కృషి చాలా మంది ప్రశంసలు అందుకుందని గుబ్బల రాంబాబు పేర్కొన్నారు. సీపీ రెడ్డి చారిటబుల్ ట్రస్ట్, భవాని చారిటబుల్ ట్రస్ట్, తుమ్మిడి చారిటబుల్ ట్రస్ట్‌ల సహకారంతో 1000 పైగా ఉచిత వైద్య శిబిరాలు ఏర్పాటు చేసి, ఉచితంగా మందులు, కళ్లజోళ్లు అందించామన్నారు. వీటితో పాటు మహిళలకు సీపీరెడ్డి మోటార్స్ సహకారంతో షీ డ్రైవ్ పేరుతో టూ వీలర్ డ్రైవింగ్ శిక్షణ, అగ్నిప్రమాద బాధితులకు, వృద్ధులకు, యాచకులకు తక్షణమే సహాయం అందించేందుకు నగరంలో పాతదుస్తులు, వస్తువులు సేకరించి, వాటిని శుభ్రపరచి 'వాల్ ఆఫ్ హ్యాపీనెస్' పేరుతో 20 వేలమందికి వస్త్రాలు అందించిన రికార్డుగా స్వంతం చేసుకుందన్నారు.


మహిళలకు కుట్టుమెషీన్లు అందజేస్తున్న సినీనటుడు సుమన్

తోటివారికి సహాయపడాలనే సంకల్పమే స్వర్ణాంధ్ర సేవకు పునాది



పేదరికం తప్పు, శాపం కాదని, ఇబ్బందుల్లో నిస్సహాయంగా ఉన్న వారికి సహాయపడాలనే సంకల్పమే స్వర్ణాంధ్ర సేవాసంస్థకు పునాది. ఉన్నంతలో సహాయపడడమే లక్ష్యంగా, దాతల సంపూర్ణ సహాయ సహకారాలతో ముందుకు వెళుతోంది. ఎక్కడో పుట్టి, ఎక్కడో పెరిగి స్వర్ణాంధ్ర వృద్ధాశ్రమంలో చేరిన వృద్ధులంతా ఒకే కుటుంబంలా కలిసిమెలిసి ఉండటం చూస్తుంటే చాలా ఆనందంగా ఉంటుంది. ప్రస్తుతం 110 మంది వృద్ధులకు ఆశ్రయం కల్పిస్తున్నాం. 20 వసంతాలు పూర్తి చేసుకున్న తరుణంలో సమాజంలో అన్నార్తులకు సేవలు అందిస్తున్న సేవాతత్పరుల్లో మరింత స్ఫూర్తి నింపేందుకు చిరు సత్కారం చేయనున్నాం

– డాక్టర్ గుబ్బల రాంబాబు, స్వర్ణాంధ్ర నిర్వాహకుడు

ఎక్కడి సమాచారాన్ని అయినా రాబట్టే 'రిమోట్ సెన్సింగ్'


సెమినార్‌లో మాట్లాడుతున్న దీక్షితులు

బాలాజీచెరువు (కాకినాడ సిటీ): కొండలు, గుహలు, దట్టమైన అడవుల్లో కూడా చొచ్చుకు పోయి అక్కడి సమాచారాన్ని రాబట్టగలిగే శక్తి రిమోట్ సెన్సింగ్‌కు ఉందని నేషనల్ రిమోట్ సెన్సింగ్ సెంటర్ మాజీ డైరెక్టర్ బీఎల్ దీక్షితులు అన్నారు. జేఎన్‌టీయూకేలో శుక్రవారం పూర్వవిద్యార్థుల ఆడిటోరియంలో ఎడ్ల శేషయ్య అండ్ సత్యగంగాబాయి ట్రస్ట్, జేఎన్‌టీయూకేల ఆధ్వర్యంలో 'రిమోట్ సెన్సింగ్ అండ్ సమ్ సొసైటల్ అప్లికేషన్స్' అనే అంశంపై సెమినార్ జరిగింది. ముఖ్య అతిథిగా దీక్షితులు మాట్లాడుతూ భూ ఉపరితల సమాచారాన్ని భూ గ్రహంతో అనుసంధానం కాకుండా గ్రహించే శాస్త్రాన్ని రిమోట్ సెన్సింగ్ అంటారన్నారు. రిమోట్ సెన్సింగ్‌లో రేడియేషన్ ప్రభావం, రాడార్, మైక్రోవేవ్, ఎయిర్ బాన్, లేజర్, టోపోగ్రాఫిక్ మ్యాపర్ పనితీరుపై వివరించారు. పురావస్తు శాస్త్ర విభాగం, వ్యవసాయం, వాతావరణశాఖ, భూగర్భశాస్త్ర విభాగం, అటవీప్రాంతం, ప్రకృతి వైపరీత్యాలు, ఓషనోగ్రఫీ, నీటి వనరుల విభాగాల్లో రిమోట్ సెన్సింగ్ ఉపయోగాలను వివరించారు. వీసీ కుమార్ మాట్లాడుతూ విద్యార్థులు ఎప్పటికప్పుడు సాంకేతిక నైపుణ్యాలను పెంచుకోవాలన్నారు. ఎడ్ల శేషయ్య అండ్ సత్యసాయి ట్రస్ట్ సేవలను అభినందించారు. జేఎన్‌టీయూకే ఇంజనీరింగ్ కళాశాల ప్రిన్సిపాల్ ప్రసాద్‌రాజు, ఎన్‌ఎస్‌ఎస్ కో ఆర్డినేటర్ డాక్టర్ శ్రీకుమార్, ట్రస్టీలు ఎడ్ల వెంకటశాస్త్రి, ఎడ్ల సుధాకర్, వై.రాంబాబు పాల్గొన్నారు.

జాతీయ స్థాయి ఫుట్‌బాల్ పోటీలకు సువర్ణ


సువర్ణను అభినందిస్తున్న హెచ్‌ఎం, పీఈటీలు

సామర్లకోట (పెద్దాపురం): స్థానిక మేరీ ఇమాక్యులేట్ పాఠశాల 8వ తరగతి విద్యార్థినికి సిర్లి సువర్ణ సహాయం జాతీయ స్థాయి ఫుట్‌బాల్ పోటీలకు ఎంపికైందని హెచ్‌ఎం సిస్టర్ లిజియాన్ శుక్రవారం తెలిపారు. సువర్ణ డిసెంబరు 6న కర్నూల్‌లో జరిగిన రాష్ట్రస్థాయి పోటీల్లో ఉత్తమ ప్రతిభ కనబర్చుడంతో జాతీయ స్థాయి పోటీలకు ఎంపిక చేసినట్లు తెలిపారు. జనవరి 10 నుంచి గుజరాత్‌లో జరిగే పోటీల్లో రాష్ట్రజట్టు తరపున ఆమె ఆడుతుందని చెప్పారు. సువర్ణను హెచ్‌ఎం లిజియాన్, పీఈటీ సత్యనారాయణ అభినందించారు. బాలిక తల్లిదండ్రులు మేరీ ఇందిర, దేవ సహాయం పాల్గొన్నారు.

'యాజులు'కు తెలంగాణ ప్రెస్ అకాడమీ అవార్డు


హైదరాబాద్‌లో యాజులును అవార్డుతో సత్కరిస్తున్న మంత్రులు

కొత్తపేట: కొత్తపేటకు చెందిన 'సాక్షి' టీవీ అసోసియేట్ అవుట్‌పుట్ ఎడిటర్ సీఎన్‌ఎస్ యాజులు 'అరుణ్‌సాగర్ ఉత్తమ జర్నలిస్టు' అవార్డును అందుకున్నారు. తెలంగాణ ప్రెస్ అకాడమీ, టీవీ 5 సౌజన్యంతో ఏటా ఇచ్చే 'అరుణ్‌సాగర్ ఉత్తమ జర్నలిస్టు' అవార్డుల్లో ఎలక్ట్రానిక్ మీడియా తరపున యాజులు ప్రథమ బహుమతి అందుకున్నారు. 'సాక్షి'లో 'ఖాకీలు చింపిన బస్తర్' వార్తా కథనానికి ఈ అవార్డు దక్కింది. హైదరాబాద్ పొట్టి శ్రీరాములు తెలుగు విశ్వవిద్యాలయంలో గురువారం రాత్రి జరిగిన అవార్డుల ప్రదానోత్సవంలో ప్రెస్ అకాడమీ చైర్మన్ అల్లం నారాయణ, మంత్రులు హరీష్‌రావు, తుమ్మల నాగేశ్వరరావు, సీనియర్ జర్నలిస్టు, మెగసెసే అవార్డు గ్రహీత పాలగుమ్మి సాయినాథ్, ప్రముఖ కవి శివారెడ్డి, సంపాదకులు కె.శ్రీనివాస్, కేఎస్ రెడ్డి సమక్షంలో అవార్డుతో పాటు రూ.75 వేలు నగదు బహుమతిని అందజేశారు. 'సాక్షి' టీవీలో సోమవారం నుంచి శుక్రవారం వరకూ రాత్రి 9.30 గంటలకు ప్రసారమయ్యే మ్యాగజైన్ స్టోరీ బులెటిన్‌కి యాజులు ప్రొడ్యూసర్‌గా వ్యవహరిస్తున్నారు. ప్రతిష్టాత్మక తెలంగాణ ప్రెస్ అకాడమీ అవార్డు సాధించిన యాజులును ఆయన కొత్తపేట మిత్రులు అభినందించారు. రాష్ట్ర వైఎస్సార్‌సీపీ సంయుక్త కార్యదర్శి గొల్లపల్లి డేవిడ్‌రాజు, కవి, రచయితలు షేక్ గౌస్, ఏబీసీ దేవ్, దెందులూరి ప్రసాద్, కళాసాహితి అధ్యక్షుడు పెన్మెత్స హరిహరదేవళరాజు, ప్రధాన కార్యదర్శి సుబ్బారావు తదితరులు ఫోన్‌లో అభినందించారు.

ఘనంగా సత్యసాయి గురుకులం వార్షికోత్సవం


'రామపట్టాభిషేకం'లోని ఓ సన్నివేశం

రాజమహేంద్రవరం రూరల్: ప్రతి ఒక్కరూ నైతిక, మానవతా విలువలు, సేవాభావాన్ని అలవర్చుకోవాలని సత్యసాయి సేవాసంస్థల జిల్లా అధ్యక్షుడు బి.సీతా రాంబాబు అన్నారు. రాజమహేంద్రవరంలోని సత్యసాయి గురుకులం 37వ వార్షికోత్సవాన్ని శుక్రవారం రాత్రి నిర్వహించారు. విద్యార్థులను ఉద్దేశించి సీతారాంబాబు మాట్లాడారు. విద్యార్థులు ప్రదర్శించిన రామపట్టాభిషేకం నృత్యరూపకంతో పాటు సాంస్కృతిక కార్యక్రమాలు అందరినీ అలరించాయి. ఫ్యూచర్ కిడ్స్ స్కూల్ డైరెక్టర్ వై.రవిబాబు, భువనేశ్వరి, గురుకులం కరస్పాండెంట్ శ్యామ్‌సుందర్, ప్రిన్సిపాల్ డాక్టర్ సురేష్, గోపాలకృష్ణ పాల్గొన్నారు.

దేశ, విదేశాల్లో విస్తృతంగా వాసవీక్లబ్ సేవలు

క్లబ్ ఇంటర్నేషనల్ వైస్ ప్రెసిడెంట్ నూకరాజు


సమావేశంలో మాట్లాడుతున్న వైస్ ప్రెసిడెంట్ నూకరాజు

ఏలేశ్వరం (ప్రత్తిపాడు): దేశ, విదేశాల్లో సేవలు విస్తృతం చేస్తున్నామని వాసవీక్లబ్ ఇంటర్నేషనల్ వైస్ ప్రెసిడెంట్ వీఎస్ నూకరాజు తెలిపారు. పట్టణంలో శుక్రవారం నిర్వహించిన రీజనల్ ఆఫీస్ బేరర్స్ ట్రైనింగ్ సెమినార్‌కు ఆయన ముఖ్యఅతిథిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ 1961లో హైదరాబాద్‌లో కలవ్యకుంట్ల చంద్రసేనాగుప్తా వాసవీక్లబ్‌ను ప్రారంభించారని, ప్రస్తుతం 14 దేశాల్లో, 8 రాష్ట్రాల్లో వాసవీక్లబ్‌లు విస్తరించాయని చెప్పారు. క్లబ్‌లలో 75 వేల మందికి సభ్యత్వం ఉండగా వీటి ద్వారా గత ఏడాది రూ.300 కోట్లతో సేవాకార్యక్రమాలు నిర్వహించామని తెలిపారు. ప్రస్తుత ఏడాది రూ.400 కోట్లతో సేవాకార్యక్రమాలు, విస్తృతంగా సభ్యత్వాల నమోదు లక్ష్యంగా పెట్టుకున్నామన్నారు. జిల్లాలో 65 క్లబ్‌లు ఉండగా 3 వేలమంది సభ్యులున్నారన్నారు. వాసవీక్లబ్, దాని అనుబంధ క్లబ్‌ల ద్వారా సేవలను మరింత విస్తృతం చేస్తామన్నారు. కార్యక్రమంలో వాసవీక్లబ్ ఇంటర్నేషనల్ మల్టీప్లే వైస్ ప్రెసిడెంట్ బాలనాగు కాశీవిశ్వేశ్వరరావు, ట్రైనర్ కారుమూరి శ్రీరాములు, రీజనల్ చైర్మన్ విశ్వనాథుని వీఎస్ ప్రేమ్‌కుమార్, కార్యదర్శి బీవీఎస్‌ఎన్ మూర్తి, ఆర్యవైశ్య ప్రముఖుడు దేవకి రాంబాబు, పూర అయ్యప్ప తదితరులు పాల్గొన్నారు.

గణిత ఒలింపియాడ్‌లో 'శ్రీ షిర్డిసాయి'కి స్టేట్ ర్యాంకులు


విద్యార్థులను అభినందిస్తున్న శ్రీ షిర్డిసాయి చైర్మన్ శ్రీధర్

రాజమహేంద్రవరం సిటీ : అసోసియేషన్ ఫర్ ఇంప్రూవ్‌మెంట్ ఆఫ్ మేథమెటిక్స్ ఎడ్యుకేషన్ (ఏఐఎంఈడీ) ప్రతిష్టాత్మకంగా నిర్వహించే గణిత ఒలింపియాడ్‌లో శ్రీ షిర్డిసాయి విద్యానికేతన్ విద్యార్థులు రాష్ట్ర స్థాయిలో ర్యాంకులు సాధించారని చైర్మన్ తంబాబత్తుల శ్రీధర్ శుక్రవారం తెలిపారు. ఒలింపియాడ్‌లో 10వ తరగతి నుంచి పి.హెచ్.హెచ్.ఎన్.ప్రభాకరరావు రాష్ట్రస్థాయి మొదటిర్యాంకు, జి.హర్షవెంకట సూర్యతేజ రెండవర్యాంకును, పి.భగవాన్ గోవింద్ మూడవ ర్యాంకును సాధించారన్నారు. ఎనిమిదవ తరగతి నుంచి ఎస్.సంజనారామ్ రాష్ట్ర మొదటి ర్యాంక్, ఏడవ తరగతి నుంచి రాష్ట్ర స్థాయి రెండవ ర్యాంకు, వీరితో పాటు పలు జిల్లార్యాంకులు సాధించారని తెలిపారు. పదవ తరగతి నుంచి రాష్ట్రస్థాయి మూడు ర్యాంకులు సాధించడం ఆనందంగా ఉందని సంస్థ వ్యవస్థాపకుడు తంబాబత్తుల పాలేశ్వర్వరావు అన్నారు. షిర్డిసాయి విద్యానికేతన్‌లో జరిగిన ప్రత్యేక కార్యక్రమంలో విజేతలను, ఉపాధ్యాయులను చైర్మన్ శ్రీధర్, డైరెక్టర్ శ్రీవిద్య అభినందించారు.

- 16 గ్రామ పంచాయతీలకు అందనున్న తాగునీరు
- నేడు పి.వెంకటాపురం పంపింగ్ స్కీమ్ ప్రారంభించనున్న మంత్రి లోకేశ్

సాకారం కానున్న వైఎస్ ఆశయం


అంతా పసుపు మయంగా మార్చేసిన పి.వెంకటాపురం తాగునీటి పథకం ఓవర్‌హెడ్ ట్యాంకు

కాకినాడ రూరల్:

తీర ప్రాంత గ్రామాల ప్రజలకు తాగునీరు అందించాలన్న దివంగత ముఖ్యమంత్రి వైఎస్ రాజశేఖరరెడ్డి కల సాకారం కానుంది. రూరల్ మండలంలో రూ.20 కోట్లతో నిర్మించిన పి.వెంకటాపురం తాగునీటి ప్రాజెక్టును శనివారం పంచాయతీరాజ్ మంత్రి నారా లోకేశ్ ప్రారంభించనున్నారు. 2006లో అప్పటి సీఎం వైఎస్ రాజశేఖరరెడ్డి కాకినాడ పర్యటన సందర్భంగా తీర ప్రాంత గ్రామాల ప్రజలు తాగునీటికి పడుతున్న ఇబ్బందులు చూసి చలించిపోయారు. తాగునీటి పథకాలపై ఆరా తీశారు. తీర ప్రాంత గ్రామాల్లో ప్రజలకు తాగునీటి సమస్య పరిష్కారానికి ఎన్ని నిధులైనా భరిస్తామంటూ భరోసా ఇచ్చారు. అప్పట్లో ఆర్‌డబ్ల్యూఎస్ అధికారులను ప్రతిపాదనలు సిద్ధం చేయాలని ఆదేశించారు. దీంతో అప్పటి ఎమ్మెల్యే అనిశెట్టి బుల్లబ్బాయిరెడ్డి రూ.20 కోట్లతో 60 ఎకరాలలో పి.వెంకటాపురంలో తాగునీటి పథకాన్ని ఏర్పాటు చేసేందుకు ప్రతిపాదించారు. మొదట దశలో రూ.5 కోట్లతో సూర్యారావుపేట పంపింగ్ స్కీమ్ పేరుతో పథకం పూర్తి చేసి పండూరు, పి.వెంకటాపురం, గుత్తులవారిపాలెం, నేమాం, సూర్యారావుపేట, పి.వెంకటాపురం గ్రామ పంచాయతీలకు తాగునీరు అందించే కార్యక్రమాన్ని చేపట్టారు.

రూ.15 కోట్లు విడుదల చేయించిన కన్నబాబు

అనంతరం ఈ పథకాన్ని మరింత విస్తరించాలన్న భావనతో 2013లో అప్పటి శాసనసభ్యులు కురసాల కన్నబాబు చొరవతో తాగునీరు అందించేందుకు వీలుగా పి.వెంకటాపురం పథకాన్ని మండలంలోని మరో 12 గ్రామాలకు విస్తరించేందుకు రూ.15 కోట్లు విడుదల చేయించారు. 2013లో అప్పటి సీఎం నల్లారి కిరణ్‌కుమార్‌రెడ్డితో తాగునీటి చెరువు విస్తరణకు శంకుస్థాపన చేశారు. అనంతరం ఎన్నికలు రావడంతో నిధులున్నా తాగునీటి పథకం పనులు జరగని పరిస్థితి ఏర్పడింది. అప్పటి వరకు తాగునీటిని అందించే గ్రామాలకు రక్షిత నీరు అందించకుండా చెరువునీరు అందిస్తుండడంతో ఆయా గ్రామాల ప్రజలు తాగడం మానేశారు. దీంతో ప్రాజెక్టును విస్తరిస్తున్నామంటూ రెండున్నరేళ్ల కాలంగా ఈ ప్రాజెక్టు నుంచి తాగునీరు అందించకుండా అధికారులు పనుల నిర్వహణ పేరుతో మూసేశారు.

కన్నబాబు కృషి ఫలితమే

అప్పటి ఎమ్మెల్యే కురసాల కన్నబాబు కృషి ఫలితంగానే పి.వెంకటాపురం తాగునీటి చెరువుకు నిధులు వచ్చాయి. అప్పట్లో అధికారులు, కాంట్రాక్టర్ కుమ్మక్కై నిర్లక్ష్యం వహించడం వల్ల ప్రజలకు తాగునీరు అందకుండాపోయింది. తీర ప్రాంత గ్రామాల నుంచి వేరే ప్రాంతాలకు వెళ్లే పైపులైను లీకుల నుంచి వచ్చే తాగునీటిని ప్రజలు పట్టుకొని తాగాల్సిన పరిస్థితి ఉండేది. అప్పట్లోనే తాగునీటి పథకం పనులు పూర్తి చేయాలని అధికారులపై వత్తిడి తెచ్చినా పట్టించుకోలేదు.



కోమలి సత్యనారాయణ, సూర్యారావుపేట, మాజీ సర్పంచ్

అధికారుల కక్కుర్తి వల్లే ఆలస్యం

పిఠాపురం మండలం చిత్రాడ నుంచి గోదావరి తాగునీటిని తీసుకొచ్చేందుకు పైపులు వేస్తున్నట్టు చెప్పుకొస్తున్నారే తప్ప పనులు నిర్వహణపై ఆర్‌డబ్ల్యూఎస్ అధికారులు శ్రద్ధ చూపడంలేదన్న విమర్శలు వ్యక్తం అయ్యాయి. తాగునీటి పథకం పనులు పూర్తి చేసి 2016 నవంబర్‌లోనే మండలంలోని 16 గ్రామపంచాయతీలకు తాగునీరు అందిస్తామని రూరల్ ఎమ్మెల్యే పిల్లి అనంతలక్ష్మి పలు సభల్లో ప్రకటించారు. తరువాత పనులు పూర్తికాలేదంటూ 2017 జనవరి నెలాఖరునాటికి అందుతుందన్నారు. అప్పటికీ పైపులైను పనులు అరకొరగా సాగుతుండడంతో ఎట్టి పరిస్థితుల్లోనైనా మార్చి నెలాఖరుకి పనులు పూర్తిచేసి ప్రజలకు తాగునీరు అందిస్తామన్నారు. అలా నెల, రెండు నెలలు అంటూ ఇప్పటి వరకూ గడుపుతూ వచ్చారు. సుదీర్ఘ కాలానికి పనులు నిర్వహణ పూర్తి కావడంతో గోదావరి నీటితో చెరువును నింపుతున్నారు. దీన్ని రాష్ట్ర పంచాయతీరాజ్ శాఖ మంత్రి నారా లోకేశ్‌తో శనివారం ప్రారంభించేందుకు అధికారులు ఏర్పాట్లు చేస్తున్నారు. నిధులు పుష్కలంగా ఉన్నా ఆర్‌డబ్ల్యూఎస్ అధికారులు కాంట్రాక్టర్ వద్ద కమీషన్లకు కక్కుర్తి పడడంతో పనుల నిర్వహణలో తీవ్ర ఆలస్యం అయిందన్న విమర్శలున్నాయి.

అంతా పసుపు మయం

తాగునీటి పథకానికి రూ.15 కోట్లు గత ప్రభుత్వం విడుదల చేస్తే నేటి టీడీపీ నాయకులు అంతా తామే చేశామన్న భావన ప్రజల్లో కల్పించేందుకు తాగునీటి పథకానికి మొత్తం పసుపు రంగు అద్దేశారు. అప్పట్లో సీఎం కిరణ్‌కుమార్‌రెడ్డి వేసిన శంకుస్థాపన శిలాఫలాన్ని కూడా వదల్లేదు. దీనిపై విమర్శలు వ్యక్తమవుతున్నాయి.

రైల్వే జీఎంకు వినతుల వెల్లువ

- కొవ్వూరు భద్రాచలం నూతన రైల్వే లైన్ వేయాలి
- కోటిపల్లి నర్సాపూర్ రైల్వే లైన్ పూర్తి చేయాలి
- హేవలాక్ బ్రిడ్జిను టూరిజంకు అభివృద్ధి చేయాలి


రైల్వే జనరల్ మేనేజర్ వినోద్ కుమార్ యాదవ్‌కు వినతిపత్రాలు సమర్పిస్తున్న ఎంపీ మురళీ మోహన్, ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీలు

తాడితోట (రాజమహేంద్రవరం):

దక్షిణ మధ్య రైల్వే జనరల్ మేనేజర్ వినోద్‌కుమార్ యాదవ్‌కు జిల్లాలోని ప్రజాప్రతినిధుల నుంచి వినతులు వెల్లువెత్తాయి. రాజమహేంద్రవరం విచ్చేసిన ఆయనను ఎంపీ మాగంటి మురళీ మోహన్, సిటీ ఎమ్మెల్యే ఆకుల వీర్రాజు, రూరల్ ఎమ్మెల్యే గోరంట్ల బుచ్చయ్య చౌదరి, ఎమ్మెల్సీ సోము వీర్రాజు, నగర మేయర్ పంతం రజని శేష సాయి కలిసి పలు సమస్యలపై వినతి పత్రాలు సమర్పించారు. రాజమహేంద్రవరం రైల్వే స్టేషన్‌లో మరో మూడు ఫ్లాట్ ఫాంలు ఏర్పాటు చేయాలని, రోడ్ కం రైల్వే బ్రిడ్జికి మరమ్మతులు చేపట్టాలని కోరారు. అమరావతి, రాజమహేంద్రవరం, విశాఖపట్నం, చెన్నై రైల్వే మెయిన్ ట్రాక్ అయినందున మూడో ట్రాక్ ఏర్పాటు చేయాలని కోరారు. కొవ్వూరు భద్రాచలం వయా తాళ్లపూడి, జంగారెడ్డి గూడెం మీదుగా రైల్వేలైన్ నూతనంగా వేయాలని కోరారు. నిడదవోలు వద్ద రైల్వే లెవెల్ క్రాస్ బ్రిడ్జిని నిర్మించాలని కోరారు. రాజమహేంద్రవరం గోదావరి రైల్వే స్టేషన్ వద్ద ఉన్న ఖాళీ స్థలాన్ని షాపింగ్ కాంప్లెక్సుకూగానీ, పుష్కరాల సమయాల్లో వచ్చే భక్తులకు షెల్టర్లు ఏర్పాటు చేయాలని కోరారు.

ఆ ప్రాజెక్టు రద్దు కాలేదు

కాకినాడ– పిఠాపురం మెయిన్‌లైన్‌పై రైల్వే జీఎం

కాకినాడ: ప్రజల చిరకాలవాంఛగా ఉన్న కాకినాడ– పిఠాపురం మెయిన్‌లైన్ ప్రాజెక్టు రద్దు కాలేదని దక్షిణ మధ్య రైల్వే జనరల్ మేనేజర్ వినోద్‌కుమార్ యాదవ్ చెప్పారు. వివిధ కారణాల రీత్యా ప్రాజెక్టును ప్రస్తుతానికి పక్కన పెట్టారన్నారు. జిల్లా పర్యటనకు వచ్చిన ఆయన శుక్రవారం కాకినాడ టౌన్ రైల్వే స్టేషన్‌లో విలేకర్లతో మాట్లాడారు. దాదాపు రూ.230 కోట్ల అంచనా వ్యయంతో ప్రతిపాదించిన కాకినాడ మెయిన్‌లైన్‌కు సంబంధించి వివిధ కోణాల్లో రైల్వే బోర్డు పరిశీలన చేసిన అనంతరం ఈ నిర్ణయం తీసుకుందన్నారు. మెయిన్‌లైన్ నిర్మాణం వల్ల కలిగే ప్రయోజనాలు, నష్టాలు, ఆదా యం, ఇతర అంశాలను ప్రామాణికంగా తీసు ని రైల్వే బోర్డు నిర్ణయం తీసుకుంటుందన్నారు. అయితే కాకినాడ మెయిన్‌లైన్ నిర్మాణం అవసరమని రాష్ట్ర ప్రభుత్వం ఇటీవలే రైల్వే బోర్డుకు విజ్ఞప్తి చేసిందని, ఈ అంశంపై ప్రభుత్వ ప్రధాన కార్యదర్శితో చర్చలు కూడా జరిగాయన్నారు. తుది నిర్ణయం మాత్రం రైల్వే బోర్డే తీసుకుంటుందన్నారు. కోటిపల్లి–నర్సాపురం పనులు ప్రారంభమయ్యాయన్నారు. గౌతమి నదిపై బ్రిడ్జి నిర్మాణమే అత్యంత ప్రధానమన్నారు. మూడేళ్లలో పనులు పూర్తయ్యే అవకాశం ఉంటుందన్నారు. కోటిపల్లి–నర్సాపురం రైల్వేలైన్‌కు సంబంధించి నిధుల సమస్యలేదని చెప్పారు. కాకినాడలో 2, 3, 4 ప్లాట్‌ఫారాలలో కూడా రైల్వే బోగీల సమాచారానికి సంబంధించి డిస్‌ప్లేబోర్డులు ఏర్పాటు చేస్తామన్నారు. విశాఖ రైల్వేజోన్‌పై వివరణ కోరగా అది తమ పరిధిలో లేదని జీఎం స్పష్టం చేశారు.

అనపర్తి రైల్వే స్టేషన్లో ఎక్స్‌ప్రెస్‌లు ఆపాలి

అనపర్తిలో కాకినాడ, నాగర్‌సోల్(షిరిడీ ఎక్స్‌ప్రెస్), నిడదవోలులో జన్మభూమి ఎక్స్‌ప్రెస్ ఆపేలా చర్యలు తీసుకోవాలని కోరారు. రాజమహేంద్రవరం నుంచి వారనాసి వెళ్లేందుకు విశాఖపట్నం, రాజమహేంద్రవరం, విజయవాడ మీదుగా కాశీ వెళ్లేందుకు వారానికి ఒక రోజు ప్రత్యేక రైలు ఏర్పాటు చేయాలని కోరారు. వీవీపీలు నిడదవోలు స్టేషన్‌లో స్టే చేసేలా ఏర్పాట్లు చేయాలని కోరారు. రాజమహేంద్రవరం రైల్వే స్కూల్‌ను అభివృద్ధి చేయాలని కోరారు.

బొగ్గు డంపింగ్ యార్డ్‌ను తరలించాలి

రాజమహేంద్రవరం తూర్పు రైల్వేస్టేషన్ ప్రాంతంలో ఉన్న బొగ్గు డంపింగ్ యార్డును తరలించాలని విశ్వేశ్వరా వీవర్స్ ఎడ్యుకేషన్ ట్రస్ట్ ఛైర్మన్ కొండపల్లి పట్టాభిరామారావు వినతి పత్రం సమర్పించారు.

రూ.30కోట్లతో రైల్వేస్టేషన్ అభివృద్ధి పనులు

దువ్వాడ నుంచి విజయవాడ వరకూ మూడో ట్రాక్ పనులు చేపడతామని దక్షిణ మధ్య రైల్వే జనరల్ మేనేజర్ వినోద్ కుమార్ యాదవ్ చెప్పారు. రూ.30 కోట్ల వ్యయంతో రాజమహేంద్రవరం రైల్వే స్టేషన్ అభివృద్ధి పనులు చేపడతామని పేర్కొన్నారు. రాజమహేంద్రవరం రైల్వే స్టేషన్‌లో నూతనంగా ఏర్పాటు చేసిన లిఫ్టును శుక్రవారం ఆయన ప్రారంభించారు. రైల్వే కార్యాలయం, పిల్లల పార్కు, రైల్వే శాఖ సిబ్బందికి వైద్య సేవలు అందించే హాస్పిటల్‌లను పరిశీలించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ రాజమహేంద్రవరం స్టేషన్ లో మరో రెండు ప్లాట్ ఫారాలు 2019 మార్చికల్లా పూర్తి చేస్తామని పేర్కొన్నారు. ఆర్‌అండ్‌బీ, మున్సిపల్ కార్పొరేషన్ వారితో సర్వే చేసి రోడ్డు కం రైల్వే బ్రిడ్జి మరమ్మతులు చేపడతామన్నారు. భూమికి భూమి అప్పగిస్తే వెంటనే హేవలాక్ బ్రిడ్జిని రాష్ట్ర ప్రభుత్వానికి అప్పగిస్తామన్నారు. కోటిపల్లి –నర్సాపూర్ రైల్వే లైన్ పనుల జాప్యానికి భూ సేకరణలో అడ్డంకులు కారణమని తెలిపారు. నిడదవోలు వద్ద రైల్వే బ్రిడ్జి నిర్మాణం భూ సేకరణతో జాప్యమవుతోందన్నారు. రాజమహేంద్రవరం రైల్వే స్టేషన్‌కు మరో 4 ఎస్కలేటర్లు ఇస్తామన్నారు. రాజమహేంద్రవరంలోని రైల్వే స్కూల్‌కు నిధులు కేటాయించి, అన్ని సౌకర్యాలు కల్పించి, సిబ్బందిని పెంచుతామని చెప్పారు.

విద్య, వైద్య రంగాలకు ప్రాధాన్యం : మంత్రి యనమల


జన్మభూమి సభలో మాట్లాడుతున్న మంత్రి యనమల

కాకినాడ రూరల్: ఐదు కోట్ల రాష్ట్ర జనాభాను మానవ వనరుల సంపదగా తీర్చిదిద్దే లక్ష్యంతో విద్య, వైద్య రంగాలకు ప్రభుత్వం ప్రాధాన్యం ఇస్తోందని రాష్ట్ర ఆర్థిక శాఖ మంత్రి యనమల రామకృష్ణుడు అన్నారు. శుక్రవారం కాకినాడ రూరల్ మండలం వాకలపూడి గ్రామపంచాయతీలో నిర్వహించిన 5వ విడత జన్మభూమి– మా ఊరు కార్యక్రమంలో మాట్లాడారు. ప్రభుత్వం విద్యారంగానికి రూ.23వేల కోట్లు, వైద్య రంగానికి రూ.7,300 కోట్లు కేటాయించిందన్నారు. గత జన్మభూమి కార్యక్రమాల్లో పెట్టుకున్న అర్జీలపై తీసుకున్న చర్యలను వివరించడంతో పాటు ఇంకా మిగిలిన సమస్యలను పరిష్కరిస్తామని మంత్రి వివరించారు. రూ. 24వేల కోట్లు రైతుల రుణమాఫీ చేయాల్సి ఉండగా ఇప్పటికే రూ.14 వేల కోట్లు చెల్లించామన్నారు. రూ.7,300 కోట్ల మేర మహిళలకు రుణాలు మాఫీచేయగా, మరో రెండు, మూడు రోజుల్లో రూ.750 కోట్ల రుణాలపై వడ్డీగా చెల్లిస్తున్నట్లు వెల్లడించారు. రూ.లక్షా 56వేల కోట్ల రాష్ట్ర బడ్జెట్‌లో రూ.60 వేల కోట్లు వివిధ సంక్షేమ కార్యక్రమాలకు కేటాయించామన్నారు.141 స్వయం సహాయ బృందాలకు రూ.4.23 కోట్ల బ్యాంకు లింకేజీ, రూ.కోటి 2 లక్షల రుణమాఫీ, 14 మత్స్యకార సంఘాలకు రూ.44.52 లక్షల సహాయాలు, చంద్రన్న బీమా పథకం ద్వారా క్లైములు, మంత్రి పంపిణీ చేశారు. పాఠశాల విద్యార్థులు శాస్త్రీయ నృత్యాలు, గ్రామీణ కళాకారులు జానపద నృత్యాలు ప్రదర్శించారు.



గొల్లపాలెం (కాజులూరు): గొల్లపాలెంలో శుక్రవారం రెండు ఆబోతులు ఇలా తలపడ్డాయి. కాకినాడ– కోటిపల్లి రహదారిలో వైఎస్సార్ జంక్షన్ వద్ద సుమారు అర్ధగంటసేపు ఆగకుండా పోట్లాడుకున్నాయి. స్థానికులు కర్రలతో బెదిరించినా అవి పట్టువీడలేదు. రహదారిపై ఇరు వైపులా కిలోమీటరు పొడవునా ట్రాఫిక్ స్తంభించింది. కొమ్ముల నుంచి రక్త కారడంతో స్థానికులు బకెట్లతో నీళ్లు తీసుకొచ్చి ఎద్దులపై చల్లి వాటిని శాంతింపజేశారు.

ప్రజా సంకల్ప యాత్ర



మనవడ్ని చూసినాం.. చాలు



'మా లాంటి వాళ్ల కోసం మా మనవడు (వైఎస్ జగన్‌మోహన్ రెడ్డి) ఎండల్లో నడిసొస్తాండాడంటే చూడాలని వచ్చినాం. ఆయన్ను చూసినాం. మా బాగోగులు అడిగినాడు. సొంత బిడ్డలా మాట్లాడినాడు. పెద్దాయన్ను (వైఎస్ రాజశేఖరరెడ్డి)ని దగ్గర నుంచి చూసినట్లుండాది. మా మనవడు అధికారంలోకి రాగానే ముసలోళ్లకంతా నెలకు రూ.2వేల పింఛన్ ఇస్తామన్నాడు. ఊరూరా ఇదే విషయం చెబుతాం. అందరూ దీవిస్తా ఉండాం. మా మనవడు కచ్చితంగా సీఎం అవుతాడు..' అంటూ కురబపల్లెకు చెందిన వృద్ధులు సంతోషం వ్యక్తం చేశారు. ప్రజాసంకల్ప యాత్రలో భాగంగా పుంగనూరు నియోజకవర్గంలోని గాండ్లపల్లె నుంచి పాదయాత్రగా బయలుదేరిన జననేత అక్కడే ఉన్న వృద్ధుల్ని కలిశారు. ఆప్యాయంగా పలకరించి వారి బాగోగులు అడగడంతో వృద్ధులు ఉప్పొంగిపోయారు. – చిత్తూరు అర్బన్

మాఫీ లేదు..పెట్టుబడీ లేదు



సాక్షి, చిత్తూరు : ప్రజా సంకల్ప యాత్రలో భాగంగా శుక్రవారం చిత్తూరు జిల్లా సదుం మండలం గాండ్లపల్లెలో వరి రైతు సుధాకర్‌తో జననేత వైఎస్ జగన్‌మోహన్ రెడ్డి మాట్లాడారు. రైతుతో కలిసి ధాన్యం తూర్పారబట్టారు. అనంతరం అన్నదాత కష్టసుఖాలు అడిగి తెలుసుకున్నారు. ఇంకా ఏం అడిగారంటే..

జగన్: ఈ వరి ధాన్యం ఏ రకం?
రైతు: సోనామసూరి సార్
జగన్: ఎకరాకు ఎంత ఖర్చవుతుంది?
రైతు: రూ.30 వేల వరకు అవుతుందన్నా..
జగన్: ఎంత దిగుబడి వస్తుంది?
రైతు: 25 బస్తాల వరకు..
జగన్: ఖర్చులు పోను ఎంత మిగులుతుంది?
రైతు: ఏం మిగలట్లేదు సార్. 75 కేజీల బస్తా రూ.1000. ఇంకా రూ.5 వేలు చేతి నుంచే పడుతోంది. పాడి ఉండబట్టి ఇల్లు గడుస్తోంది.
జగన్: బ్యాంకులో ఎంత రుణం ఉంది? అప్పు మాఫీ అయ్యిందా?
రైతు : రూ.1లక్ష దాకా అప్పు ఉంది. ఒక్క రూపాయీ మాఫీ కాలేదు సార్. చంద్రబాబు నాయుడు మోసం చేసినాడు. బ్యాంకు నుంచి రెండు రోజులకొక సారి వడ్డీ అయినా కట్టాలని ఫోన్ వస్తా ఉండాది. పెట్టుబడులు చూసుకుందుమా..? అప్పులు కట్టుకుందుమా?. ఆ మహానుభావుడు వైఎస్ రాజశేఖరరెడ్డి ఉన్నపుడు రూ.50 వేల దాకా మాఫీ అయ్యింది
జగన్: పాలలో అయినా మిగులుతోందా?
రైతు: ఆడికాడికి సరిపోతా ఉండాది సార్..
జగన్: పాలు లీటర్‌కు రూ.4 రాయితీ ఇస్తామని హామీ ఇచ్చాం తెలిసిందా?
రైతు: తెలిసింది సార్. బాగుంది. పాలపై రాయితీ ఇస్తే చాలా మంచిది. రైతు భరోసా కింద రూ.12,500 ఇస్తారని కూడా తెలిసింది.


కదిలిన జగన్ సైన్యం


గాండ్లపల్లెలో రైతులు ప్రేమగా చుట్టిన తలపాగాతో జననేత జగన్‌మోహన్‌రెడ్డి


ఆనంద క్షణం..



అదిగదిగో అన్న..




తలపాగా ఇ


నవరత్నాలు తెస్తా : అకా







చెల్లెమ్మ అభివాదం..



జగనన్న అభిమానం..



రాజన్న బిడ్డను చూడాలని..

జనకెరటం : చిత్తూరు జిల్లా పుంగనూరు నియోజకవర్గంలోని సదుంలో జరిగిన బహిరంగ సభకు తరలివచ్చిన అశేష జనం



ఉత్సాహం

గుండె నిండా సంకల్పం..
లక్ష్య సాధనపై పట్టుదల..
ప్రజలతో మమేకమవ్వాలనే బలమైన కాంక్ష..
ఎంచుకున్న మార్గంపై విశ్వాసం..
వెంట అనుసరిస్తున్న వేలాది జనం..

.. ఇవీ వైఎస్సార్‌సీపీ అధినేత..విపక్ష నాయకుడు వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డిని నవ్యోత్సాహంతో పాదయాత్రలో ముందుకు నడిపిస్తున్న అంశాలు.. మొండైన ఆత్మవిశ్వాసంతో అలుపెరుగుని ఆయన అడుగులు రాష్ట్ర చరిత్రను ప్రభావితం చేస్తున్నాయి. ఉదయం తొలి అడుగు పడింది మొదలు చీకటి పడ్డాక బస చేరేవరకూ జనం మధ్యే ప్రస్తానం.. రాజన్న వారసత్వంగా పుణికిపుచ్చుకున్న చెరగని చిరునవ్వు.. సామాన్యుడ్ని అక్కున చేర్చుకునే ప్రేమానురాగం ఈ సంకల్ప సూరీడి విశిష్టతలు. ఇవి చూసే చిత్తూరు జిల్లా పుంగనూరు నియోజకవర్గ పల్లె ప్రజలు తమ నాయకుడొచ్చాడని సంబర పడుతున్నారు.. ప్రేమతో అభిమానాలు కురిపిస్తున్నారు.

Praja Sankalpa Yatra



రైతు బిడ్డగా..



...లా చుట్టాలి..



అధైర్యపడొద్దు అండగా ఉంటా..



...క్కాచెల్లెమ్మలకు భరోసా ఇస్తున్న జననేత



నేనున్నానని : దివ్యాంగుడికి ధైర్యంచెబుతూ..

అభిమానం తోడుగా..



తాత కష్టం వింటున్న మనుమడు

అనురాగ హారతి



గాండ్లపల్లెలో హారతి పడుతున్న అక్కాచెల్లెమ్మలు

ఆత్మీయ సెల్ఫీ



జగనన్నతో సెల్ఫీ తీసుకుంటున్న చెల్లెమ్మ

చిరు కానుక



యాదవ సంఘం నాయకుల కానుక

విన్నపాలు



కందూరు క్రాస్ వద్ద అక్కాచెల్లెమ్మల వినతి

మనువడి ఆప్యాయత



గాండ్లపల్లెలో తాతయ్యను పలకరిస్తూ..

దివ్యమైన భరోసా



సదుంలో దివ్యాంగుడితో మాట్లాడుతూ..

సాక్షి క్లాసిఫైడ్స్

Real Estate

PLOT FOR SALE

■ **RJY** Morampudi DTCP Approved 213 sq. yds. E/F Plot for Sale & Nayapathi Gardens-2 Near GSP Function Hall ✆ 98666 56788 [R-89]

■ **కాకినాడ** to **రాజమండ్రి** ADB రోడ్‌లో పాండవుల మెట్టకు అతి చేరువలో DTCP అప్రూవ్డ్ గేటెడ్ కమ్యూనిటీ వెంచర్ మున్సిపాలిటీ పరిధిలో అతి తక్కువ ధరలో 90% బ్యాంక్ లోన్ సదుపాయం. సెల్: 98665 50609. [R-139]

■ **రాజమండ్రి పరిసర ప్రాంతాలలో** స్థలాలు, ఇళ్ళు, అపార్ట్‌మెంట్ ఫ్లాట్స్, పొలాలు కొనదలచిన / అమ్మదలచిన వారు సంప్ర॥ శ్రీ గోపాల్ – 92466 57576 & 94939 67927. [R-1219]

■ **మంగళగిరి–హాయ్‌ల్యాండ్** వద్ద ఎలక్ట్రానిక్స్ సిటీకి 1 KM, NRI & INT. స్టేడియంకు 5 KM రాజధానికి 2 KMలో 70% లోన్‌తో CRDA Plots ✆ 93948 92988, 88856 63889 [B-835]

■ **సంక్రాంతి భోనాంజ.** చ॥గ॥3999/–లకే DTCP ప్లాట్లు, రాజమండ్రి ఎయిర్ పోర్ట్ వద్ద & రాజానగరంలో వెంటనే ఇంటి నిర్మాణంనకు అన్ని హంగులతో తక్షణ రిజిస్ట్రేషన్‌కు సంక్రాంతి ఆఫర్ ప్లాట్లు. ఆఫర్ పరిమితం, లోన్‌సౌకర్యం కలదు. సం॥ 95422 65844. [R-301]

■ **రాజధానికి అత్యంత దగ్గరలో ఉత్తర వాహినిగా** ప్రవహిస్తున్న కృష్ణానదికి వైకుంఠపురం శ్రీ వేంకటేశ్వరస్వామి దేవాలయానికి అత్యంత సమీపంలో అమరావతి నుండి విజయవాడ వెళ్ళు మెయిన్‌రోడ్‌ను ఆనుకొని పెదమద్దూరులో అత్యంత విలువైన ఓపెన్ ప్లాట్స్ చ.గ.కేవలం రూ. 4,500/– మాత్రమే. సంప్ర: 99599 53069 [G-643]

HOUSE FOR SALE

■ RJY కొంతమూరు కొత్త హైవేకి ఎయిర్ పోర్టు రోడ్‌కి దగ్గర లో 150 గజాల N/F ఇండివిడ్యువల్ బిల్డింగ్ E/F 2 BHK పెంట్ హౌస్ అమ్మకం సం॥9542264333. [C-699284]

TO-LET

■ **రాజమండ్రి దానవాయిపేట** ట్రిప్స్ స్కూల్ ఎదురుగా ఇబ్రహింటవర్స్ 1st ఫ్లోర్ నందు N/F 2BHK E/F 3 BHK అన్ని వసతులతో ఉన్న ఫ్లాట్ కార్ పార్కింగ్‌తో అద్దెకు కలదు. 83412 16762, 98664 33690 [R-980641]

Services

BUSINESS OFFER

■ **నిరుద్యోగులకు శుభవార్త!** మీ సామర్థ్యం మీద మీకు నమ్మకం ఉందా Eazyspot. Com app listings ద్వారా డబ్బు సంపాదించుకునే అవకాశం కొరకు సంప్ర: 9100889946, 9100889947. [H-695590]

■ **ఇండిపెండెంట్ వ్యాపార అవకాశము.** 6 నెలలు ట్రెనింగ్ & సపోర్ట్ ఇవ్వబడును. 18 సం॥ నిండిన స్త్రీ/పు అర్హులు. ఏరియాకి 5గురికి మాత్రమే. అపాయింట్‌మెంట్ కొరకు ✆ 92465 00199, 92900 03219 [B-115]

■ **ప్రవేశం ఉచితం** ఆర్థికంగా, శారీరకంగా మానసికంగా బలహీనులై ఉన్నారా! ఒక్కసారి సెమినార్‌కి రండి ప్రతి మంగళవారం 1 గంటకి S.V.G. Market, RJY. సంప్ర: 9849966766 [C-699317]

GOLD FINANCE

■ **బ్యాంకులు, ఇతర ప్రైవేటు** సంస్థలలో తాకట్టు పెట్టిన బంగారాన్ని మా డబ్బులతో విడిపించి ఈ రోజు మార్కెట్ రేటును బట్టి కొనబడును. క్యారెట్‌నుబట్టి రేటు. Cont: 87121 66616 [R-90]

■ **Gold Netic బంగారం బ్యాంకులో, తాకట్టు** సంస్థలలో ఉన్నది విడిపించి కొత్తబంగారం ధరకు కొనబడును.మరియు గిఫ్ట్‌కూపన్ ద్వారా బహుమతులు గలవు. ✆ 96427 96420, 96427 96421 [O-617701]

■ **బ్యాంకులు / సంస్థల నుండి తాకట్టు** పెట్టిన మీ బంగారాన్ని మా డబ్బుతో విడిపించి మార్కెట్ ధరకు కొనబడును. సంప్రదించండి. ✆ 91606 90477 [B-6127]

■ **బ్యాంకుల లోను ప్రైవేటు సంస్థలలోను** తాకట్టు పెట్టిన బంగారాన్ని విడిపించి కొనబడును. స్పాట్ క్యాష్ నో చార్జేస్. సంప్ర: 8790624566 [C-884000]

■ **బ్యాంకులు / సంస్థల నుండి తాకట్టు** పెట్టిన మీ బంగారాన్ని మా డబ్బుతో విడిపించి మార్కెట్ ధరకు కొనబడును. సంప్రదించండి. ✆ 93460 30358 [B-6126]

AYURVEDIC

■ **శృంగార సమస్య శీఘ్రస్కలనం పలుచని వీర్యం, నరాల** బలహీనత, అంగం వంకర & స్తంభించకపోవడం, ఈ సమస్యల కోసం మా గులికలు, క్రీమ్ & ఆయిల్ లింగవర్ధక యంత్రం ద్వారా పరిష్కారం పొందండి. 7539880120 [W-688271]

WEIGHT LOSS

■ **5 వారాలలో డైట్ లేకుండా 8–10 KG** ల బరువు, చేతులు, తొడలు, పొట్ట సైజు, మలబద్ధకం, గ్యాస్ట్రిక్ ప్రాబ్లం, మోకాళ్ళ నొప్పులు తగ్గుతాయి. ఫోన్: 7207923767. [HA-15094]

లీజుకు కావలెను

■ **Ten Tyres Rockbody 2014-17** Tippers-6, 6 Units 2016-17 Model-5 Tippers Earthwork కి, 200 మిషన్లు లీజుకి కావలెను. సెల్ : 96427 71999, 82971 39999. [R-154]

SAREES

■ **న్యూ ఇయర్, సంక్రాంతి స్పెషల్: కంచి పట్టు,** బెనారస్,ఉప్పాడ,ఇక్కత్, కలకత్తా వర్క్స్, సూరత్ క్యాటలాగ్స్, ఆల్Fancyశారీస్, మ్యానిప్యాక్చరింగ్ రేట్‌కి లభించును. సూరత్, కలకత్తా, బెనారస్,బొంబాయి డైరెక్ట్‌గా Purchase చేయబడును. ఔత్సాహిక మహిళా వ్యాపారవేత్తలు సంప్ర:Sec-bad:7095930991,Hyd. : 91210 17798. E/G ద్వారపూడి :7337530467. [HA-1788]

Education

■ **D.Ed. (2017-19)** batch Regular. A few Seats available. Pz. Cont : K.S. Reddy M.A., M.A., M.Ed., Cell : 99898 02489 [R-857961]

Wanted

■ **శంషాబాద్ ఎయిర్‌పోర్ట్‌లో** ప్రముఖ ఎయిర్ లైన్స్ కంపెని నందు గ్రౌండ్‌స్టాఫ్‌గా పనిచేయుటకు సూపర్‌వైజర్స్, ర్యాంప్ అసిస్టెంట్స్ కావలెను. 91777 61266, 96400 47159 [R-1822]

■ **Polytechnic** (or) Inter చదివి Computer Knowledge ఉన్న రాజమండ్రి ప్రాంతంలో గల అబ్బాయి కావలెను. (Age : 25 సం॥లోపు ఉండాలి)Cont: కళ్యాణి ఇంజనీరింగ్ వర్క్స్, తాడితోట, రాజమండ్రి. 98660 63232. [R-980626]

■ **ప్రయివేట్ బ్యాంకులలో** మరియు ప్రముఖ ఆర్థిక సంస్థలో, ఫైనాన్స్ సెక్టార్‌లో ఉద్యోగ అవకాశములు కలవు. వయస్సు: 18–35 సం॥లు, అర్హత: ఇంటర్ to పి.జి. సెల్: 76599 26030. [R-155]

■ **జిల్లాలో సూర్య కంపెనీ** (Govt.Rgd) ఆఫీస్‌లలో ASM, TL, BM జాబ్ చేయుటకు యువతీ యువకులు కావలెను. Q: 7th, 10th, ITI, డిప్లొమో (P/F). A: 17 to 25. నోఫీజు, రూంఫ్రీ. 95426 24788, 79811 29580. [R-0980640]

■ **ప్రముఖ** SLSP Govt (R) సంస్థ నందు పర్మినెంట్‌గా జాబ్ చేయుటకు 7th, 10th, ITI డిప్లమో P/F చదివి ఖాళీగా ఉన్న వారు కావలెను. Age: 17to26. జీతం: 5to15 వేలు వరకు. నోఫీజు, రూంఫ్రీ. 78938 33149 [R-857699]

■ **ప్రముఖ Ltd కంపెనీలో పనిచేయుటకు సూపర్‌వైజర్లు,** టీంలీడర్స్, ఇన్‌చార్జెస్, హెల్పర్స్, ప్యాకర్స్ కావలెను. ఆకర్షణీయమైన జీతం + రూం+భోజనం ఫ్రీ. Age : 18 to 35 సం॥. PH : 91005 93970,79976 63565. [V- 6164]

■ **డైరెక్ట్ జాయినింగ్** నూతనంగా ప్రారంభించిన కం॥లో టింలీడర్స్, ఇంచార్జిలు, సూపర్‌వైజర్లు, I.T.I హెల్పర్లు కావలెను.జీతం 10,000 పైన + OTఅదనం, +బోనస్ 2 వేలు రూం+మీల్స్ ఫ్రీ Q: 5th టుడిగ్రీ ఆన్‌లైన్ సం॥7095654878. [C-699310]

■ **మీ ఇంటి వద్దనే ఉంటూ చేతి వ్రాత ద్వారా** ప్రతివారం అధిక ఆదాయం, (అందరూ అర్హులే) సంప్రదించండి: మధు సాయి సర్వీసెస్. 7097286317, 7097286312. [H-695931]

■ **పెద్ద వారికి సేవచేయుటకు యువతీ** యువకులు వెంటనే కావలెను. జీతం: 10,000/– ఉచిత భోజనం+ వసతి. ECIL, Hyd. 9502192727, 9000165899. [HA-17107]

■ **Part/Full Time Business Opportunity** for all Mrktg/Rtd/Unemployees/House wifes for a free demo & Training. Phone : 89192 41179, 83746 28425 [V- 6167]

■ **Hyd. లో ప్రముఖ ఓల్డేజ్ హోంలో పనిచేయు**టకు 40సం॥ల లోపు స్త్రీ, పురుషులు కావలెను. జీతం రూ.10వేలు. భోజనం+ వసతి కలదు. @ మల్కాజ్‌గిరి Contact: 9347998198. [H-695856]

■ **JCB చైన్ మిషన్ ఆపరేటర్స్ మరియు 10** టైర్ టిప్పర్ డ్రైవర్స్ కావలెను. మార్క్ ఇంటర్నేషనల్ ప్రైవేట్ లిమిటెడ్, గోపాల్. ఫోన్: 09533227795, 8019141414. [HA-182]

■ **జాబ్ గ్యారెంటి మీ జిల్లాలో** నూతనంగా ప్రారంభించిన కం॥లో సూపర్‌వైజర్లు, టింలీడర్స్, ప్యాకింగ్ బాయ్స్, హెల్పర్లు కావలెను. జీ॥10,000 పైన OT+బోనస్ 2వేలు రూం+మీల్స్ ఫ్రీ సం॥ 9703417043, 8367642170 [C-699302]

■ **కాకినాడ, సర్పవరం జంక్షన్, సూర్య గ్లోబల్** హాస్పటల్ ప్రక్కన ఆరోగ్య మెడికల్స్ నందు పనిచేయుటకు ఫార్మాసిస్ట్ కమ్ సేల్స్‌మెన్ మరియు సీనియర్ సేల్స్‌మెన్స్ కావలెను. ఫోన్ : 0884–2346677. [R-13629]

■ **మీ జిల్లాల్లోని ఏరియాల్లో గల కం॥లకు** సూ॥వైజర్స్, హెల్పర్స్, ప్యాకర్స్, టీమ్‌లీడర్స్ ITI ఆల్‌ట్రేడర్స్ కావలెను. జీతం : 12,600/– OTతో 18000/–,బోనస్ 2500/– రూం+భో॥ ఫ్రీ. ఫోన్ : 99639 80829, 99513 57728. [V- 306]

■ **రాజమండ్రి, విశాఖపట్నం, రేణిగుంట, గన్నవరం,** Hydలలో పనిచేయుటకు సూ॥వైజర్స్, లోడర్స్, లోడింగ్ సూ॥వైజర్స్, హౌస్ కీపర్స్, ట్రాలీ సూ॥వైజర్స్, ఇన్‌చార్జెస్ అర్జెంటుగా కావలెను. జీతం : 12,500 OTతో 18,000/– బోనస్ 2 వేలు రూం+బో॥ఫ్రీ. ఫోన్ : 99894 05910 / 77996 87165. [V- 304]

ప్రజాసమస్యలే సీపీఎం అజెండా



సీపీఎం నూతన కమిటీ సభ్యులు

భద్రాచలం ఎమ్మెల్యే రాజయ్య

కోటగుమ్మం (రాజమహేంద్రవరం): ప్రజాసమస్యలే సీపీఎం అజెండా అని భద్రాచలం ఎమ్మెల్యే సున్నం రాజయ్య అన్నారు. సీపీఎం జిల్లా మహాసభకు హాజరైన ఆయన మాట్లాడుతూ దేశం, రాష్ట్రంలో ప్రజా వ్యతిరేక పాలన సాగుతోందన్నారు. సీపీఎం అధికారంలో ఉన్న రాష్ట్రాల్లో మాత్రమే ఆదర్శ పాలన జరుగుతోందని, బీజేపీ పాలిత రాష్ట్రాల్లో అభివృద్ధి కుంటుపడిందన్నారు.

23 మందితో నూతన కమిటీ ఎన్నిక

సీపీఎం జిల్లా మహాసభల సందర్భంగా శుక్రవారం రాత్రి 23 మందితో జిల్లా కమిటీని ఎన్నుకున్నారు. జిల్లా కార్యదర్శిగా టి.అరుణ్, కార్యదర్శివర్గ సభ్యులుగా ఎస్ఎస్ మూర్తి, టీఎస్ ప్రకాష్, కుంజా సీతారామయ్య, మర్లపాటి నాగేశ్వరరావు, లోతా రాంబాబు ఎన్నికయ్యారు. జిల్లా కమిటీ సభ్యులుగా 18 మందిని ఎన్నుకున్నారు.

పలు తీర్మానాల ఆమోదం

జిల్లా మహాసభల సందర్భంగా పలు తీర్మానాలు ఆమోదించారు. పోలవరం ప్రాజెక్టు కారణంగా నిర్వాసితులవుతున్న గిరిజనులు, గిరిజనేతరులకు పూర్తి పునరావాసం కల్పించిన తర్వాతే ప్రాజెక్టు నిర్మాణం చేపట్టాలని డిమాండ్ చేశారు. 2013 చట్టం ప్రకారం పోలవరం నిర్వాసితులకు పూర్తి పునరావాసం కల్పించాలని, ముంపునకు గురయ్యే వారికి అభివృద్ధి కార్యక్రమాలు మన్యంలో కొనసాగించాలని తీర్మానించారు. 2013 చట్టాన్ని సవరించే చర్యలు ఆపాలని, గతంలో ఎకరానికి రూ. లక్షా 15 వేలు చెల్లించిన రైతులకు 2013 చట్టం ప్రకారం చెల్లించాలని తీర్మానించారు. దళితులపై జరుగుతున్న దాడులు నివారించాలని, మన్యంలో గిరిజన విశ్వ విద్యాలయం ఏర్పాటు చేయాలని, యువతకు ఉపాధి అవకాశాలు కల్పించాలని తీర్మానించారు. అలాగే మద్యాన్ని నియంత్రించాలని, మహిళల సమస్యలను పరిష్కరించాలని, మైనార్టీలపై, దళితులపై జరుగుతున్న దాడులను అరికట్టేందుకు ప్రభుత్వం చర్యలు తీసుకోవాలని మహాసభలో తీర్మానించారు.

జాతీయ స్థాయి పోటీలకు రాష్ట్ర జట్ల పయనం



వాలీబాల్ జట్లకు దుస్తులు అందజేసి అభినందిస్తున్న నాయకులు, కోచ్‌లు

ఉప్పలగుప్తం (అమలాపురం): కర్ణాటకలో ఈనెల 8 నుంచి 12 వరకూ జరిగే జాతీయ స్థాయి వాలీబాల్ పోటీలకు అండర్ –14 రాష్ట్ర జట్ల క్రీడాకారులు శుక్రవారం బయలుదేరారు. రాష్ట్ర జట్లకు ఎంపికైన బాలబాలికలకు గొల్లవిల్లి జెడ్పీ ఉన్నత పాఠశాల క్రీడాప్రాంగణంలో గత నెల 26 నుంచి జనవరి 5 వరకూ సన్నాహక శిబిరం నిర్వహించినట్టు క్రీడా సమాఖ్య జిల్లా కార్యదర్శి పప్పుల శ్రీరామచంద్రమూర్తి తెలిపారు. పోటీలకు వెళ్లే బాల బాలికలకు కిట్లు, క్రీడా దుస్తులు పంపిణీ చేశారు. సర్పంచ్‌ల సమాఖ్య మండల అధ్యక్షుడు అరిగెల నానాజీ అధ్యక్షతన జరిగిన కార్యక్రమంలో జెడ్పీటీసీ సభ్యుడు దేశంశెట్టి వెంకట లక్ష్మీనారాయణ క్రీడా దుస్తులు అందించి, విజయం సాధించాలని ఆకాంక్షించారు. ఎస్ఎంసీ వైస్ చైర్మన్ నందిక శ్రీనివాస్, హెచ్ఎం స్వామిప్రసాద్, కోచ్‌లు ఫణికుమార్, శ్రీనివాస్, సరస్వతి, విజయభాస్కర్ పాల్గొన్నారు. గత అక్టోబరులో గొల్లవిల్లి క్రీడా ప్రాంగణంలో 63వ ఆంధ్రప్రదేశ్ పాఠశాలల క్రీడా సమాఖ్య పోటీల్లో భాగంగా 13 జిల్లాల నుంచి జిల్లాకు 12 మంది బాలురు, 12 మంది బాలికలు హాజరై పోటీల్లో తలపడ్డారు. వీరి నుంచి రాష్ట్ర జట్టును ఎంపిక చేసి శిక్షణ ఇచ్చారు.

పదవ తరగతి పరీక్షలపై సమీక్ష

బాలాజీచెరువు (కాకినాడ సిటీ): జన్మభూమి–మా ఊరు కార్యక్రమంలో శుక్రవారం పీఆర్ బాలుర ఉన్నత పాఠశాలలో విద్యాశాఖ ఆర్‌జేడీ దేవానందరెడ్డి పదవ తరగతి పరీక్షలపై సమీక్ష నిర్వహించారు. 2014 నుండి విద్యాశాఖలో అమలౌతున్న ప్రభుత్వ పథకాలు, విద్యారంగ ప్రగతిని, పదవ తరగతి పరీక్షల్లో తీసుకోవలసిన జాగ్రత్తలు వివరించారు. పాఠశాలల్లో జరుగుతున్న డిజిటల్ తరగతులు, ఆధార్ సీడింగ్, బయోమెట్రిక్, మరుగుదొడ్ల నిర్వహణ, స్వచ్ఛతే సేవ తదితరవాటిపై సమీక్షించారు. కాగా జిల్లాలో ఉన్న ప్రధానోపాధ్యాయులు గ్రేడ్–2, మండల విద్యాశాఖాధికారుల సీనియారిటీ జాబితాలను జిల్లా విద్యాశాఖ వెబ్‌సైట్‌లో ఉంచిన్నట్లు జిల్లా విద్యాశాఖాధికారి అబ్రహాం శుక్రవారం తెలిపారు. అభ్యర్థులకు అభ్యంతరాలు ఏమైనా ఉంటే తన కార్యాలయంలో శనివారం సాయంత్రం 4 గంటల్లోగా సంప్రదించాలని సూచించారు.

ఎస్సీ, ఎస్టీల కోసం తొలిసారిగా జాబ్‌మేళా

రాజరాజనరేంద్రనగర్ (రాజానగరం): ఎస్సీ, ఎస్టీ నిరుద్యోగ యువత కోసం రాష్ట్రంలో ప్రత్యేకంగా జాబ్‌మేళా నిర్వహించడం ఇదే మొదటిసారని ఎస్సీ, ఎస్టీ కమిషన్ చైర్మన్ కారెం శివాజీ అన్నారు. కౌశల్ గోదావరి, ఎస్సీ, ఎస్టీ కమీషన్‌ల ఆధ్వర్యంలో ఆదికవి నన్నయ యూనివర్సిటీలో ఎస్సీ, ఎస్టీ నిరుద్యోగ యువత కోసం జాబ్‌మేళా శుక్రవారం నిర్వహించారు. ఈ సందర్భంగా నిర్వహించిన సమావేశంలో నిరుద్యోగ యువతను ఉద్దేశించి మాట్లాడుతూ ఎస్సీ, ఎస్టీల అభ్యున్నతి కోసం ప్రభుత్వం అనేక కార్యక్రమాలను నిర్వహిస్తోందని, వాటిని సద్వినియోగం చేసుకోవాలన్నారు. ఈ జాబ్ మేళా నిర్వహణలో పూర్తి సహకారం అందించిన నన్నయ వీసీ ఆచార్య ముత్యాలునాయుడు, స్థానిక ఎమ్మెల్యే పెందుర్తి వెంకటేష్‌కు కృతజ్ఞతలు తెలియజేశారు. అందివచ్చిన అవకాశాలను అందిపుచ్చుకునే నేర్పు, ఓర్పు యువతకు ఉండాలని వీసీ, ఎమ్మెల్యేలు పేర్కొన్నారు. ఎస్సీ, ఎస్టీ కమిషన్ డిప్యూటీ డైరెక్టర్ నాన్ రాజ్, వికాస్ సంస్థ డైరెక్టర్ వీఎన్ రావు తదితరులు పాల్గొన్నారు.


సమావేశంలో మాట్లాడుతున్న ఎస్సీ, ఎస్టీ కమిషన్ చైర్మన్ శివాజీ

1175 మంది అభ్యర్థులు హాజరు

నన్నయ యూనివర్సిటీలో నిర్వహించిన ఎస్సీ, ఎస్టీ సామాజిక వర్గాల జాబ్‌మేళాకు పదవ తరగతి నుంచి పీజీ వరకు, ఐటీఐ నుంచి ఎంటెక్ వరకు విద్యార్హతలున్న 1,175 మంది నిరుద్యోగ అభ్యర్థులు హాజరై తమ పేర్లను రిజిస్టర్ చేయించుకున్నారు. ప్రారంభంలో తక్కువగా ఉన్న అభ్యర్థుల సంఖ్య మధ్యాహ్నం 12 గంటలకు పెరగడంతో నిర్వాహకులు ఊపిరి పీల్చుకున్నారు. మణిపాల్ గ్లోబల్ అకాడమీ ఆఫ్ ఐఐటీ, జెన్‌ఫాక్ట్, కాంన్‌సెంట్రిక్స్, మిరాకిల్ సాఫ్ట్‌వేర్ సొల్యూషన్స్, టీసీఎస్, హెచ్‌జీఎస్, హెచ్‌సీఎల్, పరదేశీ సొల్యూషన్స్ వంటి 36 కంపెనీలు వచ్చిన అభ్యర్థులకు ఇంటర్వ్యూలు నిర్వహించి 552 మందిని ఉద్యోగాలకు ఎంపిక చేశాయి.

కల్తీ జరిపితే శాగో మిల్లులు సీజ్

జేసీ మల్లికార్జున్ హెచ్చరిక

పెద్దాపురం: శాగో మిల్లుల వద్ద సగ్గు బియ్యం తయారీలో కల్తీ జరిగితే మిల్లులు సీజ్ చేస్తామని జిల్లా జాయింట్ కలెక్టర్ మల్లికార్జున్ శాగో మిల్లర్లను హెచ్చరించారు. స్థానిక ఆర్డీవో కార్యాలయంలో శుక్రవారం పెద్దాపురం నియోజకవర్గ పరిధిలోని శాగో మిల్లర్లు, రైతులతో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా జేసీ మల్లికార్జున్ మాట్లాడుతూ రైతులకు అన్యాయం జరిగితే సహించేది లేదన్నారు. శాగోదుంప కాకుండా మొక్కజొన్నతో సగ్గుబియ్యం తయారీ చేపట్టి కల్తీకి పాల్పడితే కఠినచర్యలు తప్పవని జేసి హెచ్చరించారు. ఇటీవల వచ్చిన ఫిర్యాదు మేరకు మిల్లులలో తనిఖీలు నిర్వహించామని, సగ్గుబియ్యంపై కల్తీ జరిపిన వారు మళ్లీ అదే చర్యలకు పాల్పడితే క్రిమినల్ కేసులు తప్పవని మిలర్లను జేసి హెచ్చరించారు. అనంతరం రైతులు, మిల్లర్లతో సమీక్ష నిర్వహించగా రైతులు పుట్టా సోమన్నచౌదరి, గుణ్ణం వీరభద్రరావు, పెనుమర్తి బలరామకృష్ణ, రంధి సత్తిబాబు తదితరులు మాట్లాడుతూ సగ్గు బియ్యంకు బదులు, మొక్కజొన్న వాడడం వల్ల శాగో రైతు నష్టాల పాలవుతున్నారన్నారు. ఇప్పటి వరకు పుట్టు ధర చొప్పున ఇచ్చే వారని అలాకాకుండా క్వింటాళ్ల చొప్పున ధర ఇవ్వడంతోపాటు, దుంపను కూడా క్వింటాళ్ల చొప్పున తీసుకోవాలని జేసీని కోరారు. మిల్లర్ల తరపున రాజరాజేశ్వరి శాగో మిల్లు అధినేత, ఏఎంసీ చైర్మన్ ముత్యాల రాజబ్బాయి మాట్లాడుతూ రైతులకు గిట్టుబాటు ధర కల్పించేందుకు సిద్ధంగా ఉన్నామన్నారు. తహసీల్దార్ గోగుల వరహాలయ్య, ఇన్‌చార్జి డీఎస్‌వో కృష్ణారావు, ఫుడ్ ఇన్‌స్పెక్టర్ పాండురంగారావు, మిల్లర్లు ముత్యాల సత్యనారాయణ, మాసిన వెంకట్రావు, రైతులు యంద్రు సత్తిబాబు, మార్ని బొజ్జయ్య, బచ్చుల రాజు పాల్గొన్నారు.


సమావేశంలో మాట్లాడుతున్న జేసీ మల్లికార్జున్

నేడు మంత్రి నారా లోకేశ్ పర్యటన

కాకినాడ రూరల్: పంచాయతీరాజ్, ఐటీ శాఖ మంత్రి నారా లోకేశ్ ఈ నెల 6వ తేదీ శనివారం ఉదయం 9.30 గంటలకు కాకినాడ రోడ్లు భవనాల అతిథిగృహం నుంచి బయలుదేరి 9.45 గంటలకు పి.వెంకటాపురం గ్రామం చేరుకుంటారు. 9.45 గంటలకు సీపీడబ్ల్యూఎస్ తాగునీటి పథకాన్ని ప్రారంభిస్తారు. 10.30 గంటలకు పి.వెంకటాపురం గ్రామం నుంచి బయలుదేరి 10.45 గంటలకు పెద్దాపురం అసెంబ్లీ నియోజకవర్గ పరిధిలోని ఏడీబీ రోడ్డులోని అపర్ణ ఎంటర్‌ప్రైజెస్‌ను ప్రారంభిస్తారు. 11.30 గంటలకు పెద్దాపురం బయలుదేరి గండేపల్లి మండలం నాయకంపల్లి చేరుకుని 11.45 గంటలకు గ్రామంలో రోడ్డు నిర్మాణానికి శంకుస్థాపన చేసి ఆ గ్రామంలో జన్మభూమి- మా ఊరు గ్రామసభలో పాల్గొంటారు. 1.30 గంటలకు నాయకంపల్లి నుంచి బయలుదేరి 1.40 గంటలకు గండేపల్లి మండలం జెడ్ రాగంపేట చేరుకుంటారు. మధ్యాహ్నం 2.30 గంటలకు ప్రత్తిపాడు గ్రామంలో జరిగే జన్మభూమి–మా ఊరు గ్రామసభలో పాల్గొంటారు. సాయంత్రం 5.30 గంటలకు ప్రత్తిపాడు నుంచి బయలుదేరి విశాఖపట్నం వెళతారు.

చేనేత పరిశ్రమపై సర్కార్ నిర్లక్ష్యం

చేనేత కులాల సమాఖ్య అధ్యక్షుడు పంపన

కాకినాడ: చేనేత పరిశ్రమ పట్ల తెలుగుదేశం ప్రభుత్వం నిర్లక్ష్యధోరణితో వ్యవహరిస్తోందని జిల్లా చేనేత కులాల సమాఖ్య అధ్యక్షుడు పంపన రామకృష్ణ విమర్శించారు. డ్రైవర్స్ అసోసియేషన్ భవనంలో శుక్రవారం విలేకరులతో మాట్లాడుతూ వ్యవసాయం తరువాత అతిపెద్ద పరిశ్రమగా ఉన్న చేనేతను పట్టించుకోవడంలేదన్నారు. 20శాతం రిబేటు కల్పిస్తామంటూ ప్రకటన చేసి మూడేళ్ళు గడుస్తున్నా ప్రభుత్వం నుంచి స్పందన లేకపోయిందన్నారు. 2014లో జిల్లాలోని అంగరలో జరిగిన కార్యక్రమంలో 30శాతం రిబేటు ఇస్తామని, చేనేతలకు రుణమాఫీ చేస్తామని ఇచ్చిన హామీలు విస్మరించారన్నారు. ఆప్కో ద్వారా సొసైటీలకు రూ.10 కోట్లు బకాయిలు ఉండిపోయాయని, ఇవి చెల్లించకపోతే వాటి మనుగడ ఎలా సాధ్యమని ప్రశ్నించారు. రాజమహేంద్రవరం ఆప్కో డిపోలో రూ.74లక్షల గోల్‌మాల్ జరిగిందని, కిందిస్థాయి ఉద్యోగిని సస్పెండ్ చేసి చేతులు దులుపుకున్నారని, వాస్తవాలను వెలికితీసేందుకు విచారణ జరపాలని డిమాండ్ చేశారు.

పోలీస్, రెవెన్యూతో వేధింపుల పర్వం

- బాధితులపై ఒత్తిడి చేస్తున్న భూ కబ్జా చేసిన తమ్ముళ్లు
- కలకలం రేపిన 'రూ.9 కోట్లు స్థలంపై కన్ను' కథనం

కాకినాడ: రూ.9 కోట్ల విలువైన స్థలాన్ని కబ్జా చేసేందుకు ప్రయత్నిస్తున్న అధికార పార్టీ నేతలు మరింత పట్టు బిగించారు. బాధితులను ఎలాగైనా లొంగదీసుకునేందుకు పోలీస్, రెవెన్యూ అధికారులను ప్రయోగించారు. బాధితులపై తీవ్ర ఒత్తిడి చేస్తూ ఆ స్థలం నుంచి ఖాళీ చేయించాల్సిందిగా అధికారుల ద్వారా బెదిరింపులకు పాల్పడుతున్నారు. 'రూ.9 కోట్లు స్థలంపై కన్ను' శీర్షికన 'సాక్షి'లో శుక్రవారం వచ్చిన కథనం రాజకీయవర్గాల్లో కలకలం రేపింది. అనేక వర్గాలు బాధితులకు సంఘీభావం ప్రకటించాయి. అయితే టీడీపీ నేతలు మాత్రం ఆ స్థలాన్ని ఎలాగైనా కాజేసేందుకు తమ ప్రయత్నాలను మరింత ముమ్మరం చేశారు. అర్బన్ తహసీల్దార్ వద్దకు శుక్రవారం వెళ్ళిన బాధితులకు అక్కడ కూడా చుక్కెదురైంది. 2011లో బాధితులు కొనుగోలు చేసిన ఆ స్థలం అక్కడిది కాదని, సర్వేనెంబర్ కాకినాడరూరల్‌లో ఉందంటూ బాధితులకు సమాధానం ఇచ్చారు. రూరల్‌కు వెళ్ళి ఆ భూమి ఎక్కడ ఉందో వెతుక్కోవాలంటూ సలహా కూడా ఇచ్చేశారు. పైగా ప్రస్తుతం బాధితులు ఉంటున్న స్థలాన్ని కాకినాడ అర్బన్ ప్రాంతానికి చెందిన కొందరికి పట్టాలు ఇచ్చామని, అందువల్ల లబ్ధిదారులు ఖాళీ చేయించుకుంటున్నారంటూ రెవెన్యూ అధికారుల నుంచి వచ్చిన సమాధానం లబ్ధిదారులను మరింత ఆందోళనకు గురిచేస్తోంది. ఎప్పుడో ఏడేళ్ళ క్రితం కొనుగోలు చేసి ప్రస్తుతం ఆ స్థలం తమ పొజిషన్‌లో ఉంటే వేరొకరికి ఎలా పట్టాలు ఇచ్చారన్న ప్రశ్నకు మాత్రం అధికారుల నుంచి సరైన సమాధానం లేకపోయిందని బాధితులు వాపోతున్నారు. మరోవైపు పోలీసులు కూడా రంగప్రవేశం చేసి లబ్ధిదారులను పోలీస్‌స్టేషన్‌కు పిలిపించి హెచ్చరిస్తున్నారంటూ ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. తమ స్థలాల్లో టెంట్లు వేసి, బ్యానర్లతో ఆందోళన చేస్తున్న తమను వీఆర్వో వచ్చి హెచ్చరికలు జారీ చేసినట్టు బాధితులు 'సాక్షి'కి చెప్పారు. బ్యానర్లు కూడా తొలగించి పట్టుకెళ్ళారని, టెంట్లు తొలగించకపోతే తామే తొలగించాల్సి వస్తుందంటూ వీఆర్వో సత్యనారాయణ హెచ్చరికలు జారీ చేసి వెళ్ళిపోయారన్నారు. బాధితులు తమ గోడును వైఎస్సార్‌సీపీ కాకినాడ పార్లమెంట్ జిల్లా అధ్యక్షుడు, మాజీ ఎమ్మెల్యే కురసాల కన్నబాబు దృష్టికి తీసుకువెళ్ళారు. వెంటనే స్పందించిన కన్నబాబు ఆర్డీవో రఘుబాబు, తహసీల్దార్ బాలసుబ్రహ్మణ్యంతో మాట్లాడారు. బాధితులకు అన్యాయం జరగకపోతే ఏ మాత్రం ఉపేక్షించేదిలేదని, వీరందరికీ అండగా పోరాడతామన్నారు.

గౌహతి సదస్సుకు ఐదుగురు ఉపాధ్యాయులు

బాలాజీచెరువు (కాకినాడ సిటీ): భారతదేశ భిన్నత్వ సంస్కృతి అనే అంశంపై అసోంలోని గౌహతిలో ఈ నెల 8 నుంచి 18వ తేదీ వరకూ జరగనున్న శిక్షణ కార్యక్రమానికి జిల్లాకు చెందిన ఐదుగురు ఉపాధ్యాయులు ఎంపికయ్యారు. జిల్లా విద్యాశాఖాధికారి అబ్రహాం సూచన మేరకూ జిల్లా రిసోర్స్ పర్సన్ కేవీఎస్ఎస్‌ప్రసాద్ సిఫార్సుతో వీరిని ఎంపిక చేశారు. ఎంపికైన వారిలో రాధాకృష్ణ (కైకవోలు), ఎస్.సత్యనారాయణ (వేమవరం,తాళ్లరేవు), బి.అబ్రహాంహెన్స్(కాంద్రకోట), వి.లక్ష్మీనారాయణ(కాత్రవులపల్లి), జి.శ్రీనుభాస్కరరావు (వేట్లపాలెం) ఉన్నారు.

ఆర్థిక అక్షరాస్యత పెరగాలి

నాబార్డ్ డీజీఎం పీవీఎల్ఎన్ఎస్ సాయిప్రసాద్

రామచంద్రపురం రూరల్: దేశం నగదు రహిత లావాదేవీల దిశగా ప్రయాణిస్తున్న నేపథ్యంలో ప్రజల్లో ఆర్థిక అక్షరాస్యత పెరగాల్సిన అవసరం ఉందని నాబార్డ్ డీజీఎం పీవీఎల్ఎన్ఎస్ సాయిప్రసాద్ అన్నారు. మండలంలోని చోడవరంలో జిల్లా సహకార కేంద్ర బ్యాంకు ఆధ్వర్యంలో జరిగిన ఆర్థిక అక్షరాస్యత–అవగాహన కార్యక్రమంలో ఆయన పాల్గొని మాట్లాడారు. రామచంద్రపురంలోని డీసీసీబీ బ్యాంకు ఆవరణలో ఏర్పాటు చేసిన ఆర్థిక అక్షరాస్యతా కేంద్రం ద్వారా అన్ని బ్యాంకులకు సంబంధించిన కార్యక్రమాల పట్ల తెలుసుకోవచ్చని సూచించారు. నాబార్డ్ డీడీఎం డాక్టర్ కేవీఎస్ ప్రసాదు మాట్లాడుతూ ఏటీఎం కార్డులను ఉపయోగించడంలో జాగ్రత్తలు పాటించాలని కోరారు. నాబార్డు కౌన్సిలర్ బాలాత్రిపుర సుందరి మాట్లాడుతూ చిన్న పిల్లలకు కూడా బ్యాంకుల్లో ఖాతాలు తెరచి వారికి పొదుపు నేర్పాలన్నారు. కార్యక్రమంలో డీసీసీబీ కాకినాడ డీజీఎం బి.కృష్ణమూర్తి, డీసీసీబీ రామచంద్రపురం శాఖ మేనేజర్ ఎస్.శ్రీనివాస్, సూపర్‌వైజర్ జి. రామారావు, కె.గంగవరం, ద్రాక్షారామ శాఖల సూపర్‌వైజర్ ఆర్.వెంకటేశ్వరరావు, గ్రామంలోని డ్వాక్రా సంఘాల సభ్యులు, రైతులు, వ్యాపారులు పాల్గొన్నారు.


చోడవరంలో అవగాహన సదస్సులో మాట్లాడుతున్న నాబార్డ్ డీజీఎం సాయిప్రసాద్

సీఎం వైఖరి దారుణం

- మత్స్యకార నాయకులను అవమానిస్తారా?
- పుదుచ్చేరి ఆరోగ్యశాఖామంత్రి మల్లాడి

యానాం: విశాఖపట్నంలో మత్స్యకారులను ఎస్టీజాబితాలో చేర్చాలంటూ కలవడానికి వెళ్లిన మత్స్యకార నాయకులపై ముఖ్యమంత్రి అసభ్యంగా మాట్లాడి దూషించిన వైఖరిని తీవ్రంగా ఖండిస్తున్నట్లు పుదుచ్చేరి ఆరోగ్యశాఖామంత్రి మల్లాడి కృష్ణారావు పేర్కొన్నారు. శుక్రవారం ఆయన 'సాక్షి'తో మాట్లాడారు. గతంలో అనేకసార్లు మత్స్యకారులను ఎస్టీ జాబితాలో చేర్చుతానంటూ బహిరంగ ప్రకటనలు చేశారని, అదే విధంగా గత అసెంబ్లీ ఎన్నికల మేనిఫెస్టోలో కూడా చేర్చారని అయితే దానిపై అప్పటి నుంచి ఏ ప్రయత్నం చేయలేదని అన్నారు. అసెంబ్లీలో తీర్మానం సైతం చేయలేదని, కేంద్ర ప్రభుత్వానికి పంపలేదని అన్నారు. ఈ నేపథ్యంలో ప్రపంచ మత్స్యకార సదస్సుకు వచ్చిన చంద్రబాబుకు స్థానిక నాయకులు ఈ సమస్యపై విన్నవించారని అన్నారు. అదేవిధంగా నిరాహార దీక్షలు సైతం చేస్తున్నారని అన్నారు. అయితే శుక్రవారం మత్స్యకారులును ఎస్టీజాబితాలో చేర్చాలంటూ పోర్టు గెస్ట్‌హౌస్‌లో సీఎంను కలవడానికి మంత్రి గంటా శ్రీనివాసరావుతో కలిసి వెళ్లిన మత్స్యకార నాయకులు గణేష్ తదితరులపై అవమానకర రీతిలో అసభ్యంగా మాట్లాడటం దారుణమని అన్నారు. ఎస్టీజాబితాలో మత్స్యకారులను చేరుస్తామని హామీ ఇచ్చి తీరా ముఖ్యమంత్రి స్థాయి నేత ఈ విధంగా వ్యవహరించడం దారుణమని అన్నారు.

డీసీసీబీలో ముగిసిన ఇంటర్వ్యూలు

బోట్‌క్లబ్ (కాకినాడ సిటీ): నాలుగు రోజులుగా జిల్లా సహకార బ్యాంకులో స్టాఫ్ అసిస్టెంట్, అసిస్టెంట్ మేనేజర్ల కోసం నిర్వహించిన ఇంటర్వ్యూలు శుక్రవారంతో ముగిశాయి. మూడు నెలలు క్రితం డీసీసీబీ బ్రాంచ్‌లో ఖాళీలు భర్తీ చేసేందుకు నిర్వహించిన రాత పరీక్షలో అర్హత సాధించిన అభ్యర్థులకు ఇంటర్వ్యూలు వరుపుల రాజా, డీసీసీబీ వైస్ చైర్మన్ దున్నా జనార్ధనరావు, డీసీసీబీ సీఈవో మంచాల ధర్మారావు, నాబార్డు ప్రతినిధి జయశంకర్ ఆధ్వర్యంలో నిర్వహించారు. నాలుగు రోజులుగా నిర్వహించిన ఇంటర్వ్యూలకు 440 మంది హాజరకావాల్సి ఉండగా 27 మంది హాజరు కాలేదు. డీసీసీబీ సిబ్బంది తొలుత ఇంటర్వ్యూకు వచ్చిన అభ్యర్థుల విద్యార్హత సర్టిఫికెట్లు పరిశీలించారు. ఇంటర్వ్యూకు వచ్చిన అభ్యర్థులు, వారి కుటుంబ సభ్యులు డీసీసీబీ కార్యాలయానికి రావడంతో ఆ ప్రాంతం జనసందోహంగా మారింది.

8న మంత్రి కామినేని శ్రీనివాస్ పర్యటన

కాకినాడ రూరల్: రాష్ట్ర వైద్య, ఆరోగ్య కుటుంబ సంక్షేమశాఖ మంత్రి కామినేని శ్రీనివాస్ ఈ నెల 8 వ తేదీ విశాఖపట్నం నుంచి ఉదయం 6 గంటలకు బయలుదేరి 8 గంటలకు రావులపాలెం తమలంపూడి రామకృష్ణారెడ్డి గృహానికి చేరుకుని అల్పాహారం అనంతరం 9 గంటలకు జొన్నాడ గ్రామంలో పింగళ వెంకయ్య విగ్రహం నిర్మాణానికి శంకుస్థాపన చేస్తారు. 9.15 గంటలకు జొన్నాడ నుంచి బయలుదేరి కాకినాడ చేరుకుని మెడికల్ కాలేజీకి వెళ్లారు. 10.15 గంటలకు కాకినాడ మెడికల్ కాలేజ్ గ్రౌండ్‌లో జరిగే స్వామి వివేకానంద జయంత్యుత్సవాల్లో పాల్గొంటారు. మధ్యాహ్నం ఒంటిగంటకు కాకినాడ నుంచి బయలుదేరి రాజమహేంద్రవరం చేరుకుని విమానంలో హైదరాబాద్ వెళతారు.

వాహనాలకు 10న వేలం

రాజమహేంద్రవరం సిటీ: రవాణాశాఖ తనిఖీల్లో సీజ్ చేసిన వాహనాలను ఈనెల 10వ తేదీన గోకవరం, రాజమహేంద్రవరాల్లో వేలం నిర్వహించనున్నట్లు ప్రాంతీయ రవాణాశాఖాధికారి సిరి ఆనంద్ తెలిపారు. ఉదయం 10.30 గంటలకు రాజమహేంద్రవరం, మధ్యాహ్నం 3 గంటలకు గోకవరంలో వేలం జరుగుతుందన్నారు.

వివాహిత అదృశ్యం

రాజమహేంద్రవరం క్రైం: గోరక్షణపేటకు చెందిన ఉల్లంపర్తి రాణి ఈ నెల ఒకటో తేదీ రాత్రి గోరక్షణ పేటలోని లూథరన్ చర్చికు వెళ్లి తిరిగి ఇంటికి రాలేదు. ఈ మేరకు ఆమె భర్త రమేష్ వన్‌టౌన్ పోలీసులకు ఫిర్యాదు చేశారు. పోలీసులు కేసు నమోదు చేశారు.

ఆక్రమణదారులపై చర్యలు తీసుకోవాలి

దానవాయిపేట: రోడ్ల ఆక్రమణకు పాల్పడుతున్న వారిపై చర్యలు తీసుకోవాలని ఏపీ బీసీ యువజన విభాగం జిల్లా అధ్యక్షుడు దాస్యం ప్రసాద్ అన్నారు. ఈ మేరకు బీసీ యువజన విభాగం సభ్యులతో కలిసి శుక్రవారం ఆయన కమిషనర్ విజయరామరాజుకు వినతిపత్రం సమర్పించారు. మెయిన్ రోడ్డు, కోటగుమ్మం సెంటర్‌లోని వ్యాపార సంస్థలు రోడ్డుపైనే బోర్డులు ఏర్పాటు చేస్తున్నాయన్నారు.

జన్మభూమిపై అవగాహన

రాజమహేంద్రవరం కల్చరల్: శ్రీమతి కందుకూరి రాజ్యలక్ష్మి మహిళా కళాశాల జాతీయ సేవాపథకం అధికారులు, వలంటీర్లు శుక్రవారం జన్మభూమి కార్యక్రమం నిర్వహించారు. కోర్లమ్మపేటలోని కుసుమ ధర్మన్న కమ్యూనిటీ హాలులో సమావేశం నిర్వహించి ప్రజల సమస్యలు అడిగి తెలుసుకున్నారు. అనంతరం సాయంత్రం నిర్వహించిన ర్యాలీలో కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ పి.పద్మిని పాల్గొని జన్మభూమి లక్ష్యాలను వివరించారు.

డిజిటల్ విద్యకు ఓఎన్‌జీసీ ప్రోత్సాహం

ఆల్కాట్‌తోట (రాజమహేంద్రవరం రూరల్):

డిజిటల్ విద్యను ఓఎన్‌జీసీ ప్రోత్సహిస్తోందని, దానిలో భాగంగా రాజమహేంద్రవరంలోని రైల్వే స్కూల్ డిజిటల్ పాఠశాల ఏర్పాటుకు తమ సంస్థ మద్దతు ఇస్తోందని రాజమహేంద్రవరం అసెట్ ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్, అసెట్ మేనేజర్ డీఎంఆర్ శేఖర్ అన్నారు. శుక్రవారం సాయంత్రం ఓఎన్‌జీసీ సీఎస్ఆర్ నిధులు సుమారు రూ.మూడు లక్షలతో పది కంప్యూటర్లు, ఇతర పరికరాలతో రూపొందించిన కంప్యూటర్ ల్యాబ్‌ను ఎంపీ మురళీ మోహన్ ప్రారంభించారు. ఆయన మాట్లాడుతూ ప్రైవేటు, కార్పొరేట్ విద్యాసంస్థలతో పోటీపడడానికి ప్రభుత్వ పాఠశాలలకు మద్దతుగా రైల్వే స్కూల్లో కంప్యూటర్ ల్యాబ్ ఏర్పాటుకు ఓఎన్‌జీసీకి సిఫారసు చేశామన్నారు. స్కూలును సమర్థంగా నిర్వహిస్తున్న రైల్వే స్కూలు అధ్యాపకులను, రైల్వే సిబ్బందిని అభినందించారు. ఓఎన్‌జీసీ ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్ డీఎంఆర్ శేఖర్, స్కూలు అధ్యాపకులు పాల్గొన్నారు.



ప్రారంభోత్సవం అనంతరం కంప్యూటర్ ల్యాబ్‌ను పరిశీలిస్తున్న ఎంపీ మురళీమోహన్, ఓఎన్‌జీసీ ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్ డీఎంఆర్ శేఖర్

రైల్వే కర్ర వంతెన నిర్మాణ పనులు చేపట్టాలి



తాడితోట: అన్నపూర్ణమ్మగేటు సమీపంలోని రైల్వే కర్రవంతెన పనులను వెంటనే చేపట్టాలని 31వ డివిజన్ కార్పొరేటర్ మజ్జి నూకరత్నం, బీసీ సంఘం నగర అధ్యక్షుడు మజ్జి అప్పారావు శుక్రవారం దక్షిణ మధ్య రైల్వే జనరల్ మేనేజర్ వినోద్ కుమార్ యాదవ్‌కు వినతిపత్రం సమర్పించారు. రాజమహేంద్రవరం రైల్వేస్టేషన్‌లో జీఎంను కలిశారు. 30, 31 డివిజన్లకు అనుసంధానంగా ఉన్న కర్రవంతెనను తొలగించి ఏడాదికిపైగా అయ్యిందన్నారు.

వినతిపత్రం ఇస్తున్న కార్పొరేటర్ మజ్జి నూకరత్నం, అప్పారావు

ప్రతిభా పాటవాలు పెంచుకోవాలి

కోటగుమ్మం: విద్యార్థులు ప్రతిభాపాటవాలను పెంపొందించుకోవాలని వైఎస్సార్ సీపీ డిప్యూటీ ఫ్లోర్ లీడర్ గుత్తుల మురళీధరరావు అన్నారు. జన్మభూమి - మా ఊరు కార్యక్రమంలో భాగంగా శుక్రవారం గైట్ ఇంజినీరింగ్ కళాశాల ఎన్ఎస్ఎస్ విభాగం ఆధ్వర్యంలో 50వ డివిజన్‌లో విద్య-వికాసం నిర్వహించారు. అనంతరం వివిధ పోటీల్లోని విజేతలకు బహుమతులు అందజేశారు. జేఎన్‌టీయూకే ఓఎస్‌డీ కేవీ రమణ, గైట్ కళాశాల ఎన్ఎస్ఎస్ ప్రోగ్రాం ఆఫీసర్ డాక్టర్ ఎంవీ సుబ్బారావు తదితరులు పాల్గొన్నారు.



విద్యార్థులకు బహుమతులు అందజేస్తున్న దృశ్యం

ట్రిపుల్ తలాఖ్ బిల్లు చట్టవిరుద్ధం

రాజమహేంద్రవరం కల్చరల్: భారత రాజ్యాంగానికి, ఇస్లామీ షరియత్‌కు ట్రిపుల్ తలాఖ్ బిల్లు విరుద్ధమని రాజమండ్రి ముస్లిం పర్సనల్ లా పరిరక్షణ సమితి ప్రతినిధులు అన్నారు. సమితి ప్రతినిధులు జనాబ్ ముస్తఫా షరీఫ్ సాహెబ్, ఖాదర్ సాహెబ్, హిమాయుద్దీన్ సాహెబ్, అన్సర్ సాహెబ్, జరీనా బేగం, సయూదాబేగం, నగీన బేగం, హబీబా బేగం తదితరులు శుక్రవారం ఈ మేరకు ప్రకటన విడుదల చేశారు. ఈ బిల్లు ప్రకారం మూడుమార్లు తలాఖ్ చెప్పిన వ్యక్తికి జైలు శిక్ష, జరిమానాలు విధింపబడతాయన్నారు. బిల్లులో 5వ అధికరణం ప్రకారం ఇలా తలాఖ్ చెప్పిన వ్యక్తి భార్యాపిల్లల పోషణకు బాధ్యుడని తెలిపారన్నారు. జైలులో ఉన్న వ్యక్తి భార్యాపిల్లలను ఎలా పోషించగలడని ప్రశ్నించారు.

గొప్పలు చెప్పకోవడానికే జన్మభూమి సభలు

రాజమహేంద్రవరం సిటీ: టీడీపీ ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక రేషన్ షాపుల్లో బియ్యం తప్ప మిగిలిన సరుకులు ఇవ్వడం లేదు. గత ప్రభుత్వం ఇచ్చిన వాటిని కూడా తొలగించేశారు. అయితే ప్రస్తుతం జన్మభూమి సభల్లో 'త్వరలో పంచదార ఇస్తున్నాం, కిరోసిన్ ఇస్తున్నాం' అంటూ ఆ పార్టీ నాయకులు ప్రకటనలు చేస్తున్నారు. వాటిని తొలగించింది మీరేదా ఇందులో గొప్పేముందని ప్రజలు విస్తుపోతున్నారు. శుక్రవారం నగరంలోని 34, 35, 36, 37, 38, 39, 40, 41 డివిజన్లలో జన్మభూమి సభలు నిర్వహించారు. రేషన్ షాపుల్లో పంచదార ఇస్తున్నామంటూ ఎమ్మెల్సీ ఆదిరెడ్డి అప్పారావు చేస్తున్న ప్రకటనలు నవ్వుతెప్పిస్తున్నాయి. కాగా, రక్షితనీటిని రెండుపూటలా ఏర్పాటు చేయాలని పలువురు మేయర్ రజనీశేషసాయి దృష్టికి తీసుకుని వచ్చారు. కార్యక్రమాల్లో కమిషనర్ విజయరామరాజు, గుడా చైర్మన్ గన్ని కృష్ణ, యర్రా వేణు కార్పొరేటర్లు పాల్గొన్నారు.

టీచర్స్ ఒలింపిక్స్ లోగో ఆవిష్కరణ

రాజమహేంద్రవరం సిటీ: ఉపాధ్యాయుల్లో సృజనాత్మకతను వెలికితీసే కవితల పోటీలు, సాంస్కృతిక కార్యక్రమాలు నిర్వహించేందుకు ఈ నెల 12,13 తేదీల్లో జరిగే టీచర్స్ ఒలింపిక్స్ లోగోను కమిషనర్ విజయరామరాజు శుక్రవారం ఆవిష్కరించారు. ఆయన మాట్లాడుతూ ఉపాధ్యాయులకు క్రీడలు ఏర్పాటు చేయడం అభినందనీయమన్నారు.

రేపటినుంచి 'పోలవరం' సాధనకు పాదయాత్ర



సమావేశంలో మాట్లాడుతున్న కాంగ్రెస్ నాయకులు

రాజమహేంద్రవరం సిటీ: పోలవరం ప్రాజెక్టు సత్వర నిర్మాణం కోసం రైతుల భాగస్వామ్యంతో ఈ నెల ఏడో తేదీ నుంచి కాంగ్రెస్ చేపట్టిన మహాపాదయాత్రను జయప్రదం చేయాలని డీసీసీ అధ్యక్షుడు పంతం నానాజీ, మాజీ ఎమ్మెల్సీ గిడుగు రుద్రరాజు పిలుపు నిచ్చారు. శుక్రవారం రాజమహేంద్రవరం ప్రియాంక గార్డెన్స్‌లో విలేకరుల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ ఆదివారం ఉదయం 9 గంటలకు ధవళేశ్వరంలో కాటన్ మహాశయుని విగ్రహానికి పూలమాల వేసి పాదయాత్రను పాండిచ్చేరి సీఎం నారాయణ స్వామి ప్రారంభిస్తారన్నారు. పీసీసీ అధ్యక్షుడు ఎన్.రఘువీరారెడ్డి, రాజ్యసభ సభ్యులు కేవీపీ రామచంద్రరావు, మాజీమంత్రి పల్లంరాజులతో పాటు రాష్ట్ర స్థాయి కాంగ్రెస్ నాయకులు పాల్గొంటారన్నారు. ఆరోజు మధ్యాహ్నం కోటిపల్లి బస్టాండ్ చేరుకుని రోడ్ కమ్ రైల్వే బ్రిడ్జి మీదుగా కొవ్వూరు చేరుకుని రాత్రి అక్కడ బసచేస్తారన్నారు. 8వ తేదీ కొవ్వూరు నుంచి బయలు దేరిన కాపవరంలో సమావేశం నిర్వహిస్తామన్నారు. రాత్రికి బల్లిపాడులో బసచేస్తారన్నారు. 9వ తేదీ బల్లిపాడు నుంచి పాదయాత్రగా వెళ్లి పట్టిసీమ వద్ద రాత్రి బస చేస్తారన్నారు. 10వ తేదీ పోలవరం చేరుకుని సామూహిక సత్యాగ్రహదీక్ష చేపట్టనున్నట్లు తెలిపారు. సమావేశంలో పీసీసీ కార్యదర్శి ఎస్ఎన్ రాజా, రూరల్, సిటీ ఇన్‌చార్జులు రాయుడు రాజవల్లి, ఎన్‌వీ శ్రీనివాస్, కార్పొరేటర్ రాయుడు సతీష్, కాంగ్రెస్ నాయకులు మార్టిన్ లూథర్, ముళ్ల మాధవ్ బాలేపల్లి మురళీధర్ పాల్గొన్నారు.

తిరుమల విద్యార్థుల ప్రతిభ



విష్ణువివేక్



శివమాధవ్



హర్షయోగానందభారతి



శ్రీలక్ష్మి



డింపుల్

రాజమహేంద్రవరం రూరల్: అసోసియేషన్ ఫర్ ఇంప్రూవ్‌మెంట్ ఆఫ్ మేథ్స్ ఎడ్యుకేషన్ రాష్ట్రస్థాయిలో నిర్వహించిన మేథ్స్ స్కాలర్‌షిప్ ఎలిజిబిలిటీ టెస్ట్ -2017లో తిరుమల ఇంగ్లిషు మీడియం హైస్కూలు ఉత్తమ ఫలితాలు సాధించినట్టు తిరుమల విద్యాసంస్థల చైర్మన్ నున్న తిరుమలరావు తెలిపారు. తొమ్మిదో తరగతి విద్యార్థులు సీహెచ్ విష్ణువివేక్, సీహెచ్ శివమాధవ్, ఏడో తరగతి విద్యార్థి ఎం.హర్షయోగానంద భారతి రాష్ట్రస్థాయి ఒకటో ర్యాంకును, పదోతరగతి విద్యార్థిని పి.శ్రీలక్ష్మి, ఎనిమిదో తరగతి విద్యార్థి జి.డింపుల్ రాష్ట్రస్థాయి రెండోర్యాంకును సాధించారన్నారు. ఆ విద్యార్థులను నున్న తిరుమలరావు, అకడమిక్ డైరెక్టర్ జి.సతీష్‌బాబు అభినందించారు.

తాటాకుపాక దగ్ధం

తాడితోట: తాటాకుపాక దగ్ధమైన సంఘటన గురువారం అర్ధరాత్రి చోటుచేసుకుంది. అగ్నిమాపక శాఖ అధికారి పార్థసారధి తెలిపిన వివరాల ప్రకారం.. వీఎల్ పురం రైతుబజార్ వద్ద రంగాపు గణేష్ అనే వ్యక్తి పాకలో కార్ఖానా నిర్వహిస్తున్నాడు. గురువారం రాత్రి గుర్తు తెలియని వ్యక్తులు పాకను నిప్పు అంటించి పరారయ్యారు. ప్రమాదంలో పాకలో ని వస్తువులన్నీ కాలిబూడిదయ్యాయి. అగ్నిమాపక సిబ్బంది మంట లను అదుపు చేశారు. రూ.లక్ష వరకూ ఆస్తి నష్టం సంభవించింది.

'చుక్కలనే పూవులతో పెద్ద చెట్టులాగా కనిపిస్తోంది ఆకాశం'



గంగనపల్లె వెంకటరమణ
స్కూల్ అసిస్టెంట్ (తెలుగు),
జెడ్‌పీహెచ్‌ఎస్, పి.వి.జి. పల్లె,
పుల్లంపేట, వైఎస్ఆర్ కడప జిల్లా

4. వెన్నెల

సామర్థ్యం: 1. అవగాహన- ప్రతిస్పందన

♦ కింది పద్యాలకు ప్రతిపదార్థాలు రాయండి. *4 మార్కులు*

సూచనలు:

1. అన్వయక్రమాన్ని పాటిస్తూ, క్రియా పదంతో ముగించినందుకు 1 మార్కు.
2. అన్ని పదాలకు సరైన అర్థాలు రాసినందుకు (సంధి పదాలను విడదీసి రాయాలి) 3 మార్కులు.

**1. సురుచిర తారకా కుసుమ శోభి నభోంగణభూమిc గాలమ
న్గరువపు సూత్రధారి జతనంబున దిక్పతికోటి ముందటన్
సరసముగా నటింపcగ నిశాసతి కెత్తిన క్రొత్తతోcపుc బెం
దెర యన నొప్పె సాంధ్య నవదీధితి పశ్చిమ దిక్తటంబునన్**

ప్రతిపదార్థం:

సురుచిర = చాలా అందమైన
తారకా = చుక్కలనే; కుసుమ = పూల చేత
శోభి = అలంకరించిన
నభః + అంగణ భూమిన్ = ఆకాశమనే రంగస్థలం (వేదిక)పై
కాలము + అన్ = కాలమనే
గరువపు = గొప్ప;
సూత్రధారి = సూత్రధారి (దర్శకుడు)
జతనంబున = ప్రయత్న పూర్వకంగా
దిక్పతి కోటి = దిక్పాలకుల సమూహం
ముందటన్ = ముందు (ఎదుట)
సరసముగా = చక్కగా (యుక్తంగా)
నటింపగ = నాట్యం చేయడానికి సిద్ధపడిన
నిశాసతికి = రాత్రి అనే స్త్రీకి
ఎత్తిన = నిలిపిన (పట్టిన)
క్రొత్త = కొత్తదైన; తోcపున్ = ఎఱ్ఱని
పెన్ + తెర = పెద్ద తెర; అనన్ = అన్నట్లుగా
పశ్చిమ దిక్ + తటంబునన్ = పడమటి తీరంలోని (పడమటి దిక్కున)
సాంధ్య = సంధ్యకు సంబంధించిన (సంధ్యాకాలపు)
నవ దీధితి = కొత్త వెలుగు
ఒప్పెన్ = ప్రకాశించింది

♦ **కింది పద్యాలను పాదభంగం లేకుండా పూరించి, భావాలను రాయండి.** *4 మార్కులు*

సూచనలు:

1. పాదభంగం లేకుండా పద్యాన్ని పూరించినందుకు (4 × ½) 2 మార్కులు.
2. సరైన భావం రాసినందుకు 2 మార్కులు మొత్తం.

1. 'దెసలను కొమ్మ లొయ్య .... సముత్సుకాకృతిన్' అనే పద్యాన్ని పూరించి, భావాన్ని రాయండి.

పద్యం:

**దెసలను కొమ్మ లొయ్య నతిదీర్ఘములైన కరంబులన్ బ్రియం
బెసcగcగ నూcది నిక్కి రజనీశ్వరుc డున్నతలీలc బేర్చు నా
కస మను పేరి భూరుహము కాంత నిరంతర తారకా లస
త్కుసుమ చయంబు గోయుటకొకో యనc బ్రాcకె
సముత్సుకాకృతిన్**

భావం: దిక్కులనే కొమ్మలతో, ప్రకాశించే చుక్కలనే పూవులతో పెద్ద చెట్టులాగా కనిపిస్తోంది ఆకాశం. తన పొడవైన చేతులతో ఆ పూవులను అందుకునేందుకా అన్నట్లు చంద్రుడు మిక్కిలి ఉత్సాహంతో విజృంభించాడని ఎఱ్ఱన వర్ణించాడు.

సామర్థ్యం : 2. వ్యక్తీకరణ (స్వీయ రచన)

♦ లఘు సమాధాన ప్రశ్నలు. *2 మార్కులు*

1. **వెన్నెల పాఠ్యాంశాన్ని రచించిన కవి గురించి రాయండి.**
కవి: ఎఱ్ఱా ప్రెగ్గడ (ఎఱ్ఱన) **కాలం:** 14వ శతాబ్దం
రచనలు: భారతంలో అరణ్య పర్వ శేషం, హరివంశం, నృసింహపురాణం,రామాయణం మొదలైనవి.
బిరుదులు: శంభుదాసుడు, ప్రబంధ పరమేశ్వరుడు
శైలి: ఎఱ్ఱన రచనలో వర్ణనలు అధికంగా ఉంటాయి. తరువాతి కాలంలోని కవుల వర్ణనకు ఎఱ్ఱన వర్ణనలే ప్రేరణనిచ్చాయి.
ఇతర విషయాలు: కవిత్రయంలో మూడవవాడు ఎఱ్ఱన. ఈయన గురువు శంకరస్వామి. తల్లిదండ్రులు పోతమాంబిక, సూరనార్యులు. ఎఱ్ఱన అద్దంకిని రాజధానిగా చేసుకొని పాలించిన ప్రోలయ వేమారెడ్డి ఆస్థాన కవి.

2. **వెన్నెల పాఠ్యాంశ నేపథ్యాన్ని రాయండి.**
హిరణ్యకశిపుడు వనవిహారం చేసిన సందర్భంలో వసంత రుతువును, సాయం సమయాన్ని, చంద్రోదయాన్ని ఎఱ్ఱన వర్ణించాడు. రోజంతా తీవ్రమైన ఎండను ప్రసరింపజేసిన సూర్యుడు ఇంకా ఉష్ణ తాపాన్ని పెంచితే అసుర నాయకుడైన హిరణ్యకశిపుడు సహింపడేమో అన్నట్లు నెమ్మదిగా పక్కకు తొలగిపోయాడు. ఆ తర్వాత ప్రకృతిలో వచ్చిన మార్పులను వర్ణించడమే ఈ పాఠ్యాంశ నేపథ్యం.

3. **కావ్య ప్రక్రియను గురించి రాయండి.**
ఎఱ్ఱన రచించిన 'వెన్నెల' పాఠ్యాంశం కావ్య ప్రక్రియకు చెందింది. ప్రాచీన తెలుగు సాహిత్య ప్రక్రియల్లో కావ్య ప్రక్రియ ఒకటి. ఇందులో వర్ణనలు ఎక్కువగా ఉంటాయి. కావ్యాల్లో శృంగార, భక్తి, వీర రసాలకు, కథాకథనానికి ప్రాధాన్యం ఉంటుంది. నృసింహ పురాణం, హరివంశం మొదలైనవి ఎఱ్ఱన కావ్యాలు.

4. **వెన్నెలను వర్ణించడానికి కవి ఏయే అంశాలను ఎన్నుకున్నాడో తెల్పండి.**
కవిత్రయంలో మూడవ వాడు ఎఱ్ఱన. ఈయన తన నృసింహపురాణంలో వెన్నెలను ఎంతో రమణీయంగా వర్ణించాడు. వెన్నెల తెల్లగా ఉంటుంది. కాబట్టి ధవళ వర్ణాన్ని సూచించే పాలసముద్రం, ప్రకాశిస్తున్న చంద్ర బింబం, సరస్సులో విచ్చుకున్న కలువపూలు, చంద్ర కాంత శిలలు, అందమైన స్త్రీల చిరునవ్వుల కాంతి అనే అంశాలను ఎన్నుకొని కవి వెన్నెలను వర్ణించాడు.

5. **'కాటుక గ్రుక్కినట్టి కరవటంబన జగదండఖండ మమరె' ఈ మాటలు కవి ఏ సందర్భంలో పేర్కొన్నాడో వివరించండి.**
సాయం సంధ్యా సమయంలో ఆకాశంలో దట్టంగా వ్యాపించిన చీకటిని వర్ణిస్తున్న సందర్భంలో కవి ఎఱ్ఱన పలికిన మాటలివి. అధికమైన చీకటి కారణంగా కంటికి ఏమీ కనిపించడం లేదు. ఇది ఎట్లా ఉందంటే దిక్కులు, ఆకాశం, భూమి ఒకదానిలో ఒకటి కలిసిపోయి, బాగా కాటుక నింపిన భరిణె (కరవటంబు) లాగా విశ్వమంతా నల్లగా ఉందని కవి పేర్కొన్నాడు. కవి ఊహ నిజంగా అద్భుతం.

♦ **మరికొన్ని మాదిరి ప్రశ్నలు**

6. పున్నమి నాటి చంద్రబింబాన్ని చూస్తే చంద్రుడిలో ఏమేమి ఉన్నట్లుగా మీరు అనుభూతి చెందుతారు?
7. పౌర్ణమి నాటి కలువలను చూస్తుంటే మీకు కలిగే ఆనందం ఎలా ఉంటుందో ఊహించి రాయండి.
8. వెన్నెలను చూసిన కలువలు ఎలా ప్రతిస్పందించాయో మీ పాఠం ఆధారంగా రాయండి.
9. చంద్రుడు తన వెన్నెలతో ప్రపంచానికి ఆహ్లాదాన్ని ఎలా కలిగించాడని ఎఱ్ఱన వర్ణించాడు?

♦ **మాదిరి వ్యాసరూప సమాధాన ప్రశ్నలు. 5 మార్కులు**

1. వెన్నెల పాఠ్యభాగ సారాంశాన్ని మీ సొంతమాటల్లో రాయండి. (లేదా)



2. వెన్నెల విస్తరించిన విధానాన్ని మీ సొంతమాటల్లో రాయండి. (లేదా)
3. రాత్రి అనే ఆలోచన రానీయక, చీకటి అనే పేరును విననీయక ఆనంద తరంగంలా విస్తరించిన వెన్నెల విజృంభణను మీ సొంతమాటల్లో రాయండి.

సామర్థ్యం : 3. భాషాంశాలు (పద జాలం)

♦ **కింది పదాలను సొంతమాటల్లో ఉపయోగించి రాయండి.**

1. స్మిత కాంతి = చిరునవ్వుల వెలుగు
ఇంటికి వచ్చిన అతిథులను స్మితకాంతితో పలకరించాలి.
2. దివి = ఆకాశం
సూర్యచంద్రులు దివిలో ప్రయాణిస్తారు.
3. మిక్కుటం = ఎక్కువ
పెద్దనోట్ల రద్దు కారణంగా పేద ప్రజలు మిక్కుటంగా బాధలు పడ్డారు.
4. రజనీకర బింబం = చంద్ర బింబం
పౌర్ణమి నాటి రజనీకరబింబం ఎంతో ఆనందాన్నిస్తుంది.

నానార్థాలు

1. వెల్లి = ప్రవాహం, పరంపర, పాలవెల్లి
2. కుండలి = పాము, నెమలి, వరుణుడు
3. నిట్టవొడుచు = ఉప్పొంగు, విజృంభించు, రోమాంచితమగు

పర్యాయ పదాలు

1. చాడ్పు = విధం, భంగి, రీతి, తీరు
2. వెల్లి = ప్రవాహం, వెల్లువ
3. కైరవం = కలువ, కల్హారం, కుముదం, ఇందీవరం
4. కౌముది = వెన్నెల, చంద్రిక, జ్యోత్స్న
5. చంద్రుడు = ఇందుడు, శశాంకుడు, నిశాకరుడు
6. తమస్సు/తమం= చీకటి, ఆంధ్యం, అంధకారం, ఇరులు

ప్రకృతులు-వికృతులు

1. సంధ్య – సంజ; 2. దిశ – దెస
3. ధర్మము – దమ్మము 4. రాత్రి – రాతిరి
5. నిశ – నిసి 6. గౌరవము – గారవము
7. యత్నము–జతనము 8. చంద్రుడు–చందురుడు

వ్యాకరణాంశాలు

♦ **కింది పదాలను విడదీసి, సంధి పేరు రాయండి**

1. రజనీశ్వరుడు = రజని + ఈశ్వరుడు –సవర్ణదీర్ఘ సంధి
2. చంద్రికాంబోధి = చంద్రిక + అంబోధి –సవర్ణదీర్ఘ సంధి
3. సముత్సుకాకృతిన్ = సముత్సుక + ఆకృతిన్ –సవర్ణదీర్ఘ సంధి
4. దివసేంద్రుడు = దివస + ఇంద్రుడు –గుణ సంధి
5. కాంతోపలంబులు = కాంత + ఉపలంబులు –గుణ సంధి
6. తలమెక్కి = తలము + ఎక్కి –ఉత్వ సంధి
7. చంద్రుడుదయించె = చంద్రుడు + ఉదయించె –ఉత్వ సంధి
8. ఖండమమరె = ఖండము + అమరె –ఉత్వ సంధి
9. దీర్ఘములైన = దీర్ఘములు + ఐన –ఉత్వ సంధి
10. ధీరంబైన = దీరంబు + ఐన –ఉత్వ సంధి
11. అత్యంత = అతి + అంత –యణాదేశ సంధి
12. వంటాముదము = వంట +ఆముదము –అత్వ సంధి
13. ఏమనిరి = ఏమి + అనిరి –ఇత్వ సంధి
14. అవ్విధంబున = ఆ + విధంబున –త్రిక సంధి
15. చనదొరు = చనదు + ఒరు –ఉత్వ సంధి

♦ **కింది పదాలకు విగ్రహ వాక్యాలు రాసి, సమాసాలను పేర్కొనండి.**

1. నలుదెసలు = నాలుగు సంఖ్య గల దెసలు –ద్విగు సమాసము
2. సూర్యచంద్రులు= సూర్యుడునూ, చంద్రుడునూ –ద్వంద్వ సమాసము

♦ **కింది పద్యపాదాల్లోని అలంకారాన్ని గుర్తించండి. లక్షణ సమన్వయం చేయండి.**

అభినుతేందు చంద్రికాంబోధి యఖిలంబు నీట
నిట్టలముగ నిట్టవొడిచె.
– ఇందులో రూపకాలంకారం ఉంది.

ఇక్కడ వెన్నెల (చంద్రిక) అనే సముద్రము (అంబుధి) నుంచి చంద్రుడు (అభినుత + ఇందు) నిండుగా (నిట్టలముగా) ఆవిర్భవించాడు (నిట్టవొడిచె) అని చెప్పడం జరిగింది. ఉపమేయమైన వెన్నెలకు ఉపమానమైన సముద్రానికి అభేదం చెప్పబడింది. కాబట్టి ఇది రూపకాలంకారం.

పద్యాలు – లక్షణాలు

♦ **తేటగీతి:**

1. ఇది ఉపజాతి పద్యం. నాలుగు పాదాలు ఉంటాయి
2. ప్రతిపాదంలో ఒక సూర్యగణం, రెండు ఇంద్ర గణాలు, మరలా రెండు సూర్య గణాలు వస్తాయి. (సూర్యుడొక్కరుండు, సురరాజులిద్దరు, దినకర ద్వయంబు తేటగీతి)
3. ప్రతిపాదంలో ఒకటో అక్షరానికి నాలుగో గణ మొదటి అక్షరానికి యతి చెల్లుతుంది.
4. ప్రాస నియమం ఉండదు.

♦ **ఆటవెలది:**

1. ఇది ఉపజాతి పద్యం. నాలుగు పాదాలు ఉంటాయి
2. ఒకటి, మూడు పాదాల్లో వరసగా మూడు సూర్య గణాలు, రెండు ఇంద్ర గణాలు ఉంటాయి.
3. రెండు, నాలుగు పాదాల్లో ఐదు సూర్యగణాలే ఉంటాయి. (ఇన గణ త్రయంబు, ఇంద్ర ద్వయంబు హంస పంచకంబు ఆటవెలది)
4. ప్రతి పాదంలో ఒకటో అక్షరానికి నాలుగో గణ మొదటి అక్షరానికి యతి చెల్లుతుంది. యతి లేని చోట ప్రాస యతి ఉంటుంది.
5. ప్రాస నియమం ఉండదు.

'నాదేశం నశించే పరిస్థితుల్లో నేను జన్మించాను'



మగ్గం వెంకటరమణరావు
అసిస్టెంట్ ప్రొఫెసర్,
ప్రభుత్వ డిగ్రీ కళాశాల.





మాదిరి ప్రశ్నలు

1. కింది వాటిలో 'అక్షరాజ్య కూటమి'లోని దేశాలేవి?
1) నార్వే, స్వీడన్, డెన్మార్క్
2) ఇటలీ, జర్మనీ, జపాన్
3) అమెరికా, చైనా, స్పెయిన్
4) రష్యా, ఫ్రాన్స్, బ్రిటన్

2. 'కమ్యూనిస్ట్ పార్టీ ఆఫ్ చైనా' తొలి సమావేశం ఎక్కడ జరిగింది?
1) బీజింగ్ 2) నాన్‌కింగ్
3) షాంఘై 4) పెకింగ్

3. ఇటలీ ఏకీకరణోద్యమంలో కీలక పాత్ర పోషించిన గారీబాల్డీ ఎక్కడ జన్మించాడు?
1) నైస్ 2) టస్కనీ
3) సార్డీనియా 4) వెనిస్

4. ముస్తాఫ కెమాల్ పాషాకు ఉన్న బిరుదు అయిన 'కెమాల్' అంటే?
1) వేగు చుక్క 2) పరిపూర్ణుడు
3) రక్షకుడు 4) విమోచకుడు

5. కింది వాటిలో సరైన జత ఏది?
1) హిట్లర్ ఆత్మహత్య -1945
2) ఐక్యరాజ్య సమితి సచివాలయం – న్యూయార్క్
3) ఉదయించే సూర్యుడి భూమి – జపాన్
4) పైవన్నీ సరైనవే

6. అడాల్ఫ్ హిట్లర్ ఎవరి తత్వ సిద్ధాంతాలకు ప్రభావితుడయ్యాడు?
1) హిడెన్‌బర్గ్ 2) ముత్సుహిటో
3) జోసెఫ్ గోబెల్స్ 4) నీషె

7. కింది వాటిలో నల్లమందు యుద్ధాలు ఏయే దేశాల మధ్య జరిగాయి?
1) చైనా – బ్రిటన్
2) జర్మనీ – ఆస్ట్రియా
3) జపాన్ – అమెరికా
4) ఫ్రాన్స్ – ఇటలీ

8. 'చైనా జాతి పిత' అని ఎవరిని పిలిచారు?
1) సన్ యెట్ సేన్ 2) చౌ ఎన్ లై
3) చూటే 4) మావో సే టుంగ్

9. రెండో విక్టర్ ఇమ్మాన్యుయేల్ ఏ ప్రాంత పాలకుడిగా కీర్తిగాంచి నిజాయితీపరుడైన రాజుగా ప్రసిద్ధి చెందాడు?
1) సార్డీనియా 2) ఫ్లారెన్స్
3) వెనిస్ 4) సెవాయ్

10. 'నల్లచేయి' అనే గుర్తు ఉన్న 'నరోరా ఒబ్రానా సంస్థ' ఏ దేశ విప్లవ సంస్థ?
1) బోస్నియా 2) సెర్బియా
3) ఆస్ట్రియా 4) మొరాకో

11. కౌంట్ కవూర్ స్థాపించిన పత్రిక ఏది?
1) పీపుల్స్ అబ్జర్వర్
2) ఇల్ రిసార్జిమెంటో
3) ఇస్క్రా 4) అవంతి

12. 'మతం లేని రాజ్యం దిక్సూచి లేని నౌక లాంటిది' అని అన్నదెవరు?
1) మెటర్నిక్ 2) ఆటోవాన్ బిస్మార్క్
3) మొదటి విలియం
4) నెపోలియన్ బోనాపార్టే

13. ఆస్ట్రియా యువరాజు 'ఆర్చ్‌డ్యూక్ ఫెర్డినాండ్'ను ఎక్కడ హత్య చేశారు?
1) సరాజెవో 2) వార్సా
3) బెర్న్ 4) జెనీవా

14. ఫ్రాన్స్ చక్రవర్తి నెపోలియన్ బోనా పార్టే 'కంకార్డేట్' అనే మత ఒప్పందం ఎవరితో చేసుకున్నాడు?
1) పోప్ 10వ లియో
2) పోప్ 6వ అలెగ్జాండర్
3) పోప్ 7వ పయస్
4) పోప్ 5వ పయస్

15. వర్సయిల్స్ సంధి సమావేశంలో పాల్గొన్న ఇటలీ ప్రధాన మంత్రి ఎవరు?
1) ఆర్లాండో 2) జార్జ్ క్లెమెన్సో
3) లాయిడ్ జార్జ్ 4) ఉడ్రో విల్సన్

16. 'యుద్ధం ప్రష్యన్ల జాతీయ పరిశ్రమ' అని అన్నదెవరు?
1) డాంటన్ 2) మిరాబూ
3) రాబిస్పియర్ 4) లఫాయితే

17. కింది వాటిలో జోసెఫ్ మాజినీ స్థాపించిన సంస్థ?
1) ఎర్ర చొక్కాల దళం
2) నల్ల చొక్కాల దళం
3) తుంగ్ మెంగ్ హుయి విప్లవ సంస్థ
4) యంగ్ ఇటలీ సంస్థ

18. జపాన్‌లో 'షింటో' ప్రాచీన మతం. 'షింటో' అంటే?
1) విప్లవ భూమి 2) పవిత్ర భూమి
3) దేవతల మార్గం
4) దైవ శాపగ్రస్థ దేశం

19. నెపోలియన్ బోనా పార్టే ఏ తేదీన జన్మించాడు?
1) 1769 ఆగస్టు 15
2) 1779 జనవరి 26
3) 1789 మార్చి 19
4) 1766 అక్టోబర్ 14

20. 'ఆసియా ఆసియావాసులకే' అనే నినాదం ఏ దేశానిది?
1) జపాన్ 2) చైనా
3) భారత్ 4) శ్రీలంక

21. నెపోలియన్ బోనాపార్టేకి సంబంధించి కింది వాటిలో సరైంది?
1) 1804లో ఫ్రాన్స్ చక్రవర్తిగా అధికారం చేపట్టాడు
2) రెండో జస్టీయన్‌గా కీర్తి పొందాడు
3) 1815లో వాటర్లూ యుద్ధం చేశాడు
4) పైవన్నీ సరైనవే

22. వ్యాపార నిమిత్తం చైనాలో అడుగుపెట్టిన తొలి ఐరోపావాసులు ఎవరు?
1) బ్రిటిషర్లు 2) ఫ్రెంచ్‌వారు
3) పోర్చుగీస్‌వారు 4) డచ్చివారు

23. నెపోలియన్ బోనాపార్టే 'భూఖండ విధానం' ఏ దేశానికి వ్యతిరేకంగా చేపట్టాడు?
1) ప్రష్యా 2) ఇంగ్లండ్
3) రష్యా 3) ఆస్ట్రియా

24. మొదటి ప్రపంచ యుద్ధ కాలంలో 21 డిమాండ్ల పత్రాన్ని జపాన్ ఏ దేశానికి పంపింది?
1) ఇంగ్లండ్ 2) రష్యా
3) ఫ్రాన్స్ 4) చైనా

25. టర్కీ.. నానాజాతి సమితిలో ఎప్పుడు సభ్యత్వం పొందింది?
1) 1932 2) 1934
3) 1936 4) 1938

26. 'బ్లడ్ అండ్ ఐరన్' పాలసీ సృష్టికర్త ఎవరు?
1) జోసెఫ్ మాజినీ
2) డాక్టర్ సన్‌యేట్‌సేన్
3) ఆటోవాన్ బిస్మార్క్
4) మూడో నెపోలియన్

27. 'స్త్రీ సంపూర్ణ వ్యక్తిత్వానికి మాతృత్వం ఎలాంటిదో, సంపూర్ణ వికాసానికి యుద్ధం అలాంటిది' అని అన్నదెవరు?
1) లెనిన్ 2) స్టాలిన్
3) అడాల్ఫ్ హిట్లర్
4) బెనిటో ముస్సోలినీ

28. నానాజాతి సమితి సచివాలయం కేంద్ర కార్యాలయం ఎక్కడ ఉంది?
1) జెనీవా 2) న్యూయార్క్
3) బెర్లిన్ 4) మాస్కో

29. అడాల్ఫ్ హిట్లర్ స్థాపించిన 'రహస్య పోలీస్ దళం' ఏది?
1) రీచ్‌స్టాగ్ 2) థర్డ్ సెక్షన్
3) గెస్టాపో 4) అగ్‌పూ

30. నానాజాతి సమితిని ఎప్పుడు స్థాపించారు?
1) 1918 2) 1920
3) 1922 4) 1924

31. 'ప్రాచ్య విజ్ఞాన కోశం' అని ఏ దేశాన్ని పిలుస్తారు?
1) శ్రీలంక 2) జపాన్
3) చైనా 4) బర్మా

32. కింది వాటిలో అడాల్ఫ్ హిట్లర్ రాసిన గ్రంథం ఏది?
1) ఏప్రిల్ థీసిస్ 2) మీన్‌కాంఫ్
3) ద స్టడీ ఆఫ్ ఫిజికల్ కల్చర్
4) దాస్ కాపిటల్

33. బెనిటో ముస్సోలిని.. ఫాసిస్ట్ పార్టీని ఎక్కడ స్థాపించాడు?
1) వెనిస్ 2) మిలాన్
3) ఫ్లారెన్స్ 4) రోమ్

34. 'కార్బోనరీ' అంటే?
1) సంగీత బృందం 2) గ్రామీణ రైతులు
3) బొగ్గును కాల్చేవారు
4) యుద్ధ ఖైదీలు

35. 'టర్కీ టర్కులకే' అనే నినాదం ఇచ్చిందెవరు?
1) ఇస్మత్ ఇనోను
2) ముస్తాఫ కెమాల్ పాషా
3) అలీ ఫతేహ్ ఒక్యార్
4) జెనిటో జౌరెజ్

36. ఐరోపా ఖండంలో వియన్నా కాంగ్రెస్ సమావేశం ఎప్పుడు జరిగింది?
1) 1815 2) 1817
3) 1819 4) 1821

37. కింది వాటిలో సరైన జత ఏది?
1) ప్యూరర్ – అడాల్ఫ్ హిట్లర్
2) ఇల్‌డ్యూస్ – బెనిటో ముస్సోలిని
3) అటాటర్క్ – ముస్తాఫా కెమాల్ పాషా
4) పైవన్నీ సరైనవే

38. పెరల్ హార్బర్ సంఘటన ఏ తేదీన జరిగింది?
1) 1941 డిసెంబర్ 7
2) 1942 డిసెంబర్ 17
3) 1943 ఆగస్టు 16
4) 1944 మార్చి 19

39. ఫాసిస్ట్ పార్టీ చిహ్నాలు ఏవి?
1) సూర్యుడు, నాగలి
2) స్వస్తిక్, నక్షత్రం 3) పావురం, పులి
4) పుల్లల మోపు, గొడ్డలి

40. 'ఇటలీ జాతీయోద్యమానికి ఆత్మ' అని ఎవరిని పేర్కొంటారు?
1) మాజినీ 2) గారీబాల్డీ
3) కౌంట్‌కవూర్ 4) విన్సెంట్ జియోబర్టీ

41. చైనాలో 'బాక్సర్ తిరుగుబాటు' ఎప్పుడు జరిగింది?
1) 1900 2) 1902
3) 1904 4) 1906

42. కింది వాటిలో సరైన జత ఏది?
1) సమురాయ్ – సైన్యాధికార వర్గం (జపాన్)
2) మంచూ – చైనాను పాలించిన చివరి రాజవంశం
3) 20వ శతాబ్దపు కన్ఫ్యూషియస్ – సన్‌యెట్‌సేన్
4) పైవన్నీ సరైనవే

43. అడాల్ఫ్ హిట్లర్ తన ఆర్థికమంత్రిగా ఎవరిని నియమించాడు?
1) లియోపోల్డ్ 2) బెనెడెట్టి
3) షాట్ 4) వాన్‌రూన్

44. 'మెయిజీ' అంటే?
1) విజ్ఞతతో వ్యవహరించడం
2) నియంతృత్వ పాలన
3) పెద్ద భూస్వామ్య వర్గం
4) దైవలోక చక్రవర్తి

45. చౌఎన్‌లై ప్రధానిగా 'ప్రజా రిపబ్లిక్' ఏ దేశంలో ఏర్పడింది?
1) జపాన్ 2) చైనా
3) ఆస్ట్రియా 4) ప్రష్యా

46. ఆటోవాన్ బిస్మార్క్ ప్రష్యా చాన్స్‌లర్‌గా ఎప్పుడు పదవీ బాధ్యతలు చేపట్టాడు?
1) 1862 2) 1864
3) 1866 4) 1868

47. 'నాదేశం నశించే పరిస్థితుల్లో నేను జన్మించాను' అని అన్నదెవరు?
1) మొదటి విలియం
2) 16వ లూయి 3) ముత్సుహిటో
4) నెపోలియన్ బోనాపార్టే

48. ఫ్రాంక్‌ఫర్ట్ సంధి(1871) ఏయే దేశాల మధ్య జరిగింది?
1) ఫ్రాన్స్, ప్రష్యా 2) ప్రష్యా, డెన్మార్క్
3) డెన్మార్క్, ఆస్ట్రియా
4) ఫ్రాన్స్, ఆస్ట్రియా

49. 'ఐరోపా జబ్బు మనిషి' అని ఏ దేశానికి పేరు ఉంది?
1) జర్మనీ 2) టర్కీ
3) ఇంగ్లండ్ 4) ఫ్రాన్స్

50. నెపోలియన్ బోనాపార్టే.. ట్రెస్‌బర్గ్ సంధి ఏ దేశంతో చేసుకున్నాడు?
1) పోలాండ్ 2) డెన్మార్క్
3) రష్యా 4) ఆస్ట్రియా

51. మొదటి ప్రపంచ యుద్ధం జరిగిన కాలం?
1) 1914-1918 2) 1915-1918
3) 1914-1917 4) 1914-1924

52. 'బ్యాటిల్ ఆఫ్ నేషన్స్' అని ఏ యుద్ధానికి పేరు?
1) లీప్‌జిగ్ యుద్ధం 2) వాటర్లూ యుద్ధం
3) జీనా యుద్ధం 4) ఆస్టర్లిట్జ్ యుద్ధం

53. 'పొడెస్టాస్' అనే ప్రభుత్వ ఉద్యోగుల పాలనలో స్థానిక స్వపరిపాలనా సంస్థలు ఏ దేశంలో పనిచేశాయి?
1) జర్మనీ 2) ఇటలీ
3) ఆస్ట్రియా 4) రష్యా

54. ముస్తాఫ కెమాల్ పాషా మొదటి ప్రపంచ యుద్ధ కాలంలో ఏ ప్రాంతంలో బ్రిటన్ దాడిని తిప్పికొట్టాడు?
1) కైరో 2) అంకారా
3) గాల్లిపోలి 4) టోక్యో

55. నెపోలియన్ బోనా పార్టే.. స్పెయిన్ పాలకుడిగా నియమించిన అతని సోదరుడు ఎవరు?
1) జెరోమ్ 2) టాలీరాండ్
3) ఆర్థర్ వెల్లస్లీ 4) జోసెఫ్

56. రష్యాలో ట్రాట్‌స్కీ, ఆయన అనుచరులు శత్రు సైన్యాలను ఏమని పిలిచేవారు?
1) తెల్ల సైన్యం 2) పచ్చ సైన్యం
3) నీలి సైన్యం 4) ఎర్ర సైన్యం


57. రెండో ప్రపంచ యుద్ధ కాలంలో భారత్‌లో ఏ స్వాతంత్ర్యోద్యమం కీర్తిగాంచింది?
1) శాసనోల్లంఘనోద్యమం
2) సహాయ నిరాకరణోద్యమం
3) సైమన్ కమిషన్ వ్యతిరేక ఉద్యమం
4) క్విట్ ఇండియా ఉద్యమం

58. చైనాను పాలించిన మంచూ రాజవంశ ఆఖరి చక్రవర్తి ఎవరు?
1) పుయీ 2) షియోవాంగ్టీ
3) యువాన్ 4) ముత్సుహిటో

59. జపాన్‌ను తన ఆధీనంలోకి తెచ్చుకుని, (1945) మిత్ర రాజ్యాల సైన్యానికి నాయకత్వం వహించింది ఎవరు?
1) జార్జి వాషింగ్టన్ 2) ట్రూమన్
3) జనరల్ మెకార్థర్
4) ఐసన్ హోవర్

సమాధానాలు

1) 2	2) 3	3) 1	4) 2	5) 4
6) 4	7) 1	8) 1	9) 1	10) 2
11) 2	12) 4	13) 1	14) 3	15) 1
16) 2	17) 4	18) 3	19) 1	20) 1
21) 4	22) 3	23) 2	24) 4	25) 1
26) 3	27) 4	28) 1	29) 3	30) 2
31) 3	32) 2	33) 2	34) 3	35) 2
36) 1	37) 4	38) 1	39) 4	40) 1
41) 1	42) 4	43) 3	44) 1	45) 2
46) 1	47) 4	48) 1	49) 2	50) 4
51) 1	52) 1	53) 2	54) 3	55) 4
56) 1	57) 4	58) 1	59) 3	



నాన్నా చెప్పవా

బుల్లెట్ ప్రూఫ్ రహస్యం ఏమిటి?



బుల్లెట్ ప్రూఫ్ గుండా బుల్లెట్ దూసుకుపోకుండా ఒక రకమైన ప్లాస్టిక్ నిరోధిస్తుంది. దానిని లామినేట్ అంటారు. మొదట గాజు, ఆ తరువాత ప్లాస్టిక్, మళ్ళీ గాజు ఇలా బుల్లెట్ ప్రూఫ్ అమరిక ఉంటుంది. ఇది మామూలు అద్దం కంటే మందంగా ఉంటుంది. ఇందులో మధ్యలో వాడే లామినేట్ ప్లాస్టిక్ పాలీ కార్బనేట్ పదార్థం. ఇది చాలా దృఢమైనదే కాక పారదర్శకంగానూ ఉంటుంది. కవచం వంటి ఈ బుల్లెట్ ప్రూఫ్ గుండా బుల్లెట్ (తూటా) దూసుకు రాలేదు. మొదటి పొర అయిన గాజు లోంచి చొచ్చుకుపోయినా ఆ తర్వాత పొర అయిన పాలీ కార్బనేట్ లామినేట్ బుల్లెట్‌కు గల దూసుకుపోయే శక్తిని అడ్డుకుంటుంది. దీంతో బుల్లెట్ లోనికి చొచ్చుకు పోలేదు.

గాలితో పని లేని జీవులున్నాయా?



ఉన్నాయనే అంటున్నారు పరిశోధకులు. మధ్యధరా సముద్ర గర్భంలో ఏ మాత్రమూ ప్రాణ వాయువు జాడ లేని ప్రాంతంలో కొత్త జీవరాశిని పరిశోధకులు కనుగొన్నట్టు సైన్సు డైలీ ప్రకటించింది. చుట్టూ విషపూరిత సల్ఫైడ్‌లు కలిగిన వాతావరణంలో సముద్రగర్భంలో ఉన్న ఆ జీవులను లోరిసీఫెరా వర్గంలో చేర్చారు. ఈ జీవుల్లో జీవక్రియలు బాగానే సాగుతున్నాయని, అంతే కాకుండా ఏ మాత్రమూ ప్రాణ వాయువు లేని ప్రాంతంలో పునరుత్పత్తి ప్రక్రియ కూడా ఈ జీవుల్లో సజావుగా సాగుతోందని గుర్తించారు. ప్రస్తుతం వీటిపై పరిశోధన కొనసాగుతోంది.


రంగులు పోయండి








పైన ఉన్న వింత మనిషి కింద ఉన్న పండు దగ్గరికి రావాలి. దారి చూపండి.



పైన ఉన్న రెండు బొమ్మల మధ్య 15 తేడాలు ఉన్నాయి. గుర్తించండి.

పూరించండి



పైన కొన్ని బాక్స్‌లు, వాటి కింద కొన్ని బొమ్మలున్నాయి. ప్రతి బొమ్మ ఇంగ్లీషు పేరును మొదటి అక్షరంతో పజిల్‌ను పూర్తిచేయండి. పూర్తయ్యాక వచ్చే పదం మనకు ఎడమవైపున కనిపించే బొమ్మ ఇంగ్లిష్ పదం అవుతుంది. ట్రై చేయండి చూద్దాం!




పూరించండి – జవాబు
Vampire Bat

కింది పజిల్‌లో పక్కన ఉన్న బొమ్మల పేర్లు అడ్డం, నిలువులుగా ఎక్కడ ఉన్నాయో గుర్తించండి.

toy	b	o	a	t	p	p
boat	x	y	b	c	e	o
star	f	s	e	m	a	t
potty	s	t	a	o	c	t
peach	y	a	c	s	h	y
beach	p	r	h	y	o	t

ఎడమవైపున ఉన్న బొమ్మను చూస్తూ కుడివైపున బొమ్మ గీయండి



తూర్పుగోదావరి | శనివారం | జనవరి | 6 | 2018 సాక్షి

సందడొచ్చైనమ్మో..

సంప్రదాయబద్ధంగా పండుగ వేడుకలు


భోగిమంట చుట్టూ తిరుగుతున్న విద్యార్థినులు


రామచంద్రపురంలో నృత్యాలు చేస్తున్న విద్యార్థినీవిద్యార్థులు, ఉపాధ్యాయులు

వారం రోజుల ముందే పలు కళాశాలలకు సంక్రాంతి పండగ కళ వచ్చేసింది. విద్యార్థినులు సంప్రదాయ దుస్తులు ధరించి కనువిందు చేశారు. రామచంద్రపురంలోని మోడరన్ ప్రైమరీ స్కూల్, ధవళేశ్వరం డ్రీమ్స్ పాఠశాలల్లో శుక్రవారం బాల, బాలికలు చిందులు తొక్కారు.

యువోత్సాహం

కాకినాడ రూరల్:

జిల్లా యువజన సర్వీసుల శాఖ, సెట్రాజ్ ఆధ్వర్యంలో జనవరి 12న స్వామి వివేకానంద జయంతిని పురస్కరించుకొని శుక్రవారం జిల్లా స్థాయి యువకులతో యువ మహోత్సవం నిర్వహించారు. గతంలో డివిజనల్ స్థాయి పోటీల్లో గెలుపొందిన విజేతలకు జిల్లా స్థాయిలో క్రీడలు, సాంస్కృతిక కార్యక్రమాలను నిర్వహించారు. డివిజనల్ స్థాయిలో మొదటి బహుమతి అందుకున్న విజేతలందరికీ జిల్లా స్థాయిలో 12 అంశాల్లో వివిధ క్రీడలు, సాంస్కృతిక పోటీలు ఉత్సాహభరిత వాతావరణంలో సాగాయి. ఈ పోటీల్లో జిల్లా నలుమూలల నుంచి 400 మంది యువతీ, యువకులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా జానపద నృత్యం, జానపద గీతాలు, సోలో కార్యక్రమాలు, క్విజ్, పెయింటింగ్, వ్యాస రచన, వక్తృత్వ పోటీలు, సెమినార్, పవర్ పాయింట్ ప్రజెంటేషన్, శాస్త్రీయ నృతం, శాస్త్రీయ గాత్ర సంగీతం, కబడ్డీ, వాలీబాల్, ఖోఖో, టగ్ ఆఫ్ వార్, 2కే రన్, స్లో సైక్లింగ్ తదితర అంశాల్లో పోటీలు సాగాయి. వీరితోపాటు జిల్లాలోని గ్రామాల్లో విశిష్ట సర్వీసులు (స్వచ్ఛంద సేవలు) చేసిన మూడు యువజన సంఘాలను ఎంపిక చేసి సత్కరించారు. వీటిలో గాంధీ యువజన సంఘం, సుబ్బరాయమ్మపేట, గండేపల్లి, చైతన్య యువజన సంఘ ముమ్మిడివరం, మగువా మహిళా సంఘం కాకినాడలు సత్కారం పొందిన వాటిలో ఉన్నాయి. ముగ్గురు ఉత్తమ ఎన్.ఎస్.ఎస్. అధికారులైన రమాదేవి (ఆదిత్య), పీవీ కృష్ణారావు (పిఠాపురం), సీవీ వెంకటేశ్వరావు (అన్నవరం) సత్కరించారు. వ్యవసాయ రంగంలో అధిక దిగుబడులు సాధించిన ముగ్గురు రైతులను, ఒక ఎన్‌సీసీ అధికారిని యువజన సర్వీసుల శాఖాధికారులు సత్కరించారు. ఈ కార్యక్రమంలో యువజన సంక్షేమశాఖ సూపరింటెండెంట్, జీఏ స్వామి, మేనేజర్ పీవీ రమణ, ఎం. శ్రీనివాసరావు, ఐడియల్ కళాశాల సిబ్బంది పాల్గొన్నారు.


యువ మహోత్సవంలో కబడ్డీ ఆడుతున్న యువకులు


విద్యార్థుల జానపద నృత్యం


ఐడియల్ కళాశాల యువ మహోత్సవంలో రంగవల్లుల పోటీలు


కబడ్డీ పోటీల్లో తలపడుతున్న యువతులు

స్విమ్మింగ్ వీరుడు సంపత్

ఇప్పటివరకు 29 పతకాలు సాధించిన వైనం

యానాం: ఇటీవల జరిగిన జాతీయ స్విమ్మింగ్ పోటీల్లో స్థానిక శ్రీసాయివిద్యా నికేతన్ హైస్కూల్ విద్యార్థి గొట్టేటి సంపత్‌కుమార్ బంగారుపతకం సాధించాడు. ఈ నేపథ్యంలో ఇప్పటివరకు సంపత్ తన కెరీర్‌లో గోల్డ్, సిల్వర్, బ్రౌంజ్ మెడల్స్ కలిపి మొత్తం 29 పతకాలు సాధించాడు. ఈ సందర్భంగా శుక్రవారం పాఠశాలలో జరిగిన కార్యక్రమంలో సంపత్‌కుమార్‌ను, అతని తల్లిదండ్రులను పాఠశాల చైర్మెన్ నల్లం నాగబాబు అభినందించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సంపత్ అద్భుతాలతో పతకాల వీరుడు అనిపించుకున్నాడని అభినందనలతో ముంచెత్తారు. అదేవిధంగా ఇటీవలి కర్ణాటకలో జరిగిన జూనియర్ స్విమ్మింగ్ పోటీల్లో గోల్డ్‌మెడల్ సాధించిన వై.శ్రీకర్‌ను సైతం ఈ సందర్భంగా అభినందించారు. కార్యక్రమంలో ఏఓ రాయపురెడ్డి సురేష్, అకడమిక్ ఇన్‌చార్జి యల్లం రాజు, ప్రిన్సిపాల్ మట్టపర్తి లోవరాజు, పీఈటీ రామాంజనేయులు తదితరులు పాల్గొన్నారు.


జాతీయస్థాయిలో వివిధ స్విమ్మింగ్ పోటీల్లో 29 పతకాలు సాధించిన సంపత్

రెంటిలో సవ్యసాచినే

- అటు బాల్‌రూమ్..ఇటు కూచిపూడిలో భేషనిపించుకున్నా
- ‘సాక్షి’తో అమెరికాలోని జీసీఏఏ వ్యవస్థాపకురాలు సీత మాడభూషి
- నేడు తాన్‌సేన్, త్యాగరాజ సంగీత, నృత్యోత్సవాలు

రాజమహేంద్రవరం కల్చరల్:

చిన్నతనం నుంచి కళల మీద మక్కువతో అమెరికాలో కూచిపూడి నృత్యంతోపాటు బాల్‌రూమ్ నృత్యం..రెంటినీ నేర్చుకున్నాను, కళలకు భాషా భేదాలు, ప్రాంతీయ భేదాలు లేవని ప్రవాస భారతీయురాలు, గ్లోబల్ క్రియేటివ్ ఆర్ట్స్ అకాడమీ, యూఎస్ఏ వ్యవస్థాపకురాలు సీత మాడభూషి



‘స్వ’గతం

మాది పశ్చిమ గోదావరి జిల్లా, తణుకు. మా న్నాగారు కృష్ణమాచార్యులు డాక్టర్. తల్లి ప్రభావతి మృదంగ విద్వన్మణి, చివరి ఘడియల్లో సైతం, ఆమె వేళ్లను కదిలిస్తూ, నన్ను నాట్యం నేర్చుకోమంది. అమ్మమ్మ వాగ్గేయకారిణి. మా నాన్నగారికి 9 మంది మగపిల్లలు, ఇద్దరు ఆడపిల్లలు. 9 మందిలో ఎనిమిది మంది అమెరికాలోనే స్థిరపడ్డారు. వారిలో నలుగురు డాక్టర్లు, మిగతావారు ఇంజినీర్లు. అమెరికాలో హిందుస్థాని వయోలినిస్టు ఇంద్రదీప్ ఘోష్ నాకు ప్రేరణ ఇచ్చారు. ఆయన వద్ద వయోలిన్, ఇతర సంగీత ప్రక్రియలను నేర్చుకున్నాను. ప్రముఖ నాట్యాచార్యుడు వేదాంతం రాఘవయ్య అమెరికా వచ్చినప్పుడు, ఆయన వద్ద కూచిపూడి నేర్చుకున్నాను. నాకు గురుతుల్యుడు ఇంద్రదీప్ ఘోష్‌తో కలసి అమెరికాలో గ్లోబల్ క్రియేటివ్ ఆర్ట్స్ అకాడమీని స్థాపించాను. అట్లాంటా, ఆస్టిన్, న్యూజెర్సీ, హూస్టన్ తదితర నగరాల్లో ప్రదర్శనలు నిర్వహించాను.

అన్నారు. ఆదివారం జీసీసీఏ, అలయెన్ క్లబ్స్ అసోసియేషన్, డిస్ట్రిక్ట్ 106 సంయుక్త ఆధ్వర్యంలో శ్రీ వేంకటేశ్వర ఆనం కళాకేంద్రంలో తాన్‌సేన్, త్యాగరాజ సంగీత, నృత్యోత్సవాల నిర్వహణకు నగరానికి వచ్చిన సందర్భంగా ఆమె ‘సాక్షి’తో తన లక్ష్యాలు, విదేశాలలో భారతీయ సంప్రదాయ కళల మక్కువ, శిక్షణా సంస్థల దృక్పథాలలో ఈ గడ్డకు, పరాయి గడ్డకు ఉన్న తేడాలను వివరించారు. అవి ఆమె మాటల్లోనే.....

ప్రోత్సహించడం వారి నైజం

ఏదైనా శిక్షణా సంస్థకు వెళితే, నిర్వాహకులు నీ లక్ష్యం ఏమిటి అని అడిగి, ఆ లక్ష్య సాధనకు వచ్చినవారిని అన్నివిధాలా ప్రోత్సహించేవారు. 70 ఏళ్ల వయసున్న వారు సైతం అక్కడ బాల్‌రూమ్ నృత్యం నేర్చుకోవడానికి ముందుకు వస్తున్నారు.

రాజమహేంద్రి మా అమ్మమ్మ ఊరే...

మా అమ్మ ముడుంబై సీతమ్మ వాగ్గేయకారిణి. ఎన్నో కృతులను రచించారు. ఈ గడ్డపై సంగీత నృత్యోత్సవం నిర్వహించడం ఎంతో సంతోషాన్ని కలిగిస్తోంది. ఏ దేశమేగినా...ఎందు కాలిడినా, తల్లి భూమి భారతిని పొగడటం, మన సంప్రదాయ కళా వైభవాన్ని చాటడం మా ముందున్న లక్ష్యాలు.

జన ఉత్సాహం



గాండ్లపల్లెలో రైతులు ప్రేమగా చుట్టిన తలపాగాతో జననేత జగన్‌మోహన్‌రెడ్డి

మనవడ్ని చూసినాం.. చాలు



'మా లాంటి వాళ్ల కోసం మా మనవడు (వైఎస్ జగన్‌మోహన్ రెడ్డి) ఎండల్లో నడిసొస్తాండాడంటే చూడాలని వచ్చినాం. ఆయన్ను చూసినాం. మా బాగోగులు అడిగినాడు. సొంత బిడ్డలా మాట్లాడినాడు. పెద్దాయన్ను (వైఎస్ రాజశేఖరరెడ్డి)ని దగ్గర నుంచి చూసినట్లుండాది. మా మనవడు అధికారంలోకి రాగానే ముసలోళ్లకంతా నెలకు రూ.2వేల పింఛన్ ఇస్తామన్నాడు. ఊరూరా ఇదే విషయం చెబుతాం. అందరూ దీవిస్తా ఉండాం. మా మనవడు కచ్చితంగా సీఎం అవుతాడు..' అంటూ కురబపల్లెకు చెందిన వృద్ధులు సంతోషం వ్యక్తం చేశారు. ప్రజాసంకల్ప యాత్రలో భాగంగా పుంగనూరు నియోజకవర్గంలోని గాండ్లపల్లె నుంచి పాదయాత్రగా బయలుదేరిన జననేత అక్కడే ఉన్న వృద్ధుల్ని కలిశారు. ఆప్యాయంగా పలకరించి వారి బాగోగులు అడగడంతో వృద్ధులు ఉప్పొంగిపోయారు. – చిత్తూరు అర్బన్

మాఫీ లేదు..పెట్టుబడీ లేదు



సాక్షి, చిత్తూరు : ప్రజా సంకల్ప యాత్రలో భాగంగా శుక్రవారం చిత్తూరు జిల్లా సదుం మండలం గాండ్లపల్లెలో వరి రైతు సుధాకర్‌తో జననేత వైఎస్ జగన్‌మోహన్ రెడ్డి మాట్లాడారు. రైతుతో కలిసి ధాన్యం తూర్పారబట్టారు. అనంతరం అన్నదాత కష్టసుఖాలు అడిగి తెలుసుకున్నారు. ఇంకా ఏం అడిగారంటే..

జగన్: ఈ వరి ధాన్యం ఏ రకం?
రైతు: సోనామసూరి సార్
జగన్: ఎకరాకు ఎంత ఖర్చవుతుంది?
రైతు: రూ.30 వేల వరకు అవుతుందన్నా..
జగన్: ఎంత దిగుబడి వస్తుంది?
రైతు: 25 బస్తాల వరకు..
జగన్: ఖర్చులు పోను ఎంత మిగులుతుంది?
రైతు: ఏం మిగలట్లేదు సార్. 75 కేజీల బస్తా రూ.1000. ఇంకా రూ.5 వేలు చేతి నుంచే పడుతోంది. పాడి ఉండబట్టి ఇల్లు గడుస్తోంది.
జగన్: బ్యాంకులో ఎంత రుణం ఉంది? అప్పు మాఫీ అయ్యిందా?
రైతు : రూ.1లక్ష దాకా అప్పు ఉంది. ఒక్క రూపాయీ మాఫీ కాలేదు సార్. చంద్రబాబు నాయుడు మోసం చేసినాడు. బ్యాంకు నుంచి రెండు రోజులకొక సారి వడ్డీ అయినా కట్టాలని ఫోన్ వస్తా ఉండాది. పెట్టుబడులు చూసుకుందుమా..? అప్పులు కట్టుకుందుమా?. ఆ మహానుభావుడు వైఎస్ రాజశేఖరరెడ్డి ఉన్నప్పుడు రూ.50 వేల దాకా మాఫీ అయ్యింది
జగన్: పాలలో అయినా మిగులుతోందా?
రైతు: ఆడికాడికి సరిపోతా ఉండాది సార్..
జగన్: పాలు లీటర్‌కు రూ.4 రాయితీ ఇస్తామని హామీ ఇచ్చాం తెలిసిందా?
రైతు: తెలిసింది సార్. బాగుంది. పాలపై రాయితీ ఇస్తే చాలా మంచిది. రైతు భరోసా కింద రూ.12,500 ఇస్తారని కూడా తెలిసింది.



కదిలిన జగన్ సైన్యం



ఆనంద క్షణం..



అదిగదిగో అన్న..



చెల్లెమ్మ అభివాదం..



జగనన్న అభిమానం..



రాజన్న బిడ్డను చూడాలని..



జనకెరటం : చిత్తూరు జిల్లా పుంగనూరు నియోజకవర్గంలోని సదుంలో జరిగిన బహిరంగ సభకు తరలివచ్చిన అశేష జనం

గుండె నిండా సంకల్పం..
లక్ష్య సాధనపై పట్టుదల..
ప్రజలతో మమేకమవ్వాలనే బలమైన కాంక్ష..
ఎంచుకున్న మార్గంపై విశ్వాసం..
వెంట అనుసరిస్తున్న వేలాది జనం..

.. ఇవీ వైఎస్సార్‌సీపీ అధినేత..విపక్ష నాయకుడు వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డిని నవ్యోత్సాహంతో పాదయాత్రలో ముందుకు నడిపిస్తున్న అంశాలు.. మొండైన ఆత్మవిశ్వాసంతో అలుపెరుగని ఆయన అడుగులు రాష్ట్ర చరిత్రను ప్రభావితం చేస్తున్నాయి. ఉదయం తొలి అడుగు పడింది మొదలు చీకటి పడ్డాక బస చేరేవరకూ జనం మధ్యే ప్రస్తానం.. రాజన్న వారసత్వంగా పుణికిపుచ్చుకున్న చెరగని చిరునవ్వు.. సామాన్యుడ్ని అక్కున చేర్చుకునే ప్రేమానురాగం ఈ సంకల్ప సూరీడి విశిష్టతలు. ఇవి చూసే చిత్తూరు జిల్లా పుంగనూరు నియోజకవర్గ పల్లె ప్రజలు తమ నాయకుడొచ్చాడని సంబర పడుతున్నారు.. ప్రేమతో అభిమానాలు కురిపిస్తున్నారు.

Praja Sankalpa Yaatra

రైతు బిడ్డగా..



తలపాగా ఇలా చుట్టాలి..



అధైర్యపడొద్దు అండగా ఉంటా..



నవరత్నాలు తెస్తా : అక్కాచెల్లెమ్మలకు భరోసా ఇస్తున్న జననేత



నేనున్నానని : దివ్యాంగుడికి ధైర్యంచెబుతూ..

అభిమానం తోడుగా..



తాత కష్టం వింటున్న మనుమడు

అనురాగ హారతి



గాండ్లపల్లెలో హారతి పడుతున్న అక్కాచెల్లెమ్మలు

ఆత్మీయ సెల్ఫీ



జగనన్నతో సెల్ఫీ తీసుకుంటున్న చెల్లెమ్మ

చిరు కానుక



యాదవ సంఘం నాయకుల కానుక

విన్నపాలు



కందూరు క్రాస్ వద్ద అక్కాచెల్లెమ్మల వినతి

మనువడి ఆప్యాయత



గాండ్లపల్లెలో తాతయ్యను పలకరిస్తూ..

దివ్యమైన భరోసా



సదుంలో దివ్యాంగుడితో మాట్లాడుతూ..